RNI No. APTEL/2006/17880 www.bharathasakthi.com



# భారత్ శక్తి®

తెలుగు దినపత్రిక

VOICE OF INDIAN



Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి: 19 సంచిక:183 హైదరాబాద్, మంగళవారం, 21 జనవరి 2025 పేజీలు: 12 వెల: 1.00



## దావోస్ సదస్సుకు చంద్రబాబు, రేవంత్..

## ఎయిర్‌పోర్టులో కలుసుకున్న సీఎంలు

దావోస్‌లో ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొనేందుకు వెళ్లిన తెలుగు రాష్ట్రాల సీఎంలు స్విట్జర్లాండ్‌లోని జ్యూరిచ్ ఎయిర్‌పోర్టులో కలుసుకున్నారు. ఏపీ సీఎం చంద్రబాబు(), తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి () అక్కడ కాసేపు ముచ్చటించుకున్నారు. రెండు రాష్ట్రాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, వివిధ పెట్టుబడులపై ముఖ్యమంత్రుల మధ్య చర్చ జరిగింది. రేవంత్‌రెడ్డి వెంట తెలంగాణ ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు ఉన్నారు.

మరోవైపు జ్యూరిచ్ చేరుకున్న సీఎం చంద్రబాబు బృందానికి ఎయిర్‌పోర్టులో యూరప్ తెదేపా ఫోరం సభ్యులు, ఎన్ఆర్ఐలు ఘనస్వాగతం పలికారు. చంద్రబాబు వెంట కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర మంత్రులు నారా లోకేశ్, టీజీ భరత్, అధికారులు ఉన్నారు. చంద్రబాబు, లోకేశ్‌తో ఎన్ఆర్ఐ తెదేపా నేతలు ఫొటోలు దిగారు. నేడు జ్యూరిచ్‌లో పెట్టుబడిదారులతో సీఎం చంద్రబాబు బృందం సమావేశం కానుంది.

## అమెరికాలో కాల్పులు..


## హైదరాబాద్ యువకుడి మృతి



%హైదరాబాద్: అమెరికాలో కాల్పుల కలకలం చోటుచేసుకుంది. ఈ ఘటనలో హైదరాబాద్‌కు చెందిన ఓ యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. చైతన్యపురి పరిధిలోని ఆర్కేపురం గ్రీన్ హిల్స్ కాలనీకి చెందిన కొయ్యాడ చంద్రమౌళి కుమారుడు రవితేజ మృతి చెందాడు. అతడి మరణవార్త విని కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. 2022 మార్చిలో అమెరికా వెళ్లిన రవితేజ మాస్టర్స్ పూర్తి చేసి ఉద్యోగ అన్వేషణలో ఉన్నాడు. వాషింగ్టన్‌లో దుండగుల కాల్పుల్లో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు.

## కేసీఆర్‌పై కాళేశ్వరం కమిషన్ ఫోకస్

హైదరాబాద్, జనవరి 20: కాళేశ్వరం ప్రాజెక్టులోఅవకతవకలపై కమిషన్ విచారణ కొనసాగుతోంది. ఒక వైపు విచారణ.. మరోవైపు రిపోర్ట్ తయారీపై కాళేశ్వరం కమిషన్ ప్రధానంగా దృష్టిపెట్టింది. ఇప్పటి వరకు జరిగిన విచారణపై ప్రాథమిక నివేదికను కమిషన్ సిద్ధం చేసింది. దాదాపు 208 పేజీలతో కమిషన్ చైర్మన్ పీసీ చంద్ర ఘోష్ నివేదికను సిద్ధం



చేశారు. విచారణ పూర్తయిన తర్వాత ఫైనల్ రిపోర్ట్ ఇచ్చేందుకు కమిషన్ ప్రిపేర్ అవుతున్నారు. వచ్చే నెల వరకు అధికారులు, కాంట్రాక్టు సంస్థల విచారణ పూర్తి చేయాలని నిర్ణయించింది. అనంతరం మార్చ్‌లో మాజీ మంత్రులు హరీష్ రావు ఈటల రాజేందర్‌ను కమిషన్ విచారణకు పిలవనుంది.

%ఇక ఫైనల్‌గా మార్చ్‌లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను విచారణకు పిలిచే యోచనలో కమిషన్ ఉన్నట్లు తెలుస్తోంది. విచారణలో భాగంగా కాళేశ్వరం ఇంజనీర్లు, అధికారులు కేసీఆర్ పేరు చెప్పారు. కేసీఆర్ ఆదేశాల మేరకే నిర్ణయాలు తీసుకున్నామని ఒప్పుకున్నారు. దీంతో కేసీఆర్‌ను కూడా ప్రశ్నించాలని కమిషన్ నిర్ణయం తీసుకుంది. మార్చ్ నెలాఖరి కల్లా ప్రభుత్వానికి నివేదిక అందించేలా కమిషన్ చైర్మన్ కసరత్తు చేస్తోంది. ఇప్పటి వరకు ఇంజనీర్లు, ఐఏఎస్ అధికారులు, డిజైనర్లను విచారించి స్టేట్‌మెంట్లను రికార్డు చేసిన కమిషన్.. ఇక ఆనాటి ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించిన నేతలపై దృష్టిసారించింది. అందులో ప్రధానంగా కేసీఆర్, ఆర్థిక శాఖ మంత్రిగా పనిచేసిన ఈటెల రాజేందర్, ఆనాడు నీటిపారుదల శాఖ మంత్రిగా పనిచేసిన హరీష్‌రావుకు కూడా నోటీసులు ఇచ్చి విచారణకు పిలిచే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

ఇప్పటి వరకు జరిగిన విచారణలో హాజరైన ఇంజనీర్లు, అధికారుల్లో ఎక్కుగా.. కేసీఆర్ నిర్ణయాల మేరకు ముందుకు వెళ్లినట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో కేసీఆర్‌ను విచారించాలనే నిర్ణయానికి కమిషన్ వచ్చింది.

కాగా.. సంక్రాంతి పండుగ సందర్భంగా విచారణకు కాస్త బ్రేక్ ఇచ్చిన కాళేశ్వరం కమిషన్ చైర్మన్ పీసీ చంద్ర ఘోష్ తిరిగి హైదరాబాద్ చేరుకున్నారు. ఇక మరింత వేగంగా కమిషన్ విచారణ సాగనుంది. రేపటి (మంగళవారం) నుంచి తిరిగి కమిషన్ విచారణ ప్రారంభంకానుంది. పలువురు ఫైనాన్స్ ఉద్యోగులకు కాళేశ్వరం కమిషన్ నోటీసులు పంపింది. ఈ క్రమంలో రేపటి నుంచి ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, ఫైనాన్స్ విభాగం ఉద్యోగులు, కాంట్రాక్ట్ సంస్థలను కమిషన్ వరుసగా విచారించనుంది. ఈ దఫా విచారణలో వి.ప్రకాష్‌ను బహిరంగ విచారణకు కాళేశ్వరం కమిషన్ పిలువనుంది. మాజీ ఈఎన్‌సీని మరొక్కసారి బహిరంగ విచారణకు పిలిచే అవకాశం ఉంది. ఈ సెషన్‌లో క్రాస్ ఎగ్జామినేషన్ ప్రక్రియను కమిషన్ ముగించనుంది. ఇప్పటివరకు ఫైనాన్స్ అండ్ పాలసీ, టెక్నికల్ అంశాలపై విచారణను పూర్తి చేసింది కమిషన్. నిబంధనలు పాటించకుండా నిధులు విడుదల చేసినట్లు గుర్తించింది. నిబంధనలు పాటించని అధికారులపై సెక్షన్ 70 ప్రకారం చర్యలు తీసుకావాలని సూచించింది. పనులు పూర్తి కాకుండానే బిల్లులు విడుదల చేసినట్లు కాళేశ్వరం కమిషన్ గుర్తించింది.

## ట్రంప్ రిటర్న్స్.. భారత్‌కు కలిసొచ్చే అంశాలివే..



న్యూఢిల్లీ: ట్రంప్ రిటర్న్స్..రెండోసారి అగ్రరాజ్యాధినేతగా ప్రమాణస్వీకారానికి ఆయన సిద్ధమయ్యారు. తొలిసారి అధ్యక్షుడిగా పగ్గాలు పట్టినప్పుడు ట్రంప్ ఏమాత్రం వెరవకుండా ధైర్యంగా తీసుకున్న నిర్ణయాలతో ఆయన తనదైన ముద్ర వేసుకున్నారు. రెండోసారి అధ్యక్షుడిగా పగ్గాలు చేపట్టగానే అంతగానే వేగంగానే నిర్ణయాలు తీసుకుంటామని, అమెరిను గొప్పగా మారుస్తామని, అక్రమ వలసలు అరికడతామని ట్రంప్ బహిరంగంగానే ప్రకటించారు. మొదటి అడుగే 100కు పైగా కార్యనిర్వాహక ఆదేశాలతో ఆయన సంచలనం సృష్టించబోతున్నారని ట్రంప్ ఆంతరంగిక వర్గాలు బలంగా చెబుతున్నాయి. అమెరికాతో సంబంధాలకు ప్రపంచ దేశాలు ఆసక్తిగా ఎదురుచూస్తుండగా, భారత్ సైతం వాషింగ్టన్‌తో భారత్ సబంధాలను సరికొత్త శిఖరాలకు తీసుకువెళ్లాలని ఆకాంక్షిస్తోంది.

శ్వేతసౌధానికి ట్రంప్ తిరిగి వస్తుండటంతో ఇండియా ఎకానమీతో పాటు గ్లోబల్ ట్రేడ్‌కు ఎదురయ్యే చిక్కులు, సవాళ్లు ఏవిధంగా ఉండబోతున్నాయనే చర్చ ఇప్పటికే జరుగుతోంది. ముఖ్యంగా, భారత్‌కు అతిపెద్ద ఎక్స్‌పోర్ట్ డిస్టినేషన్‌గా అమెరికా ఉంది. 2024 ఆర్థిక సంవత్సరంలో భారత్ మొత్తం ఎగుమతుల్లో 18 శాతం అమెరికాకు వెళ్లాయి. ఈ క్రమంలో అమెరికాకు ఎగుమతి అయ్యే వస్తువులపై మరింత టారిఫ్ వేసే అవకాశాలను ట్రంప్ పరిశీలించ వచ్చు.

అమెరికాలో కెరీర్‌ను ఆశించే వారు విషయానికి వస్తే, ట్రంప్ సహజంగానే విదేశీ ప్రతిభ కంటే అమెరికా వర్కర్లకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుంటారు. ఈ క్రమంలో హెచ్-1బి వీసాలున్న వారు, వీసాలు కోరుతున్న వారు ట్రంప్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారోనని ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారు. హె-1బీ వీసాలున్న వారికి అమెరికా కంపెనీలు నిర్దిష్ట రంగాల్లో ప్రతిభావంతులను ఉద్యోగాల్లోకి తీసుకుంటున్నాయి. ఐటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ వంటి రంగాల్లో భారత్‌లోని ప్రతిభావంతులకు అవకాశాలు మెండు. ఈదిశగా భారత్ నుంచి హెచ్-1బి వీసాకు ప్రాధాన్యత ఎక్కువే. అమెరికాలోని ఉద్యోగాల్లో స్థానిక ప్రతిభకు ప్రాధాన్యత ఇవ్వడానికి ట్రంప్ ప్రాధాన్యం ఇచ్చినప్పటికీ, ఆయన మద్దతుదారులైన టెల్సా సీఈఓ ఎలాన్స్ మస్క్ వంటి కొందరు హెచ్-1బి వీసాలకు సానుకూలంగా ఉన్నారు. ఇది హెచ్-1బి వీసాలు ఆశించే వారికి ఇది శుభపరిణామని చెప్పవచ్చు.

ఇక.. ఎనర్జీ ఇండిపెండెన్స్‌కి ట్రంప్ ప్రాధాన్యత ఇస్తున్నారు. ఇది భారత్‌కు అనుకూలించే అంశమే. అమెరికాలో మరిన్ని ఆయిల్ డ్రిల్లింగ్స్‌కు అనుమతించాలని ట్రంప్ పట్టుదలగా ఉన్నారు. ఇందువల్ల మార్గెట్‌లో చమురు ధరలు స్థిరంగా ఉంటాయని ఆయన ఢంకా బజాయిస్తున్నారు. ఇండియా వంటి ఇంధనం దిగుమతి చేసుకునే దేశాలకు ఇది నిస్సందేహంగా మంచి పరిణామమే అవుతుంది.

## మహాకుంభ్‌లో మళ్లీ మంటలు

ప్రయాగ్‌రాజ్: మహాకుంభ్ వేళాలో మరోసారి అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. సెక్టార్ 16లోని కిన్నర్ అఖారా క్యాంపులో సోమవారంనాడు మంటలు చెలరేగాయి. అయితే వెంటనే ఆ మంటలను ఆర్పివేయడంతో ఎలాంటి ప్రమాదం జరగలేదు. దీనికి ముందు రోజే ఆదివారంనాడు మహాకుంభ్‌మేళాలోని సెక్టార్ 19లో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. పలు సిలెండర్లు పేలడంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగి 18 టెంట్లు అగ్నికి ఆహుతయ్యాయి. అయితే ఎలాంటి ప్రాణనష్టం చోటుచేసుకోలేదు.

%కాగా, సోమవారం మరోసారి అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఉదయం 9.30 గంటల ప్రాంతంలో కిన్నర్ అఖారా క్యాంప్ నుంచి పొగలు రావడంతో అన్న క్షేత్ర ఫైర్ స్టేషన్



వద్దనున్న సిబ్బంది వెంటనే గమనించి కంట్రోల్ రూమ్‌కు సమాచారం ఇచ్చారు. దీంతో అగ్నిమాపక శకటాలలతో పాటు పెట్రోలింగ్ సిబ్బంది క్షణాల్లో అక్కడకు చేరుకున్నారు.

## హైదరాబాద్ సిటీ పోలీస్ వార్షిక క్రీడా పోటీలు ప్రారంభం

హైదరాబాద్: సిటీ పోలీస్ వార్షిక క్రీడా పోటీలు ( సోమవారం ఉదయం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారులు సైనా నెహ్వాల్ (కశ్యప్ పాల్గొని పోటీలను ప్రారంభించారు. గోషామహల్‌లోని శివకుమార్ లాల్ పోలీస్ స్టేడియంలో క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ అధ్యక్షతన కార్యక్రమం జరుగుతోంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2025 వార్షిక స్పోర్ట్స్, గేమ్స్ మీట్‌లో 14 టీమ్‌లు పోటీలో పాల్గొంటున్నాయని, హైదరాబాద్ సిటీ పోలీసుల 14 టీమ్‌లు పాల్గొనడం ఇదే మొదటిసారి అని చెప్పారు. కార్యక్రమం ప్రారంభించిన సైనా నెహ్వాల్, కశ్యపులకు ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.




తానుట్రాఫిక్ అడిషనల్‌లో ఉన్నప్పుడు ట్రాఫిక్ స్కూల్ కమాండర్స్ ప్రోగ్రాంకు సైనా నెహ్వాల్ చీఫ్ గెస్ట్‌గా వచ్చారని, సైనా పద్మభూషణ్ గ్రహీతని.. అందరూ ఆమెను చూసి ఇన్‌స్పైర్ అవ్వాలని సీపీ సీవీ ఆనంద్ అన్నారు. స్పోర్ట్స్, గేమ్స్ మీట్ ఆనవాయితీగా ప్రతి సంవత్సరం జరగవలసిందేనని, పదేళ్లపాటు పోలీస్ స్పోర్ట్స్ మీట్ కాలేదని, పోలీస్ డ్యూటీ మీట్ కాలేదని అన్నారు. స్పోర్ట్స్ మీట్ మోటివేషన్‌తో పాటు వాళ్లలోని నైపుణ్యాలను ప్రోత్సహించేందుకు ఇది ఉపయోగపడుతుందన్నారు. స్పోర్ట్స్‌లో పాల్గొనడం సమయం వృధా అనుకునే వాళ్ళు ఆ ఆలోచన నుంచి బయటికు రావాలన్నారు. ప్రతి సంవత్సరం మూడు రోజులపాటు స్పోర్ట్స్ మీట్ ఏర్పాటు చేస్తామని, కానీ టీమ్‌లు ఎక్కువగా ఉండటంవల్ల ఈసారి నాలుగు రోజులపాటు నిర్వహిస్తున్నామన్నారు. తాను కూడా ఒకప్పుడు స్పోర్ట్స్ మెన్‌నని, ఆటల్లో ఓడిపోతే ఆ రాత్రి తనకు నిద్ర పట్టేది కాదన్నారు. మనలో పోటీతత్వం ఉండాలని, ఈ స్పోర్ట్స్ గ్రౌండ్‌లో ఇది ఆఖరి స్పోర్ట్స్ మీట్‌అని అన్నారు. ఎందుకంటే ఈ ప్రాంతంలో ఉస్మానియా ఆస్పత్రి కట్టబోతున్నారని సీపీ సీవీ ఆనంద్ తెలిపారు.

కాగా ఈ నెల 18న వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పోలీసు క్రీడా పోటీలు హనుమకొండ జేఎన్ఎస్‌లో అట్టహాసంగా జరిగాయి. పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా బెలూన్లు ఎగురవేసి ప్రారంభించారు. ఈ పోటీల్లో కమిషనరేట్ పరిధిలోని ఈస్ట్, వెస్ట్, సెంట్రల్ జోన్లలో పనిచేస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ కమిషనరేట్ పరిధిలో పనిచేస్తున్న పోలీసు అధికారులు, సిబ్బందికి మూడు రోజులు 12 క్రీడల్లో పోటీలు నిర్వహించామన్నారు.

భారత శక్తి
VOICE OF INDIAN

## సోషల్ మీడియాతో యుద్ధం

సోషల్‌మీడియా చెడ్డదేం కాదు.. అలాగని మంచిది కూడా కాదు. వివాదాలు ముదిరి విద్వేషం పెరిగి ఆలోచనలను తొక్కేసి లక్ష్యాలను వెనక్కి నెట్టేసి అన్నట్లుగా సోషల్‌మీడియా తీరు ఇప్పుడు కనిపిస్తుంది. చాలా మంది ఎప్పుడూ ఎవరో ఒకరి మీద విద్వేషంతో ఊగిపోతున్నారు. ముఖ్యంగా సినిమా హీరోల అభిమానుల విషయంలో మరీ ఎక్కువైంది. తమ హీరో సినిమా రిలీజైతే ఒకలా వేరొక హీరో సినిమా రిలీజైతే మరొకలా రెచ్చిపోతున్నారు. ఓ దరిద్రపు ట్రెండ్ స్టార్ట్ చేశారు. ఎలాగైనా వేరే హీరోల సినిమాలు ఫ్లాఫ్ చేయాలని కంకణం కట్టుకుని తిరుగుతున్నారు. ట్రోలింగ్ చేయడానికి, ఎదుటి వారిని కించపరచడానికి సోషల్ మీడియాను ఉపయోగిస్తున్నారు. గుంటూరు కారం నుంచి ఇప్పుడు గేమ్‌ఛేంజర్ వరకు అదే జరిగింది. సినిమాని తొక్కేయాలని కొందరు యాంటీ ఫ్యాన్స్ రచ్చ చేశారు. నెగెటివ్ రివ్యూలు ప్రచారం చేశారు. వీడియో లింక్‌లు ఇచ్చేశారు. నార్త్, ఓవర్సీస్‌లో థియేటర్లు ఖాళీగా ఉన్నాయంటూ ట్రోలింగ్ చేశారు.గేమ్ ఛేంజర్ ఫస్ట్ డే కలెక్షన్ల పోస్టర్ మీద జరిగిన రచ్చ అంతా ఇంతా కాదు. దీంతో మళ్లీ గేమ్ ఛేంజర్ కలెక్షన్ పోస్టర్లను మూవీ యూనిట్ రిలీజ్ చేయలేదు. ఎవరు చేస్తున్నారో, ఎలా చేస్తున్నారో కానీ గేమ్‌ఛేంజర్ మొదటి నుంచి టార్గెట్‌గానే కనిపించింది. ట్రైలర్ రిలీజ్ చేసినప్పుడే ఓ తప్పుడు వీడియోను వైరల్ చేశారు. థియేటర్‌లో హీరో ట్రైలర్ ఈవెంట్ కు అక్కడ జనాలు లేరని, మూలన కూర్చుని బాధపడుతున్నట్టుగా వీడియో ఒకటి షేర్ చేసి ట్రోలింగ్ చేశారు. నిజమా అబద్ధమా అని తెలుసుకోకుండా, చూసుకోకుండా వైరల్ చేసేశారు. ఇలాంటి నెగెటివ్ ట్రోలింగ్ మధ్య ఆ మూవీ వచ్చింది. రిలీజ్ తర్వాత కూడా అదే నెగెటివ్ ట్రెండ్ కంటిన్యూ అయింది.పరిణామాలపై మ్యూజిక్ డైరెక్టర్ తమన్ మాట్లాడిన మాటలు ఇప్పుడు ప్రతీ ఒక్కరిని కదిలిస్తున్నాయ్. ట్రోలింగ్ సినిమాను చంపేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. నెగెటివ్ ట్రోల్స్ వల్ల తెలుగు సినిమా ఇండస్ట్రీ పరువు పోతుందని దయచేసి ఇది మానుకోవాలని సూచించారు. తెలుగు సినిమా ట్రోలింగ్ చూస్తుంటే భయంగా ఉందని అదే సమయంలో సిగ్గుగా ఉందని తమన్ ఆవేదన వ్యక్తం చేయగా అతని మాటలు తనను కదిలించాయని చిరంజీవి ట్వీట్ చేశారు. విషయం సినిమా అయినా క్రికెట్ అయినా మరో సామాజిక సమస్య ఏదైనా సోషల్ మీడియా వాడుతున్న ప్రతి ఒక్కరు తమ మాటల తాలూకు ప్రభావం అవతలి వ్యక్తుల మీద ఎలా ఉంటుందో ఆలోచించుకోవాలని సూచించారు. మాటలు ఫ్రీనే అని ఐతే అవి ప్రేరేపించగలవని, ఆ మాటలే నాశనం చేయగలవని ఇందులో మీరు ఏమి చేయాలనుకుంటున్నారో ఎంచుకోండి అంటూ రాసుకొచ్చారు. దీంతో ఇప్పుడు ట్రోలింగ్ వ్యవహారం మళ్లీ తెరమీదకు వచ్చింది.సోషల్‌మీడియా వాడకం పెరిగిపోయాక దిక్కుమాలిన దరిద్రాలన్నీ మొదలయ్యాయ్. ఏ హీరో సినిమా అయినా అందరి ఫ్యాన్స్ కలిసి ఎంజాయ్ చేసే వాళ్లు ఒకప్పుడు. అలాంటిది ఇప్పుడు తమ హీరోనే గొప్ప అని అర్థం లేని యుద్ధానికి దిగుతున్నారు. అక్కడితో ఆగుతున్నారా అంటే ఓవరాల్‌గా సినిమాను చంపేస్తున్నారు. ఇప్పుడు గేమ్ ఛేంజర్ అని మాత్రమే కాదు. గతంలో చాలా మంది హీరోల విషయంలో ఇదే జరిగింది. ఏం పాపం చేశా, ఎందుకిలా అంటూ కిరణ్ అబ్బవరంలాంటి వాళ్లు స్టేజ్ మీదే ఎమోషనల్ అయ్యారు. మరికొందరు అయితే నెక్స్ట్ సినిమా ఒప్పుకునేందుకు కూడా ఆలోచిస్తున్నారు. హీరోల మనోధైర్యాన్ని ట్రోలింగ్ ఇంతలా దెబ్బతీస్తోంది. ఆ హీరో అంటూ వాడు ఈ హీరో అంటూ వీడు ఎవడికి వాడే హీరో పేరు చెప్పుకుని విలన్‌గా మారుతున్నాడు. సినిమా ప్రాణం తీస్తున్నారు. దీంతో ఈ ఫ్యాన్ వార్ నిర్మాతలకు ప్రాణసంకటంగా మారుతున్న పరిస్థితి. తమ అభిమాన హీరో కోసం ఫ్యాన్స్ మిగిలిన హీరోలపై విషం చిమ్ముతూ చేస్తున్న ప్రచారంతో కొన్ని సినిమాలు బాక్సాఫీస్ దగ్గర బోల్తాపడుతున్న పరిస్థితి. అసలే ఓటీటీ కాలం ప్రేక్షకుడిని థియేటర్‌కు తీసుకురావడమే గగనం అయింది. అలాంటిది ఈ నెగెటివ్ ట్రోలింగ్ థియేటర్‌కు వెళ్లాలన్న కోరికలను కూడా చంపేస్తోంది. ఇండస్ట్రీ మీద ఎఫెక్ట్ చూపిస్తోంది.ఒకసారి ఒక హీరో సినిమాపై మరో హీరో అభిమానులు నెగెటివిటీ ప్రచారం చేస్తే ఆ హీరో వంతు వచ్చినప్పుడు తాము అదే చేస్తామని వార్నింగ్ ఇస్తున్నారు. సినిమా అలా రిలీజ్ అవగానే ఇలా నెగెటివ్ ట్రోలింగ్ స్టార్ట్ చేస్తున్నారు. వీడియోలు పోస్ట్ చేస్తున్నారు. నెగెటివ్ రివ్యూలు ఇస్తున్నారు. ఇలా ఫ్యాన్ వార్‌తో టాలీవుడ్‌లో నాన్సెన్స్ ఎక్కువైపోయింది. తెలుగు సినిమా గురించి ప్రపంచం మాట్లాడుకుంటున్న సమయంలో మన పరువు మనమే తీసుకున్నట్లు అవుతోంది. తమన్ చెప్పింది అదే. అర్థం చేసుకోండని చిరు సూచించింది కూడా అదే. గేమ్ ఛేంజర్ మూవీ విషయంలోనే కాదు గతంలో చాలాసార్లు ఇలానే జరిగింది. ఈ టార్చర్ తట్టుకోలేక కొందరు దర్శకులు, హీరోలు పోలీస్‌స్టేషన్ మెట్లు కూడా ఎక్కారు.థియేటర్‌కు ప్రేక్షకుడిని తీసుకురావడమే ఇబ్బందిగా మారుతున్న సమయంలో ఇండస్ట్రీని ఈ ట్రోలింగ్ మరింత దెబ్బతీస్తోంది. ఫ్యాన్ వార్ అనేది ఓవరాల్‌గా ఇండస్ట్రీకే సవాల్‌గా మారింది. పరిస్థితి ఇలానే కొనసాగితే సినిమా ఇండస్ట్రీ మనుగడే ప్రశ్నార్థకంగా మారుతుంది. సోషల్‌మీడియా ఫ్లాట్‌ఫామ్స్‌ను అభిమానం పేరుతో కొందరు అడ్డగోలుగా వాడేస్తున్నారు. తమ హీరోను హైలైట్ చేస్తూ ఇంకో హీరోను టార్గెట్ చేస్తున్నారు. ఫ్యాన్ వార్‌కు తెరతీస్తున్నారు. ఒకరకంగా కోలీవుడ్ కల్చర్‌ను టాలీవుడ్‌లోనూ తీసుకువస్తున్నారు. ఇది నిర్మాతలకు ఇబ్బందిగా మారుతోంది. తమన్ ఆవేదన కూడా అదే. ఇకపై సినిమా అవకాశాలు వస్తాయో రావో కూడా అర్థం కావడం లేదు అన్నాడంటే ట్రోలింగ్ మధ్య ఇండస్ట్రీ ఎంతలా నలిగిపోతుందో అర్థం చేసుకోవచ్చు. స్టార్ హీరో సినిమాకు ఎంత పాజిటివిటీ కనిపిస్తుందో అంతే స్థాయిలో నెగెటివిటీ వస్తుంది. ఒక్కసారిగా యాంటీ ఫ్యాన్స్ అంతా కలిసి మూవీని ట్రోలింగ్ స్టార్ట్ చేస్తే ఎలా ఉంటుంది అనడానికి గేమ్ ఛేంజర్ బెస్ట్ ఎగ్జాంపుల్. మొదటిరోజే ఊఊ ప్రింట్‌తో సినిమాను లీక్ చేసి పడేశారు. థియేటర్‌లోనే ట్రోలింగ్ వీడియోలు, రీల్ వీడియోలు చేస్తున్నారు.

# పొలిట్ బ్యూరో లోకి రామ్మోహన్ నాయుడు..

విజయవాడ, జనవరి 20, ( పొలిట్ బ్యూరోలో పని చేసే అదృష్టం కింజరాపు కుటుంబానికి మరోసారి వరించనుంది. అప్పట్లో దివంగత నేత ఎర్రన్నాయుడు పొలిట్‌బ్యూరో సభ్యుడిగా పని చేశారు. ఇప్పుడు రామ్మోహన్నాయుడికి ఈ అవకాశం దగ్గనుంది. ఈ విషయంలో టీడీపీ యువనేత లోకేష్ ఓ నిర్ణయానికి వచ్చినట్టు అత్యంత విశ్వసనీయవర్గాల సమాచారం. వాస్తవానికి టీడీపీ పొలిట్ బ్యూరో ప్రక్షాళన దిశగా అడుగులు పడుతున్నాయి. పాత తరానికి విశ్రాంతినిచ్చి, కేవలం వారియర్స్‌ను మాత్రమే తీసుకోవాలని యువనేత భావిస్తున్నారు. అందుకు అనుగుణంగా తన సొంత టీంను సిద్ధం చేసుకుంటున్నారు. భవిష్యత్తు రాజకీయాల దృష్ట్యా ప్రతిపక్షంపై ఒంటికాలిపై లేచే నేతలకు ఆ స్థాయిలో గౌరవం ఇవ్వాలని భావిస్తున్నారు. అందులో భాగంగా శ్రీకాకుళం నుంచి రామ్మోహన్‌కు అవకాశం ఇవ్వనున్నారు. తెలుగుదేశం పార్టీ అత్యున్నత నిర్ణాయక కమిటీలోకి సిక్కోలు చిన్నోడు ఎంట్రీ దాదాపు ఖరారైంది.తెలుగుదేశం పార్టీలో పొలిట్ బ్యూరో అంటే అత్యున్నత క్రియాశీలక రాజకీయ కమిటీ. అత్యున్నత నిర్ణాయక శక్తిగాను భావిస్తారు. ఇందులో 22 మంది సభ్యులు ఉంటారు. పార్టీ పరంగా ఏ నిర్ణయం తీసుకోవాలన్న పొలిట్ బ్యూరోలో చర్చించిన తరువాతే ఓ అభిప్రాయానికి వస్తారు. వాస్తవానికి అంతిమ నిర్ణయం చంద్రబాబుదే అయినా.. అందరి అభిప్రాయాలూ తీసుకోవటం పార్టీలో ఆనవాయితీగా వస్తోంది. టీడీపీ ఆవిర్భావం నుంచి ఇదే విధానం కొనసాగుతోంది. ఈ పదవుల్లో ఉన్నవారికి పార్టీలో ఎంతో పలుకుబడి ఉంటుంది. ఇక పార్టీ అధికారంలో ఉండే సమయంలో పొలిట్ బ్యూరో సభ్యులకు ఎంతో విలువ ఉంటుంది. ప్రస్తుతం 164 మంది సభ్యులతో ప్రభుత్వాన్ని నడుపుతున్న టీడీపీకి సొంతంగా 135 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఇందులో కొంతమంది పొలిట్ బ్యూరో సభ్యులు ఉండగా, వారి బంధువులు, వారసులు కూడా ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారు. ఇక 22 మంది పొలిట్ బ్యూరో సభ్యుల్లో ఎక్కువ మంది చంద్రబాబు సహచరులు. దాదాపు 80 శాతం మంది 70 ఏళ్లు పైబడిన వారు. వచ్చే ఎన్నికల నాటికి వీరు రిటైరయ్యే అవకాశం ఉన్నందున వీరి స్థానంలో ఇప్పుడే కొత్తవారిని పొలిట్ బ్యూరోలోకి తీసుకోవాలన్న ప్రతిపాదన పార్టీ పరిశీలిస్తోందని తెలుస్తోంది.వచ్చే ఎన్నికల నాటికి పార్టీ బాధ్యతలను యువనేత లోకేశ్‌కు పూర్తి స్థాయిలో అప్పజెప్పాలనే డిమాండ్ ఎక్కువగా వినిపిస్తోంది. అందుకే ప్రభుత్వంలో లోకేశ్ ప్రాధాన్యం పెంచాలని, ఆయనకు ఉప ముఖ్యమంత్రి హో?దా ఇవ్వాలని కూడా కార్యకర్తలు కోరుతున్నారు. ఇదే సమయంలో పార్టీలో తన జట్టుకు కీలక బాధ్యతలు అప్పగించేలా లోకేశ్ ప్రయత్నిస్తున్నట్లు చెబుతున్నారు. ఆ ఆలోచనతోనే పొలిట్ బ్యూరోలోకి యువరక్తం ఎక్కించాలని భావిస్తున్నారు. ప్రస్తుతం పొలిట్ బ్యూరోలో ఉన్న వారిలో శ్రీనివాసులురెడ్డి, గుమ్మడి సంధ్యారాణి, కొల్లు రవీంద్ర వంటి కొద్ది వారిని మాత్రమే కొనసాగించాలని అనుకుంటున్నారని సమాచారం. ఇక కొత్తగా పొలిట్ బ్యూరోలోకి వచ్చేవారిలో కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర అధ్యక్షుడు పల్లాశ్రీనివాసరావు, చింతకాయల విజయ్, పరిటాల



శ్రీరామ్, టీజీ భరత్, విశాఖ ఎంపీభరత్, యనమల దివ్య, మంత్రి సవిత, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వంటివారి పేర్లు వినిపిస్తున్నాయి. పార్టీలో లోకేశ్ ముద్ర స్పష్టంగా ఉండాలంటే ప్రత్యర్థులతో రాజీపడకుండా ఫైట్ చేసే నాయకులు కావాలని భావిస్తున్నారు. అందుకే తనకు బాగా సన్నిహితమైన నేతలకు కీలక బాధ్యతలు అప్పగించాలని యోచిస్తున్నారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.పార్టీలో ప్రతి రెండేళ్లకు ఒకసారి జరిగే పొలిట్ బ్యూరో నియామకాల్లో 30 శాతం మంది కొత్తవారికి, యువనాయకత్వానికి అవకాశమివ్వాలని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి హో?దాలో నారా లోకేశ్ ప్రతిపాదిస్తున్నారు. పార్టీ భావినేత లోకేశ్ నోటి నుంచి ఈ మాట వచ్చిన నుంచి పొలిట్ బ్యూరోలో చంద్రబాబు సహచరులకు బైబై చెప్పడం ఖాయమనే ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం పొలిట్ బ్యూరోలో అశోక్ గజపతిరాజు, యనమల రామకృష్ణుడు, అయ్యన్నపాత్రుడు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, కేఈ కృష్ణమూర్తి, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, నిమ్మకాయల చినరాజప్ప, వర్ల రామయ్య, కిమిడి కళావెంకటరావు, నక్కా ఆనందబాబు, బాలకృష్ణ, ఎండీ షరీఫ్, ఎన్ఎండీ ఫరూక్, పితాని సత్యనారాయణరావు ఉన్నారు. వీరంతా సీనియర్లు. వీరి వయసు దాదాపు 70 ఏళ్లు పైమాటే. ఇక వంగలపూడి అనిత, కొల్లు రవీంద్ర, బొండా ఉమ, రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి, గుమ్మడి సంధ్యారాణి మాత్రమే 50 ఏళ్లకు అటు ఇటుగా ఉన్నారు. దీంతో త్వరలో జరిగే పొలిట్ బ్యూరో నియామకాల్లో దాదాపు 14 మందికి బైబై చెప్పనున్నారు. అశోక్ గజపతిరాజు, యనమల రామకృష్ణుడు ఇప్పటికే ప్రత్యక్ష రాజకీయాల నుంచి తప్పుకున్నారు. కానీ పొలిట్ బ్యూరోలో కొనసాగుతున్నారు. అయితే వీరిని ఈసారి కొనసాగిస్తారా? లేదా? అన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న. ఇక కేఈ కృష్ణమూర్తి వయసు మీరడంతో రాజకీయాలకు దూరంగానే ఉంటున్నారు. సోమిరెడ్డి, వర్ల రామయ్య, ఫరూక్, షరీఫ్, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, అయ్యన్నపాత్రుడు వంటి వారు వయోభారంతో సతమతమవుతున్నారు. దీంతో వీరి స్థానంలో కొత్తవారిని తీసుకోవాలని పార్టీ భావిస్తోందని చెబుతున్నారు

# కార్యదర్శి కోసం ముగ్గురు కామ్రేడ్స్ పోటీ

నల్గొండ, జనవరి 20,

రాష్ట్ర పార్టీ కార్యదర్శి కోసం..సీపీఎం పార్టీలో తీవ్ర పోటీ నెలకొంది. వరుసగా మూడు టర్మ్‌లుగా రాష్ట్ర కార్యదర్శిగా కొనసాగుతున్నారు తమ్మినేని వీరభద్రం. పార్టీ నిబంధనల ప్రకారం ఆయనకు మరోసారి కార్యదర్శి అయ్యే అవకాశం లేదు. దీంతో పార్టీలో చాలామంది నేతలు రాష్ట్ర కార్యదర్శి సీటుపై కన్నేశారు. దీంతో ఈసారి సీపీఎం పార్టీ రథసారథి ఎవరనేది ఇంట్రెస్టింగ్‌గా మారింది. ఎప్పుడూ లేని విధంగా జిల్లా కార్యదర్శుల ఎన్నిక కూడా రసవత్తరంగా సాగింది. దీంతో సీపీఎం స్టేట్ సెక్రటరీ రేసు మరింత ఉత్కంఠ రేపుతోంది.త్వరలో సీపీఎం తెలంగాణ రాష్ట్ర మహాసభలు సంగారెడ్డిలో జరుగనున్నాయి. రాష్ట్ర మహాసభల చివరిరోజు రాష్ట్ర కొత్త సారథిని ఎన్నుకుంటారు. ప్రతి మూడేళ్లకోసారి సీపీఎం రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తారు. ఆ సభల ద్వారానే రాష్ట్ర కార్యదర్శిని పార్టీ ప్రతినిధులు ఎన్నుకుంటారు. ఒక వ్యక్తి పార్టీ కార్యదర్శి పదవికి మూడు టర్మ్‌ల కంటే ఎక్కువ కాలం ఉండకూడదనే రూల్ సీపీఎం పార్టీ ఉంది.గ్రామ కార్యదర్శి నుంచి జాతీయ కార్యదర్శి వరకు మూడుసార్లు మాత్రమే కార్యదర్శి పదవిలో ఉండాలి. ప్రస్తుతం తెలంగాణ సీపీఎం రాష్ట్ర కార్యదర్శిగా తమ్మినేని వీరభద్రం ఉన్నారు. పార్టీ నియమం ప్రకారం తమ్మినేని టర్మ్ ముగియడంతో రాష్ట్ర కార్యదర్శి ఎవరు అవుతారనే ఉత్కంఠ రాజకీయ వర్గాల్లో నెలకొంది.తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల తర్వాత రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అనారోగ్యానికి గురి అయ్యారు. అప్పటి నుంచి ఇంచార్జ్ రాష్ట్ర కార్యదర్శిగా ఎస్.వీరయ్య పార్టీ కార్యాలయ బాధ్యతలు చూస్తున్నారు. కొత్త కార్యదర్శి రేసులో పార్టీ సీనియర్ నేతలు ఎస్.వీరయ్య, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, ఖమ్మం జిల్లాకు చెందిన పోతినేని సుదర్శన్ పోటీ పడుతున్నారు. ఈసారి రాష్ట్ర కార్యదర్శి పదవి పై ఖమ్మం, నల్గొండ జిల్లా నాయకులు ఆశలు పెట్టుకున్నారు.ముఖ్యంగా నల్గొండ జిల్లా నేతలు ఈసారి తమకు అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తులు చేస్తున్నారట. పార్టీ నిర్మాణంలో తమ జిల్లా పాత్ర ఉందని పార్టీ పదవుల్లో తమకు అన్యాయం జరుగుతోందని, ఈసారి చాన్స్ ఇవ్వాలని పట్టుబడుతున్నారట. అయితే ఈ సారి జిల్లా కార్యదర్శుల ఎన్నిక రసవత్తరంగా సాగింది చాలా జిల్లాల్లో జిల్లా కార్యదర్శి ఎన్నిక కోసం ఓటింగ్ వరకు వెళ్లింది. మరి రాష్ట్ర కార్యదర్శి ఎన్నిక కూడా ఏకగ్రీవ అవుతుందా.? లేక ఇద్దరు ముగ్గురు నేతలు పోటీ ఉంటే ఓటింగ్ జరుగుతుందా అనేది ఆసక్తికరంగా మారింది. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి పదవి ఎవరికి దక్కబోతుందనేది చూడాలి మరి.

=================================

# బుద్ధుని చుట్టూ అసాంఘీక కార్యకలాపాలా...

శ్రీకాకుళం, జనవరి 20, ( బుద్ధుని విగ్రహం చుట్టూ అసాంఘిక కార్యక్రమాలకి కేరాఫ్ అడ్రస్ గా నిలిచింది. నిత్యం రాత్రిపూట గుప్త నిధుల కోసం దుండగుల తవ్వకాలతో విలువైన సంపద తరలిపోతుంది. పాలవలస, రావివలస గ్రామాల మధ్య 175 ఎకరాల్లో విస్తరించి ఉంది దంతపురి కోట. క్రీస్తుపూర్వం 261లో అశోక్ చక్రవర్తి చేసిన కళింగయుద్ధం తర్వాత ఈ క్షేత్రం ప్రాముఖ్యంలోకి వచ్చినట్లు చరిత్ర చెబుతోంది.దంతపురి వంశానికి రాజైన కళింగ ఖారవేలుని కాలంలో ప్రాముఖ్యత సంతరించుకుంది ఈ దంతవరకు కోట కళింగ రాజుల రాజధానిగా దంతపురికి విశిష్ట స్థానం ఉంది. ఇక్కడ ఈ విగ్రహం హైదరాబాదులో ఉన్న విగ్రహంకి చాలా సంబంధాలు ఉన్నాయని స్థానికంగా చెబుతూ ఉంటారు.రాష్ట్ర పురావస్తుశాఖ అధికారులు 35సంవత్సరాల కిందట చేపట్టిన తవ్వకాల్లో దంతపురి ఆనవాళ్లు బయటపడ్డాయి. ఇక్కడి కోటలో 30 అడుగుల ఎత్తయిన ప్రాకారాలు, కోటకు నలుదిక్కులా ద్వారాలు ఉండేవని తెలిసింది.. అలా నిధులు కోసం ఎప్పుడు పడితే అప్పుడు తవ్వకాలు చేసేవారు ఇదంతా రాజులు రాజులు చే నిర్మించబడిన చాలా ప్రాంతాలు ఇక్కడ ఉన్నాయి ఇప్పుడు ఇల్లులు అవన్నీ కట్టుకొని ఇలా ఉండిపోయింది.దంతపురి రాజులు ఇక్కడ ఉండేవారు యుద్ధాన్ని ప్రకటించిన అశోక్ చక్రవర్తి వస్తే ఇక్కడ బుద్ధుడు యొక్క కొన్ని ఆనవాళ్లు చూసి వాళ్ళు ఇక్కడి నుంచి వెళ్లిపోయారు అంత చరిత్ర కలిగింది ఈ ప్రాంతం. ఇక్కడ నిధులు అయితే మాత్రం చాలా వరకు ఉన్నాయి ఎందుకు ఎందుకంటే నేను కూడా ఇది తవ్వకాలకు వెళ్లిన వాడిని ఈ తవ్వకాల్లో వెళ్లి కొన్ని బిందెలను కూడా తీసుకొని వచ్చి వేరే దగ్గర ఇంట్లో దాచేవాళ్లం తర్వాత సెంట్రల్ ఆర్కియాలజీ డిపార్ట్మెంట్ వాళ్ళు వచ్చి అవన్నీ పట్టుకొని వెళ్లిపోయారు మాకు తవ్వినందుకుగాను 50 రూపాయలు కూలి కూడా ఇచ్చారు. ఇక్కడ మద్యం అనేది చాలా వరకు ఆ విగ్రహం వద్ద సేవిస్తూ ఉంటే మేము అడ్డుకట్ట వేసాం సరైన సెక్యూరిటీ కూడా ఇక్కడ ఎవరూ లేరు ఏం చేస్తాం తప్పని పరిస్థితుల్లో దాన్ని అలా ఉంచవే.యుద్ధం చేయడానికి వచ్చిన రాజు ఈ రాయి దగ్గరికి వచ్చి ఆశ్చర్యపోయాడు రెండు రాయలను ఇలా కలిపి కొట్టడంతో దీని కుట్టు రాయి అని అంటారు స్థానికంగా దీన్ని ఎవరైనా సరే ఏదైనా చేయాలనుకుంటే మరి రెండోసారి ఆ వ్యక్తి కనిపించరంట ఇక్కడ వారికి మూఢనమ్మకం.. దంతపురిలో ఉండే వస్తువులు చాలా అరుదైనవి ప్రపంచంలో ఎక్కడ లేని అరుదైన వస్తువులన్నీ కూడా ఇక్కడ దొరికే ఇవన్నీ కూడా హైదరాబాద్ మ్యూజియంలో ఉంచారు. సెంట్రల్ ఆర్కియాలజీ డిపార్ట్మెంట్ ఏమైనా తలుచుకుంటేనే తప్ప దీన్ని అయితే ఏమీ చేయలేని పరిస్థితి. గుప్తనిధుల కోసం ఇప్పటికీ అక్కడ గ్రామస్తులు ఎక్కడ కదితే అప్పుడు తవ్వుతూ ఉంటారు కానీ ఎవరు ఏమి చేసేది ఉండదు. ప్రభుత్వం తరఫున మేము ఎన్నోసార్లు సిఫార్సులు పంపించినప్పటికీ అది తూతూ మంత్రంగానే అవుతుంది తప్ప ఇప్పుడు కూడా ఫేవర్ గా రాలేదు గుప్తనిధుల కోసం గానీ తవ్వితే చాలా నిధులు కూడా ఉండడం మాట వాస్తవం.టూరిజం శాఖ అధికారి నారాయణరావు ఏబీపీతో చెప్పారు.బుద్ధుడు నడిగాడిన ప్రాంతంలో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంది ఈ ప్రాంతం కనీస సౌకర్యాలు కూడా లేని పరిస్థితి చోటుచేసుకుంది మందుబాబులకు అడ్డాగా మారింది. అభివృద్ధికి చేస్తే మాత్రం బుద్ధుని యొక్క అవశేషాలు ఉన్న ప్రాంతం కింద ఎంతో ఉపయోగాలుంటాయి ఇప్పటికీ ఆ ప్రాంతంలో తవ్వకాలు గాని చేస్తే ఎంతో నిధులు కూడా ఉన్నాయని చెప్పేసి స్థానికంగా చెబుతుంటారు కానీ ఆ ప్రాంతంలో చాలావరకు మద్యం సేవించి ఇతర అసాంఘిక కార్యకలాపాలకు కేరాఫర్గా నిలిచింది. కానీ కొన్ని ప్రాంతాల్లో బుద్ధుని అవశేషాలు ఉన్నాయని అందరూ అంటూ ఉంటారు కానీ ఎటువంటి ఉపయోగం అయితే లేకుండా ఈ ప్రాంతాన్ని వదిలేశారు..బుద్ధుని అవశేషాలు. ఈ ఉన్న ఈ ప్రాంతంలో చాలావరకు లంకె బిందెలతో కిందన నిధులు ఉన్నాయని ఒక అపోహనేది ఇప్పుడు నుంచే ఉంది అయితే గతంలో ఆర్కియాలజీ డిపార్ట్మెంట్ ఈ ప్రాంతాన్ని తవ్విన చాడగా కొంత నిధులు వచ్చి రావడంతో ఆ సరుకునంతా కూడా హైదరాబాద్ మ్యూజియంలో పెట్టారని టూరిజం శాఖ అధికారి చెప్పన్నారు. ఆ తర్వాత ఆ గ్రామస్తులు ఆ నిధులు తవ్వకాలు ప్రారంభించి ఎప్పటికప్పుడు తగుతూ ఉండేవారు కొంతమందికి పూర్వం దొరికింది అనేవారు అయితే ఇప్పుడు కూడా దాన్ని తబకాలు చాలా వరకు చేస్తూ ఉంటే ఆ భూములు చాలా వరకు అన్యాక్రాంతాలు కూడా అయిపోయాయి. ఈ ప్రాంతంలో ఎక్కడ ఇల్లు కట్టిన లోతుగా తవ్విన ఏదో ఒక ప్రాంతంలో నిధి దొరుకుతుంది అని ఒక అపోహ అయితే ఇప్పటికే నడుస్తుంది.ఒక పెద్ద కొండ రాయల మధ్య తెల్లటి దారంతో కుట్టినట్టు కనిపిస్తుంది ఈ ప్రాంతం ఈ ప్రాంతాన్ని కుట్టు రాయి అని కూడా పిలుస్తారు అయితే దీనికి ఒక చరిత్ర కూడా ఉంది. దీని కింద ఎన్నో గుప్త నిధులు ఉన్నాయని దీని తవ్వే వారు ఎవరైనా వస్తే వారు అక్కడే చనిపోతారని అక్కడ వారు నమ్ముతూ ఉంటారు అలా రెండు మూడు సార్లు జరిగాయి అని కూడా చెబుతూ ఉంటారు అయితే కొంత నిధులను ఇందులో దాచిపెట్టి అప్పటి ప్రకారంగా దాన్ని కొట్టారు కనుక కుట్టు రాయి అని కూడా అంటారు. కుట్టు రాయి ప్రాంతంలో ఎవరూ కూడా ఎక్కువసేపు ఉండరు ఎందుకంటే ఆ ప్రాంతం కొంచెం భయంగా ఉంటుంది అక్కడ ఏమో భయంకర జంతువు ఉందని వాళ్ళు నమ్మకం ఇక పక్కన పెడితే దాన్ని ఒకసారి తవ్వేందుకు ప్రయత్నం చేసిన ఒక వ్యక్తి మళ్ళీ కనిపించలేదని పూర్వీకులు చెబుతూ ఉంటారు అలా కొంతమంది కూడా ఎంతో ప్రయత్నాలు చేసినప్పటికీ ఎవరికీ కూడా దొరకలేదు దాన్ని ఎవరూ తప్పించుకు సాహసం చేయలేదు.

# ట్రంప్ ప్రమాణంలో హౌడీ మోడీ ట్రూప్

న్యూయార్క్, జనవరి 20

మెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్..మంగళవారం రెండోసారి ప్రమాణ స్వీకారం చేయనున్న సంగతి తెలిసిందే. అధ్యక్ష ప్రారంభోత్సవం కార్యక్రమంలో క్యాపిటల్ హిల్ వెస్ట్ ఫ్రంట్ నుంచి వైట్ హౌస్ వరకు ఇనాగరేషన్ పరేడ్ జరగనుంది. ఈసారి అమెరికాలో ప్రమాదకర స్థాయిలో వీస్తున్న శీతల ఉష్ణోగ్రతల కారణంగా వాషింగ్టన్ మెట్రోపై ఇండోర్ స్టేడియంలో ఈ ప్రోగ్రామ్ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో టెక్సాస్‌కు చెందిన ఇండో-అమెరికన్ సంతతికి చెందిన 30 మంది పురుషులు, మహిళలు కలిగిన 'శివం ధోల్ తాషా గ్రూప్' ప్రదర్శన ఇవ్వనుంది. టెక్సాస్‌కు చెందిన పెర్షియన్ గ్రూప్ ఇది. దీనిని కోట్లది మంది వీక్షించనున్నారు. అమెరికాలో హై-ఎనర్జీ భారతీయ సాంప్రదాయ డ్రమ్ బృందం ఇంత గొప్ప వేదికపై ప్రదర్శించడం ఇదే మొదటిసారి.

శివమ్ ధోల్ తాషా పాఠక్ సాంప్రదాయ మతపరమైన కార్యక్రమాలకు అతీతంగా ప్రదర్శనలు ఇస్తుంది. దీంతో ప్రపంచ వ్యాప్తంగా పలు చోట్ల ఇది ఖ్యాతిని పొందింది. ధోల్ తాషా డైనమిక్ మ్యూజిక్‌ని ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులను పరిచయం చేసింది. గతంలో ఆఫ్రికన్, జపనీస్ పెర్షియన్స్‌తో సహకారం, ఔటం ? ఔటఖ గేమ్‌ల కోసం హాఫ్‌టైమ్ షోలు, హౌడీ మోడీ ఈవెంట్, ఎఅఅ ఎ20 వరల్డ్ కప్ ప్రారంభ వేడుకలకు ప్రదర్శనలు ఇచ్చింది.



భారత్ ? యుఎస్ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని అద్దంపట్టేలా 2019లో హ్యూస్టన్‌లో జరిగిన హౌడీ మోడీ ఈవెంట్‌లో ఈ బృందం కూడా ప్రదర్శన ఇచ్చింది. మోడీ, ట్రంప్‌లు అరేనాలోకి ప్రవేశించినప్పుడు ఈ బృందం అద్భుతమైన స్వాగతం పలికింది. ఇప్పుడు మళ్లీ ట్రంప్ ప్రమాణ స్వీకారానికి ఈ ట్రూప్‌కి ఆహ్వానం అందింది. శివమ్ ధోల్ తాషా (గ్రూప్ సభ్యులు తెల్లటి కుర్తాలు, పసుపు రంగు నెహ్రూ జాకెట్లు, సాఫాలు (తలపాగాలు) ధరించి వివిధ డ్రమ్ములతో ప్రదర్శన ఇవ్వనున్నారు. ఈ రోజు జరిగే పరేడ్‌లో.. జూ ఆర్మీ, మెరైన్స్, నేవీ, ఎయిర్‌ఫోర్స్, జూ కోస్ట్ గార్డ్ ప్లాటూన్‌ల వెనుక నడుస్తూ ఈ బృందం ప్రదర్శనలు ఇవ్వనుంది. ఇది ప్రధాన ప్రారంభోత్సవం తర్వాత ప్రారంభమవుతుంది.

# బ్యాంకులు భద్రత చర్యలను పటిష్టపరుచుకోవాలి.

**-ఏటీఎం దగ్గర భద్రత పటిష్ట పరచాలి**

**-భద్రతా పరమైన సూచనలకు సంబంధించిన పోస్టర్లు బ్యాంక్ లోపల అతికించాలి: జిల్లా ఎస్పీ డాక్టర్ .జి.జానకి షర్మిల.**






భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, జనవరి 20: నిర్మల్ జిల్లాలో ఒక్క బ్యాంక్ లో కూడా దొంగతనం జరుగవద్దనే ముఖ్య ఉద్దేశ్యం తో అన్ని బ్యాంక్ అధికారులతో ఈ రోజు పటిష్ట భద్రత పరమైన చర్యల నిమిత్తం జిల్లా ఎస్పీ డా .జి.జానకి షర్మిల అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాలలో ఖాతాదారుల తో లావా దేవీలు నిర్వహిస్తున్న వివిధ శాఖలకు చెందిన ఆయా బ్యాంకులు భద్రత చర్యలను పటిష్ట పరచుకోవాలని ఎస్పి అన్నారు.పోలీస్ అధికారులందరూ వారి వారి పరిధిలోని మండల కేంద్రంలోని వివిధ శాఖలకు చెందిన బ్యాంకులను ఆకస్మాత్తుగా సందర్శించాలని మరియు బ్యాంకు పరిసర చుట్టు ప్రాంతాలను . బ్యాంకు లాకర్లను వాటి పనితీరును ఆయా బ్యాంకుల మేనేజర్లు సిబ్బందిలతో కలిసి పరిశీలించాలని ఆదేశించారు. బ్యాంకుల భద్రత చర్యలపై మేనేజర్ అకౌంటెంట్ సిబ్బందికి తగు సూచనలు సలహాలు చేశారు. ప్రతిరోజు బ్యాంకు మూసి వేసేముందు. లాకర్లు వాటి అలారమ్ సిస్టమ్ సరిగా పనిచేస్తున్నాయా లేదా. పటిష్టంగా ఉన్నాయా లేదా. బ్యాంకు నగదు లావాదేవీలు ఎప్పటికప్పుడు సీసీ కెమెరాల పర్యవేక్షణలో సరిచూసుకోవాలి. రుణగ్రస్తులు, తమ బ్యాంకుల్లో తనక పెట్టిన బంగారం నిల్వ లు పర్యవేక్షణ చేస్తూ సరిచూసుకోవాలన్నారు. ఏటీఎం ల వద్ద సీసీ కెమెరాలు అన్ని దిక్కుల ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ముఖ్యంగా ఏటీఎంలలో అలారమ్ సిస్టమ్ పనిచేస్తా లేదా ఎప్పటి కప్పుడు తనిఖి చేసుకోవాలి. ఇటీవల నిర్మల్ పట్టణం లో ఒక వ్యక్తి ఏటీఎంలో దొంగతనానికి పాల్పడితే ఆ బ్యాంకు మేనేజర్ కి అలారమ్ రావటం తో వెంటనే తను డైల్ 100 కి కాల్ చేయటం వల్ల అట్టి దొంగతనానికి మా పెట్రోలింగ్ అధికారులు ఆపటమే కాకుండా దొంగని కూడా పట్టుకోవటం జరిగింది. బ్యాంకులలో సీసీ కెమెరాలు నిత్యం పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోలీస్ శాఖ అనునిత్యం తమకు అందుబాటులో ఉండి భద్రత చర్యలను పర్యవేక్షిస్తుందని. బ్యాంకుల పరిధిలో ఏమైనా భద్రత సమస్యలు తలెత్తుతే పోలీసు శాఖ వారికి సమాచారం భద్రత చర్యలను కట్టుదిట్టం చేసుకోవాలని అన్నారు. మీ బ్యాంక్ పరిసర ప్రాంతాలలో నివసించే వారి పైన అనుమానాస్పదంగా ఉంటే మీ దగ్గరలోని పోలీస్ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.నిత్యం ప్రజారక్షనే ధ్యేయంగా. ప్రజల ఆస్తులను ప్రభుత్వ ఆస్తులను సంరక్షిస్తూ. తమ ప్రాణాలు పణంగా పెట్టి భద్రత కల్పించడమే నిర్మల్ పోలీసుల లక్ష్యమన్నారు. అనుమానస్పదంగా కొత్త వ్యక్తులు సంచరించినట్లయితే పోలీస్ శాఖ వారికి సమాచారం అందించాలని కోరారు. చివరగా బ్యాంక్ లో ఎక్కువ మొత్తం లో నగదు డ్రా చేసి తీసుకువెళ్లే వారికి బ్యాంక్ అధికారులు భద్రత పరమైన సూచనలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్పి తో పాటు అదనపు ఎస్పి ఉపేందర్ రెడ్డి,రాజేష్ మీన , జిల్లాలోని ఇన్స్పెక్టర్ లు , అర్.ఐ లు, ఎస్ఐ లు, అర్.ఎస్ఐ లు మరియు లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, జిల్లాలోని అన్ని బ్యాంకుల అధికారులు మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ %డ%పీసీ సెక్యూరిటీ గార్డుల సమస్యలకు త్వరలోనే పరిష్కారం: శైలంద్ర సత్యనారాయణ ( బ్రాంచ్ కార్యదర్శి)



మందమర్రి టౌన్, జనవరి 20(భారత శక్తి): ఎస్ అండ్ పిసి సెక్యూరిటీ గార్డుల సమస్యలను జిఎం దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే పరిష్కారం చేస్తానని ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ శైలంద్ర సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్ భీమనాథుని సుదర్శన్ లు తెలిపారు.సోమవారం స్థానిక సెక్యూరిటీ గార్డ్ లతో మాట్లాడుతు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.గార్డ్ ల సమస్యలు కార్పొరేట్ పరిధిలో ఉన్నాయి కనుక ఏఐటీయూసీ సెంట్రల్ నాయకత్వం దృష్టికి తీసుకుపోయి త్వరలోనే పరిష్కారం అయ్యేలా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎగ్గేటి రాజేశ్వరరావు, ఫిట్ కార్యదర్శి పారేపల్లి సంజీవ్, ఫిట్ నాయకులు బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# లేమూరు గుడిపల్లి ని గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలి

మంచిర్యాల, జనవరి 20(భారత శక్తి): మంచిర్యాల జిల్లా మందమర్రి మండలంలోని లేమూరు గుడిపల్లి ని గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని ప్రజావాణి కార్యక్రమంలో లేమూరు గుడిపల్లి వాసులు కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం లేమురు గుడిపల్లి వెంకటాపూర్ గ్రామపంచాయతీలో ఉన్నాయి. వెంకటాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో 2011 జనాభా లెక్కల ప్రకారం 2500 జనాభా, 10 వార్డులు, రెండు బూతులు89,90 ఉన్నాయి. ఈ రెండు బూతులలో సుమారు 1700 ఓట్లు ఉంటాయి. లేమూరు గుడిపల్లి పరిధిలో 05 వార్డులు సుమారు1000 పైగా జనాభా ఉన్నారు. గుడిపల్లి 89వ బూతులో 600 ల ఓట్లకు పైగా ఉన్నాయి. మందమర్రి మండల రెవెన్యూ పరిధిలో లేమురు అతిపెద్ద శివారు గా ఉంది. కావున వెంకటాపూర్ గ్రామపంచాయతీ నుండి లేమూరు, గుడిపల్లి ని వేరుచేసి నూతనంగా లేమూరు గుడిపల్లి గ్రామపంచాయతీ ఏర్పాటు చేయాలని ఈ గ్రామాల ప్రజలు కోరుకుంటున్నారు.




# 'రామగుండం'లో డివిజన్ల పునర్విభజన

కోల్‌సిటీ, జనవరి 20

: రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లో మూడు గ్రామాల విలీనానికి జిల్లా యంత్రాంగం ప్రతిపాదనలు చేసింది. పాలకుర్తి మండలం ఎల్కలపల్లి గేట్ గ్రామ పంచాయతీ, అంతర్గాం మండలం కుందనపల్లిలోని అక్బర్‌నగర్ ఏరియా, రామగిరి మండలం వెంకట్రావ్‌పల్లి గ్రామ పంచాయతీలను రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనం చేయనున్నారు. ఈ మూడు ప్రాంతాలు భౌగోళికంగా నగరంలోనే ఉంటాయి. కుందనపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని అక్బర్‌నగర్‌కు రెండు వైపులా కార్పొ రేషన్ ప్రాంతాలే ఉంటాయి. ముందు రైల్వే కాలనీ, పక్కన రామగుండం స్టేషన్ ఏరియాలు ఉంటాయు. అలాగే రామగిరి మండలం వెంకట్రావ్‌పల్లి య్యైంటింక్లయిన్‌కాలనీ పట్టణంలోనే ఉంటుంది. పోలీస్ స్టేషన్‌తో పాటు సమీప క్వార్టర్లన్నీ వెంకట్రావ్‌పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోనే ఉంటాయి. అలాగే ఎల్కలపల్లి గేట్ ఎదురు ప్రాంతమంతా మున్సిపల్ కార్పొ రేషన్‌లోనే ఉంటుంది. ఈ గ్రామపంచాయతీ పరిధి లో గ్రామీణ వాతా వరణం లేదు. దీంతో ఈ మూడు ప్రాంతాలను మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేసేందుకు జిల్లా యంత్రాంగం ద్వారా మున్సిపల్ డైరెక్టర్ కార్యాలయానికి ప్రతిపాదనలు వెళ్లాయి. మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్ పరిసర గ్రామాలను కార్పొరేష న్‌లో విలీనం చేయాలని ప్రభుత్వం నుంచి ప్రతిపాదనలు వచ్చాయి.

గతంలో ఐదు గ్రామాలు కార్పొరేషన్‌లో విలీన ప్రతిపాదనలు జరుగ గా మళ్లీ ఉపసంహరించుకున్నారు. అనంతరం పరిణామాల్లో ఆయా గ్రామాలకు ఎన్నికలు కూడా జరుగలేదు. ఐదేళ్లుగా పాలకవర్గాలు లేకుండా ప్రత్యేకాధికారుల పాలనలోనే కొనసాగాయి. ఈసారి కేవలం కార్పొరేషన్ పరిధిలో పక్కనే ఉన్న మూడు ప్రాంతాలను మాత్రమే కార్పొరేషన్‌లో విలీన ప్రతిపాదన చేశారు. రామగుండం పక్కనే ఉన్న పెద్దంపేట గ్రామపంచాయతీ పరిధిలోని సుభాష్‌నగర్‌ను కూడా విలీ నం చేసేందుకు జిల్లా యంత్రాంగం యోచిస్తున్నట్టు తెలుస్తోంది. లింగాపూర్, రాయదండి గ్రామాలకు సంబంధించి గతంలో ప్రతిపాద నలు ఉన్నా ప్రస్తుతానికి వాటిని పక్కన పెట్టారు.

పునర్విభజన అనివార్యం..

1982 జనవరి 1వ తేదిన రామగుండం నోటిఫైడ్ ఏరియాగా ప్రభు త్వం ఏర్పాటు చేసిన ప్రాంతమే ప్రస్తుతం మున్సిపల్ కార్పొరేషన్‌గా ఉంది. ఇందులో ఎక్కడా కూడా విలీనాలు జరుగలేదు. 139చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం గల కార్పొరేషన్‌లో 2011 జనాభా లెక్కల ప్రకారం 2,29,644జనాభా ఉంది. ప్రస్తుతం జనాభా 2.7లక్షలుగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. కార్పొరేషన్‌లో 63వేల నివాసాలు ఉండగా 50 డివిజన్లు ఉన్నాయి. గత ఎన్నికల సందర్భంగా డివిజన్ల పునర్విభజన జరిగినా భౌగిళిక పరిస్థితుల కారణంగా హేతుబద్దత కొరవడింది. కొన్ని డివిజన్లలో 7నుంచి 8వేల ఓట్లు ఉండగా, కొన్ని డివిజన్లలో 3వేల ఓట్లు మాత్రమే ఉన్నాయి. కార్పొరేషన్‌లో పది డివిజన్లు పెంచాలని శాసన సభ్యుడు రాజ్‌ఠాకూర్ ప్రభుత్వానికి ప్రతిపాదన చేశారు. కార్పొరేషన్‌లో ప్రస్తుత ప్రాంతంతో పాటు ఎల్కలపల్లి గేట్, కుందన పల్లి అక్బర్‌నగర్, వెంకట్రావ్‌పల్లి గ్రామాలు విలీనమవుతుండడంతో వైశాల్యం, జనాభా పెరుగనున్నది.

# డీసీసీబీ మహాజన సభ లో పాల్గొన్న టీజీ క్యాబ్ ఛైర్మన్ రవీందర్ రావు.



హనుమకొండ ప్రతినిధి(భారత శక్తి)జనవరి20:వరంగల్ జిల్లా సహకార ఆంధ్ర బ్యాంకు ప్రధాన కార్యాలయంలోసోమవారం తెలంగాణ రాష్ట్ర కోఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ ఛైర్మన్ రవీంద్రరావు అధ్యక్షతన మహాజన సభ నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

బ్యాంకు పరిపాలన నివేదిక, ఆర్థిక సంవత్సరము 2024-25 నకు జారీ చేయబడిన ఆడిట్ సర్టిఫికెట్, బ్యాంకు యొక్క జమ, ఖర్చు, లాభనష్టాలు మరియు ఆస్తులు అప్పుల మహాజన సభ ముందు ప్రవేశపెట్టడం జరిగిందనీ ఈ బ్యాంకు తన 32 శాఖల ద్వారా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘముల,చేనేత సహకార సంఘల, ఇతర సహకార సంఘాలలోని సభ్యులకు బ్యాంకు ఖాతాదారులకు ఉచితమైన బ్యాంకులు సేవలు అందిస్తున్నామని,కేవలం వ్యవసాయ రుణములె కాక ఇతర వాణిజ్య బ్యాంకులకు దీటుగా అన్ని రకంగా రుణ సేవలు అందిస్తున్నామనీ, డిపాజిట్ల మీద ఇతర బ్యాంకుల కన్నా అత్యధిక వడ్డీలు చెల్లిస్తున్నామని తెలియజేశారు..

లిఅందరి సహకారంతో ఈ బ్యాంక్ టర్నోవర్ 893 కోట్ల నుండి 2000 కోట్ల టర్నోవర్ మైలురాయి దాటిందని తెలుపుటకు సంతోషంగా ఉందని ,ఈ సందర్భంగా మాకు సహాయ సహకారాలు అందజేసిన ప్రతి ఒక్కరికీ మన బ్యాంక్ తరపున కృతజ్ఞతలు, అభినందనలు తెలుపుతున్నాను అన్నారు.

ఈ సమావేశంలో సీఈఓ వజీర్ సుల్తాన్,బ్యాంక్ వైస్ ఛైర్మన్ కుందూరు వెంకటేశ్వర్ రెడ్డి , డైరెక్టర్లు సంపెల్లి నర్సింగరావు , కంది శ్రీనివాస్ రెడ్డి , కేసిరెడ్డి ఉపేందర్ రెడ్డి , కక్కిరాల హరిప్రసాద్ , చెట్టుపల్లి మురళీధర్ , గుండ్రెడ్డి రాజేశ్వర్ రెడ్డి , దొంగల రమేష్ , నాయిని రంజిత్ , మాడుగుల రమేష్ , ఎర్రబెల్లి గోపాలరావు , పోలిపాక శ్రీనివాస్ , కే నరేందర్ , ఎలుగం రవి రాజా , సంజీవరెడ్డి ,డీజీఎం అశోక్ ,నాబార్డ్ డీడీ ఏం చంద్ర శేఖర్, మార్క్ ఫెడ్ ఛైర్మన్ రంగా రావు,డిసిఓలు కోదండరాం, వెంకటేశ్వర రావు,రాజేందర్ రెడ్డి, వాల్య నాయక్ , సర్దార్ సింగ్,నాగమణి,అగ్రికల్చర్ జేడి విజ్ఞాన్, విజయ్ భాస్కర్,సురేష్ కుమార్, ఫిషరీస్ ఎడిలు హరీష్,రాజు డీజీఎం అశోక్ ,నాబార్డ్ చంద్ర శేఖర్, ఏజిఏంలు,కృష్ణ మోహన్,మధు, రాజు,గంప స్రవంతి ,గొట్టం స్రవంతి ఉమ్మడి జిల్లా పాక్స్ ఛైర్మన్లు,ఉద్యోగస్తుల పాల్గొన్నారు.

# ఎర్రుపాలెం మండల అభివృద్ధికి పటిష్ట చర్యలు

**-ఎర్రుపాలెం మండల కేంద్రంలో మరో 50 పడకల ఆసుపత్రి**

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క**




ఖమ్మం ప్రతినిది (భారత శక్తి ), జనవరి 20:ఎర్రుపాలెం మండల అభివృద్ధికి పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు.ఆదివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎర్రుపాలెం మండలంలో పర్యటించి పలు సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంల ప్రారంభోత్సవాలు చేసారు.ఎర్రుపాలెం మండలం నరసింహాపురంలో 7 లక్షలతో అంతర్గత సిమెంట్ రోడ్ల నిర్మాణానికి, బుచ్చిరెడ్డిపాలెం లో 12 లక్షలతో, బనిగండ్లపాడులో 19.25 లక్షలతో చేపట్టిన అంతర్గత సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసి, బనిగండ్లపాడులో కోటి 56 లక్షలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా లిఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ,లి బనిగండ్లపాడు ఆసుపత్రి భవనం నిర్మించుకున్నామని, నేడు ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. మండలంలో బనిగండ్లపాడును ముఖ్య కూడలిగా మారుస్తున్నామని, కట్టలేరుపై బ్రిడ్జి, మధిర నుంచి డైరెక్ట్ లింక్ రోడ్డు ఏర్పాటు, మైలవరం రహదారి, ఎర్రుపాలెం రోడ్డు విస్తరణ వంటి కార్యక్రమాల ద్వారా బనిగండ్లపాడు అభివృద్ధి చెందుతుందని అన్నారు. బనిగండ్లపాడు ఆసుపత్రిలో ఇంకనూ ఏమేం కావాలో ప్రణాళిక తయారు చేసే సమర్పించాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డిప్యూటీ సీఎం ఆదేశించారు.

ఆసుపత్రి పక్కన ఉన్న జూనియర్ కళాశాల భవనం శిథిలావస్థకు చేరుకుందని, నిధులు మంజూరు చేసి పూర్వ వైభవం తీసుకు వస్తామని, ప్రతిపాదనలు సమర్పించాలని అన్నారు. ఎర్రుపాలెం మండల కేంద్రంలో మరో 50 పడకల ఆసుపత్రి ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. 2 ఆసుపత్రులు మండల ప్రజలకు సేవలు అందిస్తాయని డిప్యూటీ సీఎం అన్నారు. విద్యా పరంగా మండల అభివృద్ధికి అవసరమైన కార్యాచరణ పకడ్బందీగా అమలు చేస్తామని అన్నారు.ఎర్రుపాలెం మండలంలో ఉన్న ఆహ్లాదకరమైన పరిస్థితులు వాతావరణాన్ని ఆస్తి లాగా వాడుకొని పర్యాటకంగా ఈ ప్రాంత అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేశామని, జమలాపురం వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద ఏకో పార్క్, ఇనిద్రమ్మ చెరువు, పేట చెరువు వద్ద పర్యాటక ప్రాజెక్టులుగా రాబోతున్నాయని అన్నారు. పర్యాటకంగా ఎర్రుపాలెం మండలం అభివృద్ధి చేయడం ద్వారా ప్రపంచ వ్యాప్తంగా వివిధ పర్యాటకులు ఇక్కడికి వచ్చి సమయం గడుపుతారని, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కలుగుతాయని అన్నారు. జనవరి 26 నుంచి వ్యవసాయ యోగ్యమైన భూములకు ఎటువంటి షరతులు లేకుండా ఎకరాకు 12 వేలు చొప్పున రైతు భరోసా సహాయం అందిస్తామని, గ్రామసభలు నిర్వహించి ప్రజల సమక్షంలోనే అర్హుల ఎంపిక జరుగుతుందని, ఎవరైనా అర్హుల పేర్లు రాకపోతే గ్రామ సభలో చెబితే అక్కడే లబ్ధిదారుల జాబితాలో పేర్లు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందుతుందని, గ్రామాలలో మాత్రమే అర్హుల జాబితా తయారవుతుందని, ప్రజలకు ఎటువంటి అపోహలు ఉండాల్సిన అవసరం లేదని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి నిష్పక్షపాతంగా అర్హులను ఎంపిక చేసి పథకం అమలు చేస్తామని అన్నారు. ప్రజాపాలన లో ప్రజా ప్రభుత్వం ప్రజల సమక్షంలోనే నిర్ణయాలు వుంటాయని డిప్యూటీ సీఎం తెలిపారు.

అనంతరం 48 లక్షలతో నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, పెదగోపవరం గోదామును ఉప ముఖ్యమంత్రి ప్రారంభించారు. తక్కెళ్ళపాడు గ్రామంలో 13.50 లక్షలతో, సఖినవీడు గ్రామంలో 9.20 లక్షలతో చేపట్టిన అంతర్గత సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసిబి ఛైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, డిపిఓ ఆశాలత, పీఆర్ ఇఇ వెంకటరెడ్డి, ఎర్రుపాలెం తహసీల్దార్ ఉషా శారద, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హుల జాబితా రూపొందించాలి: కలెక్టర్

ఆసిఫాబాద్‌రూరల్, జనవరి 20 ప్రభుత్వసంక్షేమ పథకాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డులు, ఇతర పథకాలపై క్షేత్రస్థాయిలో సమగ్రపరిశీలన జరిపి గ్రామ సభల ద్వారా అర్హులైన లబ్ధిదారుల జాబి తాను రూపొందించాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం



జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్‌లు దీపక్ తివారి,దేవిడ్‌తో కలిసి ప్రత్యేకాధికారులు, తహసీల్దార్‌లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, ఏవోలు, కార్యదర్శులు, జిల్లా అధికారులతో ప్రభుత్వసంక్షేమ పథకాల అమలుపై సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాసంక్షేమ పథకాల అమలు ద్వారా జిల్లాలోని అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి పథ కాల ఫలాలు అందేలా అధికారులు కృషి చేయాలని తెలి పారు. ప్రభుత్వం ఈనెల 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా అమలు చేస్తున్న పథకాలలో అర్హులైన లబ్ధిదారుల జాబితాను రూపొందించడంలో అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఇందరిమ్మ ఆత్మీయ భసోరా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేష న్‌కార్డుల కొరకు వచ్చిన దరఖాస్తుదారులలో అర్హులైన వారిని ఎంపిక చేసేందుకు ఈ నెల16నుంచి 19వతేదీ వరకు క్షేత్రస్థాయిలో పరిశీలనజరిపి జాబితాను రూపొందించాలని తెలిపారు. ఈనెల21, 22తేదీల్లో గ్రామసభలో జాబితా ఆమోదం ద్వారా అర్హుల జాబితాను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అందించాలన్నారు. రేషన్ కార్డుల కోసం వచ్చన దరఖాస్తుల పూర్తి వివరాలను నమోదు చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న వారి వార్షిక ఆదాయం రూ.1.50లక్షలు, పట్టణ ప్రాంతాల్లో ఉన్న వారికి రూ.2లక్షలు మించి ఉండకూడదన్నారు. రేషన్ కార్డులకోసం పేర్ల తొలగింపులు, చేర్పులు, నూతన కార్డు ల కోసం అర్హతగలవారి జాబితాను రూపొందించా లన్నారు. వారి ఆదాయ వివరాలు నమోదు చేయాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లసర్వేప్రక్రియ జిల్లాలో 97శాతం పూర్తి అయిందని, మిగితా వారి వివరాలను నమోదు చేయాలని తెలిపారు. అర్హులైన వారిజాబితా రూపొందిం చి మరోసారి క్షేత్రస్థాయిలో వెల్లి పరిశీలించాలన్నారు.

# శంకుస్థాపనల నిధులెక్కడివి

## ఐదేండ్లు పనులు పూర్తి చేయలేని మేయర్

### సిపిఎం నగర శాఖ ఆరోపణ



కరీంనగర్, జనవరి 20(భారత శక్తి):కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో పలు అభివృద్ధి పనులకు ఎన్నికోట్ల పనులకు శంకుస్థాపనలు చేశారని, పెండింగ్లో ఎన్నికోట్ల పనులు ఉన్నాయని, పూర్తిచేసిన పనుల నిధులు ఎక్కడివని వివరాలను మేయర్ సునీల్ రావు ప్రజలకు చెప్పాలని సిపిఐ నగర కార్యదర్శికసిరెడ్డి సురేందర్ రెడ్డి, సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజు లు డిమాండ్ చేశారు. పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కరీంనగర్ నగరపాలక సంస్థ పాలకవర్గం సమయం వారం రోజులు మాత్రమే ఉందనే ఉద్దేశంతో మేయర్ సునీల్ రావు ఆగమేఘాల మీద పలు డివిజన్లలో విచ్చలవిడిగా శంకుస్థాపనలు చేస్తున్నారని వీటికి ఎక్కడి నుంచి నిధులు తెచ్చి పెడతారని ప్రజలను స్పష్టం చేయాలన్నారు. ఓట్ల కోసం తమ వైపు తిప్పించుకోవడానికి తప్ప ఈ పనులన్నీ నత్త నడక సాగుతాయని విమర్శించారు.గత రెండు సంవత్సరాల క్రితమే శంకుస్థాపనలై చాలా వీధుల్లో రోడ్లు, డ్రైనేజీలు మధ్యలోనే నిలిచిపోయాయని వాటిని చేపించే శక్తి లేని పాలకవర్గ సభ్యులు ఇప్పుడు శంకుస్థాపనలు చేయడం సిగ్గుచేటని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. నగరంలోని 60 డివిజన్లో చాలా మట్టుకు శాసనసభ ఎన్నికల ముందు కొబ్బరికాయలు కొట్టి పెండింగ్లో పెట్టివాటిని వదిలేసారని ఏ ఒక్క పని కూడా ముందుకు సాగలేదని చాలా రోడ్లు తవ్వి వదిలి వేయడం వల్ల ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారని వాటిని చేపించడం చేతగాని నాయకులు మళ్లీ చెప్పుకోవడానికి తప్ప ప్రజలకు ఉపయోగపడేది ఏమి లేదని వారు అన్నారు. గత సంవత్సర కాలంకు పైగా చాలా పనులు మధ్యలోనే నత్తనడకన సాగి ఆగిపోయాయని పదవీకాలం పూర్తవు తుందనే ఆతృతతో త్వర త్వరగా అన్ని డివిజన్లో తిరుగుతూ శంకుస్థాపన చేయడం విచిత్రంగా ఉందన్నారు. శంకుస్థాపనలు అన్ని మున్సిపల్ పాలకవర్గం అనుమతి పొందినవా లేవాఅనే అనుమానాలు ప్రజలకు ఉన్నాయని వాటిని బహిర్గత పరచాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ నేతలు ప్రజల ముందుకు ఓట్ల కోసం ఈ శంకుస్థాపనలు చేస్తున్నారే తప్ప ఏ పని ముందుకు జరిగే అవకాశం లేదని పేర్కొన్నారు.మేయర్ కి పలుమార్లు పలు సమస్యలపై విన్నవించిన గత రెండు సంవత్సరాల నుంచి ఏ ఒక్క పనిని కూడా చెయ్యలేదని అలాంటిది ఇప్పుడెలా అసాధ్యమైద్దని వారు అన్నారు.మేయరే కొంతకాలం నుండి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నగరానికి నిధులు ఇవ్వడం లేదని ప్రెస్ మీట్ లు పెట్టి చెప్పిన సందర్భాలు ఉన్నాయని మరి ఇప్పుడు వీటికి నిధులు ఎక్కడి నుంచి వచ్చాయో ప్రజలకు చెప్పాలన్నారు. మేయర్ కు చిత్తశుద్ధి ఉంటే తనహాయంలో చేసిన పనులపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# పారిశుద్ధ్య కార్మికులతో కలిసి గ్రీన్ వాక్ చేసిన సీఎం చంద్రబాబు

## మైదుకూరులో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ప్రారంభించిన సీఎం

### రాయల సెంటర్ నుంచి జడ్పీ హైస్కూల్ వరకు గ్రీన్ వాక్




తిరుపతి జిల్లా ప్రతినిధి/ కడప, జనవరి 20, (భారత శక్తి) : వైఎస్సార్ జిల్లా మైదుకూరులో 'స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన పారిశుద్ధ్య కార్మికులతో కలిసి గ్రీన్ వాక్ చేశారు. మైదుకూరులో రాయల సెంటర్ నుంచి జడ్పీ హైస్కూల్ వరకు గ్రీన్ వాక్ చేశారు. జడ్పీ హైస్కూల్లో సీవరేజి ట్రీట్ మెంట్ పథకానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేదరికం లేని సమాజం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం అని స్పష్టం చేశారు. అనంతపురం జిల్లా ఎడారిగా మారకుండా నాడు ఎన్టీఆర్ కాపాడారని తెలిపారు. తెలుగు గంగ, హంద్రీనీవా, గాలేరు-నగరితో రాయలసీమ రతనాల సీమ కావాలని పునాది వేశారని వివరించారు. రాయలసీమలో సూక్ష్మ నీటిపారుదల వ్యవస్థ కోసం 90 శాతం రాయితీ ఇచ్చామని చంద్రబాబు గుర్తుచేశారు. కానీ, వైసీపీ ప్రభుత్వంలో ఆ సబ్సిడీని ఎత్తివేశారని విమర్శించారు. ఇప్పుడు మళ్లీ కూటమి ప్రభుత్వంలో తాము మైక్రో ఇరిగేషన్ కు 90 శాతం సబ్సిడీ ఇస్తున్నామని చెప్పారు. కడపలో ఒకప్పుడు ముఠా కక్షలు ఉండేవని, ముఠాలను పూర్తిగా అణచివేసిన పార్టీ టీడీపీ అని అన్నారు. పోలవరం ప్రాజెక్టు రాష్ట్రానికి జీవనాడి వంటిదని తెలిపారు. పోలవరం దిగువన వేల టీఎంసీల నీరు సముద్రంలోకి పోతోందని పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టుకు ఇంకా రూ.85 వేల కోట్లు కావాలని, పోలవరం పూర్తి చేయడమే తన కల అని వెల్లడించారు. పోలవరం నుంచి 300 టీఎంసీల నీరు వస్తే... రాయలసీమ నుంచి రతనాల సీమగా మారుతుందని వివరించారు. తాను రాయలసీమలోనే పుట్టానని, రాయలసీమ రుణం తీర్చుకుంటానని చంద్రబాబు ఉద్ఘాటించారు. రాయలసీమను సస్యశ్యామలం చేసేందుకు, బనకచర్లకు నీళ్లు తీసుకురావడమే తన జీవితాశయం అని స్పష్టం చేశారు. రాజోలిబండ ప్రాజెక్టును కూడా అభివృద్ధి చేస్తామని, 90 వేల ఎకరాలకు నీరు అందిస్తామని చెప్పారు. ఒకప్పుడు ఐటీ అంటే హేళన చేశారని, కానీ ఇప్పుడు తాము వాట్సాప్ గవర్నెన్స్ ను కూడా తీసుకువస్తున్నామని అన్నారు. ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్)ని ఉపయోగించుకుని ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామని తెలిపారు. కూటమిని నమ్మి ప్రజలు ఓట్లేశారని, రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతోందని వ్యాఖ్యానించారు. రైల్వే ప్రాజెక్టులను పూర్తి చేసే బాధ్యత తీసుకున్నామని, రాష్ట్రంలో రోడ్లను బాగుచేస్తున్నామని చెప్పారు. తెలుగుదేశం పార్టీ పరంగా ఒక కోటి సభ్యత్వాలతో చరిత్ర సృష్టించామని చంద్రబాబు సగర్వంగా చెప్పారు. కార్యకర్తలకు అన్ని విధాలా అండగా ఉంటున్నామని, సభ్యత్వం తీసుకున్న వాళ్లు మరణిస్తే రూ.5 లక్షల బీమా సౌకర్యం కల్పిస్తున్నామని వివరించారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి



భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, జనవరి 20: నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలంలోని చించోలి (బి) గ్రామానికి చెందిన భాస్కర్ రెడ్డి అనసూయ దంపతులు ఇటీవల మరణించిన విషయాన్ని తెలుసుకొని బాధిత కుటుంబాన్ని ఈరోజు మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి పరామర్శించారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. వీరి వెంట జడ్పీటిసి ఫోరం జిల్లా మాజీ అధ్యక్షులు పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి, జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు నల్ల వెంకటరామ్ రెడ్డి, అడెల్లి టెంపుల్ మాజీ చైర్మన్ ఐటి చందు, బన్సపెల్లి పిఎసిఎస్ చైర్మన్ రమణారెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మాజీ ఉపాధ్యక్షులు భూమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ హమ్మద్ ముక్తేర్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు షేక్ శఫిక్, ఆలూర్ చించోలి గ్రామ మాజీ మాజీ సర్పంచులు సాయి కృష్ణ చాట చంద్రశేఖర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాశీనాథ్, వంజరి కిషన్ తదితరులు ఉన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి:మున్సిపల్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే ఏసు రత్నం



ఖమ్మం ప్రతినిధి (భారత శక్తి ), జనవరి 20:ఖమ్మం జిల్లా మధిర మున్సిపల్ పరిధిలో తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్టర్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో కార్మికుల సమావేశం నిర్వహించడం జరిగింది. సమావేశానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే ఏసు రత్నం రాష్ట్ర సహాయ కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరైనారు ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె యేసు రత్నం కార్మికుల ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికులందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అన్నారు. మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలి కార్మికులను పర్మినెంట్ చేసే అంతవరకు కనీస వేతనాలు 26 వేల రూపాయలు అమలు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వమే నేరుగా మున్సిపల్ కార్మికులకు ప్రతి నెల ఒకటో తారీకు నాడు ట్రెజరీ ద్వారా వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగింది. పెండింగ్ లోఉన్న పీ ఎఫ్,ఈ ఎస్ ఐ బకాయిలను వెంటనే చెల్లించాలని,కార్మికులపై పని భారాన్ని తగ్గించాలి బస్తీలు రోజు రోజుకు పెరుగుతున్నాయి కాలనీలకు అనుగుణంగా కార్మికులను కూడా పెంచాలని అన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు 60 సంవత్సరాలు నిండిన ప్రతి కార్మికునికి ఐదు లక్షల రూపాయల రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలి ఇంట్లో వారికి ఒకరికి ఉద్యోగం అవకాశం కల్పించాలన్నారు. ప్రతిరోజు కార్మికులకు ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విధులు నిర్వహించే విధంగా అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. మున్సిపల్ కార్మికులకు ఇచ్చినట్లుగానే డైలీ వేజెస్ గా విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు కూడా జీవో నెంబర్ 60 ప్రకారం కనీస వేతనాలు అమలు చేయాలి కార్మికులకు కనీస వేతనాలు పెంచకుంటే ఫిబ్రవరి నెలలో పోరాటాలు ఉధృతం చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు, జిల్లా అధ్యక్షులు గాదే లక్ష్మీనారాయణ , సీపీఐ మధిర పట్టణ కార్యదర్శి బెజవాడ రవి , ఏఐటీయూసీ మధిర డివిజన్ అధ్యక్షులు చెరుకూరి వెంకటేశ్వరరావు , ఏఐటీయూసీ నాయకులు యెంగల ఆనందరావు ,మున్సిపల్ యూనియన్ నాయకులు నగేంద్రం ,నరేష్ ,కుమార్ ,మార్థమ్మ ,బుజ్జి ,శ్రీకాంత్ ,కుమారి , తదితరులు పాల్గొన్నారు.

# -మణుగూరు నూతన ప్రెస్ క్లబ్ ఏకగ్రీవంగా ఎన్నిక

## -అధ్యక్షులుగా పిండిగా వెంకట్, కార్యదర్శిగా మారుతి శ్రీనివాస్



మణుగూరు, జనవరి 20 (భారతశక్తి): మణుగూరు ప్రింట్ మీడియా నూతన ప్రెస్ క్లబ్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. సోమవారం పట్టణంలోని మౌనిక రెస్టారెంట్ వేదికగా సీనియర్ జర్నలిస్ట్ పూజారి చందు ఆధ్వర్యంలో ప్రింట్ మీడియా సమావేశం నిర్వహించి ఏకగ్రీవ తీర్మానంగా ప్రకటన చేశారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా పిండిగా వెంకట్, కార్యదర్శిగా మారుతి శ్రీనివాస్ యాదవ్, కోశాధికారిగా సాబీర్ పాషా లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు కలిసి మిగతా కమిటీలను ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా ఈరెల్ళి కిషోర్, దామళ్ల వెంకన్న, చీఫ్ అడ్వైజర్లుగా పూజారి చందు, మాచర్ల శ్రీనివాస్, వంగూరి నాగేశ్వరరావు, క్రమశిక్షణ కమిటీ చైర్మన్లుగా బిల్లా సీతారామయ్య, మల్లిడి భాస్కర్, ఉపాధ్యక్షులుగా నాదెళ్ల సతీష్, డి. వెంకట్, ఆర్గనైజింగ్ సెక్రెటరీలుగా స్టాలిన్, మిట్టపల్లి శ్యామ్, కనుకు రమేష్, సహాయ కార్యదర్శులుగా కంపాటి రాజేంద్రప్రసాద్, భోగా ఓదెలు, స్పోర్ట్స్ విభాగంకు నక్క సురేష్, పొడుతూరి ప్రసాద్, కలవల వెంకట్, కల్చరల్ విభాగంకు ఉల్లి రామారావు, పులిపాటి పాపారావులను కమిటిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ కరోనా సమయంలో ఏర్పడిన ప్రెస్ క్లబ్ తర్వాత మనస్పర్థలతో చిన్నాభిన్నమై అస్తవ్యస్తంగా తయారైందని గుర్తు చేశారు. ప్రస్తుతం ప్రింట్ మీడియా అందరూ ఒకతాటి పైకొచ్చి 50 మందితో నూతన క్లబ్ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉ ందన్నారు. ప్రభుత్వం నుండి జర్నలిస్టులకు వచ్చే సంక్షేమ ఫలాలు అందరికి అందే విధంగా కృషి చేస్తామని వారు అన్నారు. గత రెండు సంవత్సరాలుగా ప్రెస్ క్లబ్ లేకపోవడంతో జర్నలిస్టులు అనేక ఇబ్బందులకు గురయ్యారని తెలియజేశారు. యూనియన్లకు అతీతంగా జర్నలిస్టుల సంక్షేమం కోసం పనిచేయుటకు కట్టుబడి ఉన్నామని వారు పేర్కొన్నారు.

లినూతన ప్రెస్ క్లబ్ కమిటీని సన్మానించిన ఎమ్మెల్యే పాయంలి

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం (ప్రజా భవన్)లో నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పిండిగా వెంకట్, కార్యదర్శి మారుతి శ్రీనివాస్, కోశాధికారి సాబీర్ పాషాలకు పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పూల బుక్కె అందించి శాలువాతో సత్కరించారు. నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ కమిటికీ కాంగ్రెస్ పార్టీ మండల,పట్టణ అధ్యక్షులు,రాజకీయ పార్టీల నేతలు, పట్టణ ప్రముఖులు, వ్యాపారస్తులు, వివిధ స్వచ్ఛంద సంస్థలు, ప్రజా సంఘాలు, కుల సంఘాలు శుభాకాంక్షలు తెలిపారు.

# జాతీయ రోడ్డు భద్రతా అవగాహన సదస్సు

## వాహన దారులతో రహదారి భద్రతా ప్రతిజ్ఞ చేయించిన ఆర్టీఏ సభ్యులు పడాల




కరీంనగర్, జనవరి 20(భారత శక్తి):జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం పురస్కరించుకొని రోడ్డు భద్రత అవగాహన సదస్సు నిర్వహించారు. సోమవారం తిమ్మాపూర్ మండలంలోని కరీంనగర్ జిల్లా ఆర్టీఏ ఆడిటోరియంలో రోడ్డు భద్రతాపై అవగాహన సదస్సుకు తెలంగాణ రాష్ట్ర రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ సభ్యులు పడాల రాహుల్ పాల్గొన్నారు.

ఈ సందర్బంగా ఆర్టీఏ నియమ నిబంధనలు పాటిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని వాహనదారులను కోరుతూ వారితో రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు.

ఈ సంధర్భంగా పడాల రాహుల్ గారు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం జనవరి మాసంలో దేశ వ్యాప్తంగా అవగాహన సదస్సులు ఎర్పాటు చేయడం సంతోషకరం అన్నారు. వాహన దారులకు అవగాహన సదస్సు డీ టి ఓ.శ్రీకాంత్ చక్రవర్తి ఆధ్వర్యంలో నిర్వహించడం అభినందనీయమన్నారు.

ప్రమాదాలను నియంత్రించే చర్యలు చేపట్టగలుతారాని, ప్రమాదాల నివారణకు బాధ్యత వాహన దారుల పైనే ఉంటుంది అన్నారు.ఆర్టీఏ నియమ నిబంధనలు పాటిస్తూ బాధ్యతాయుతంగా వ్యవరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏం వి ఐ రవి కుమార్ , ఏ ఏం ఐ హరిత, ఆర్ టి వో అధికారులు, వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

# కోన కార్పస్ విషపు మొక్కల పై ప్రజల్లో భయాన్ని పోగొట్టాలి:సంకె. రవి (సిపిఎం కార్యదర్శి)



మంచిర్యాల,జనవరి 20 (భారతశక్తి): మంచిర్యాల జిల్లా ప్రజల్లో కోన కార్పస్ మొక్కలపై ప్రజల్లో భయాన్ని పోగొట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సంఖ్య రవి ప్రజావాణిలో కలెక్టర్ కుమార్ దీపక్ కు వినతి పత్రం అందజేశారు.జిల్లాలో హరితహారం పేరుతో గత ప్రభుత్వం, అధికారులు విషం చిమ్ముతున్న కోనో కార్పస్ మొక్కలను,చెట్లను జిల్లా వ్యాప్తంగా నాటించడం,పెంచడం జరిగింది. డాక్టర్లు,పర్యావరణవేత్తలు ఈ మొక్కలతో మూగ జీవాలకు,ప్రజలకు తీవ్రమైన అనారోగ్య సమస్యలు వస్తాయని అదేవిధంగా భూగర్భ జలాలు మనుషులు వాడడానికి కూడా పనికిరాకుండా పోతాయని, పర్యావరణం దెబ్బతింటుందని చెబుతున్నారు.ఇంతటి ప్రమాదకరమైన వాటిని తొలగించవలసిన బాధ్యత ప్రభుత్వం, అధికారులపై ఉన్నది. కమిటీ మంచిర్యాల జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

కానీ జిల్లా కలెక్టర్ కొనో కార్పస్ మొక్కలు విషమయం కావని, కావాలని కొంతమంది ఎలాంటి ఆధారాలు లేకుండా మొక్కలను, చెట్లను తొలగించాలని చెప్పడం సరైనది కాదని విషపు మొక్కలేనాని నిర్ధారణ చేసిన ఆధారాలు చూపించాలని ఎదురు ప్రశ్నలు వేయడం జరిగింది. విషపు మొక్కలు కాకుంటే మంచి మొక్కలేనని ఎవ్వరు భయపడవద్దు జిల్లా కలెక్టర్ ప్రకటించి ప్రజల, పర్యావరణవేత్తల,డాక్టర్ల అనుమానాలను, భయాలను పోగొట్టాలని సిపిఎం కోరుతుంది.

# మరింత 'సహకార'ం..

ఆసిఫాబాద్‌రూరల్, జనవరి 20: గ్రామీణ ఆర్థికవ్యవస్థలో ప్రధానమైన వ్యవసాయరంగానికి వెన్ను దన్నుగా నిలిచే సహకార సంఘాలను మరింత బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా సహకార సంఘాల సేవలు విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు జిల్లా వ్యాప్తంగా నూతన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఏర్పాటు కోసం ప్రతిపాదనలు పంపించారు. ముందుగా ఆయా పీఏసీఎస్‌లు, ఎమ్మెల్యేల నుంచి ప్రతిపాదనలను జిల్లా సహకారశాఖ స్వీకరించింది. జిల్లాలో నూతనంగా మూడు సంఘాలను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు.

గ్రామాల్లో సేవలు విస్తరించేందుకు..

జిల్లా వ్యాప్తంగా ప్రస్తుతం 12 ప్రాథమికవ్యవసాయ సహకార సంఘాలు ఉన్నాయి. అందులో 23,788వేలు సభ్యులున్నారు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల విక్రయాలు, ప్రభుత్వ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోళ్లు, పంట రుణాల పంపిణీ, గిడ్డంగులు ఇలా పలు సేవలు రైతులకు అందిస్తున్నాయి. కొత్తగా మండలాలు ఏర్పడినప్పటికీ మండల కేంద్రాల్లో పీఏసీఎస్‌లు లేవు. ఈ క్రమంలో అన్ని మండల కేంద్రాల్లో అవసరం ఉన్న గ్రామాల్లో సహకార సంఘాలు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం దృష్టి సారించింది.

15కి చేరుకోనున్న సంఘాలు..

కొన్ని సంవత్సరాలుగా కొత్తగా సంఘాలు ఏర్పాటు చేయ లేదు. గతంలో నష్టాల్లో ఉన్న సంఘాలను మరో సంఘంలో విలీనం చేశారే తప్ప కొత్తవి ఏర్పాటు చేయలేదు. పలుపాత, కొత్త మండల కేంద్రాల్లో సైతం సంఘాలు ఏర్పాటు చేయలేదు. గత ప్రభుత్వం మండలానికి రెండు సంఘాలు ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు స్వీకరించింది. కానీ ఏర్పాటు చేయ లేదు. మళ్లీ ఇటీవల కొత్త,పాత మండల కేంద్రాల్లో సంఘాలను ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు స్వీకరించారు. కొత్తగా మూడు సంఘాలు ఏర్పాటు చేస్తే జిల్లాలో సహకార సంఘాలు 15కి చేరుకుంటాయి. దీంతో రైతులకు అందుబాటులో సేవలు ఉంటాయి.

## పవన్ చుట్టూ ఏం జరుగుతోంది...

విజయవాడ, జనవరి 20,

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ క్యాంప్ ఆఫీస్ దగ్గర డ్రోన్ సంచారం కలకలం రేపింది. క్యాంపు కార్యాలయంపై గుర్తు తెలియని వ్యక్తులు డ్రోన్ ఎగురవేశారు. మధ్యాహ్నం సమయంలో డ్రోన్ ఎగిరినట్లు గుర్తించారు. అప్రమత్తమైన క్యాంప్ ఆఫీస్ సిబ్బంది.. భద్రతా కారణాల దృష్ట్యా డీజీపీ కార్యాలయానికి సమాచారం అందించారు. గుంటూరు జిల్లా



కలెక్టర్, ఎస్పీలకు ఫిర్యాదు చేశారుమంగళగిరిలోని జనసేనాని పవన్ కల్యాణ్ క్యాంప్ ఆఫీస్ పైన, పార్టీ కార్యాలయంగా నిర్మాణంలో ఉన్న భవనంపైన కూడా ఒక గుర్తు తెలియని డ్రోన్ ఎగిరినట్లు కార్యాలయ సిబ్బంది గుర్తించారు. మధ్యాహ్నం 1.30 గంట నుంచి 1.50 నిమిషాల మధ్య ఈ డ్రోన్ పలుమార్లు ఎగిరినట్లుగా కార్యాలయ సిబ్బంది గుర్తించారు. ఆ వెంటనే సిబ్బంది అలర్ట్ అయ్యారు. దీని గురించి పవన్ కల్యాణ్ కు సమాచారం ఇచ్చారు. అలాగే డీజీపీకి, గుంటూరు కలెక్టర్ కు కూడా ఫిర్యాదు చేశారు. దాంతో పాటు గుంటూరు ఎస్పీకి కూడా ఫిర్యాదు చేశారుడిప్యూటీ సీఎంగా ఉన్న వ్యక్తి నివాసం ఉంటున్న క్యాంపు కార్యాలయం, అలాగే పార్టీ కార్యాలయానికి సంబంధించి అనుమతి లేకుండా గుర్తు తెలియని వ్యక్తులు డ్రోన్ ఎగురవేయడం అన్నది భద్రతా కారణాల దృష్ట్యా కాస్త ఇబ్బందికరమైనటువంటి పరిస్థితులు ఉంటాయి. కాబట్టి, వెంటనే డీజీపీకి ఫిర్యాదు చేశారుదీనిపై పోలీసులు విచారణ చేపట్టారు. ఈ డ్రోన్ ఎవరు ఎగురవేశారు? ఎందుకు ఎగురవేశారు? పొరపాటున వచ్చిందా? లేక ఇతర కారణాలు ఏవైనా ఉన్నాయా? ఇలా అన్ని కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.కొన్ని రోజుల క్రితం జనసేనాని క్యాంపు కార్యాలయానికి గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ చేసి అసభ్య పదజాలంతో దూషించడం తీవ్ర కలకలం రేపింది. అటు పవన్ కల్యాణ్ విజయనగరం పర్యటనలో నకిలీ పోలీస్ అధికారి హల్ చల్ చేయడం జరిగింది. ఈ ఘటనల నేపథ్యంలో దీనిపై పోలీసులు ఫోకస్ పెట్టాల్సిన అవసరం ఉందని జనసేన పార్టీ నేతలు చెబుతున్నారు. డ్రోన్ ఎగురవేసిన వారి వివరాలు వీలైనంత తొందరగా తెలుసుకుని, వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు

## కన్నడ బిగ్ బాస్ యాంకర్ గా హీరో సుధీప్

బెంగళూరు జనవరి 20,

ప్రముఖ సెలబ్రిటీ రియాల్టీ షో బిగ్బాస్ కన్నడకు హీరో సుదీప్ వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్నారు. దాదాపు 11 సీజన్ల నుంచి హోస్ట్గా వినోదాన్ని అందించిన ఆయన ఓ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇకపై తాను ఈ కార్యక్రమానికి హోస్ట్గా చేయనని వెల్లడించారు. రానున్న గ్రాండ్ ఫినాలే తర్వాత తాను ఈ కార్యక్రమంలో వ్యాఖ్యాతగా కనిపించనని పేర్కొంటూ తాజాగా ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. అంతర్గతంగా జరిగిన కొన్ని ఇబ్బందుల వల్లే తాను ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. బిగ్బాస్ కార్యక్రమం మొదలైన నాటినుంచి సుదీప్ మాత్రమే హోస్ట్గా చేస్తున్నారు. వీకెండ్ ఎపిసోడ్స్లో తన హోస్టింగ్తో ప్రేక్షకుల మన్ననలు సొంతం చేసుకున్నారు. ప్రస్తుతం ప్రసారం అవుతోన్న 11వ సీజన్ జనవరి 26తో ముగియనుంది.

## పుంజుకుంటున్న కళ్యాణ్ జ్యువెల్లర్స్ షేర్లు

హైదరాబాద్ జనవరి 20,

ఇటీవల కల్యాణ్ జ్యువెల్లర్స్ షేర్లు భారీ పతనానికి గురయ్యాయి. ఈ క్వార్టర్ రిజల్ట్స్ అద్భుతంగా వచ్చినప్పటికీ వరుసగా స్టాక్ ఫాల్ అవుతూ దాదాపు 40 శాతం పడిపోయింది. కల్యాణ్ జ్యువెల్లర్స్ షేర్లను పెంచేందుకు మోతీలాల్ ఓస్వాల్ కంపెనీ ఫండ్ మేనేజర్లు ఫ్రాడ్ చేశారనే ఆరోపణలు వచ్చాయి. డబ్బులు తీసుకుని కంపెనీ షేర్లను అమాంతం పెంచేశారని ఆరోపణలు ఉన్నాయి. దీంతో కంపెనీ షేర్లు దారుణంగా పడిపోయాయి. కంపెనీపై వస్తున్న ఆరోపణలపై యాజమాన్యం స్పందించింది. తమ కంపెనీ షేర్లను పెంచేందుకు ఎలాంటి అవకతవకలకు పాల్పడలేదని వివరణ ఇచ్చారు. అయినప్పటికీ షేర్ల పతనం ఆగలేదు. కేవలం రెండు వారాలలోనే రూ.27,400 కోట్ల మార్కెట్ క్యాపిటలైజేషన్ కోల్పోయింది. మోతీలాల్ ఓస్వాల్ ఈ ఆరోపణలపై స్పందించింది. తమ కంపెనీ ఫండ్ మేనేజర్లు ఎలాంటి తప్పు చేయలేదని తెలిపింది. కల్యాణ్ జ్యువెల్లర్స్ షేర్ పెంచేందుకు ఎలాంటి అవినీతి చేయలేదని వివరణ ఇచ్చింది. మోతీలాల్ ఓస్వాల్ ప్రకటన తర్వాత కల్యాణ్ జ్యువెల్లర్స్ షేర్లలో కదలిక వచ్చింది.

## సీనియర్ నటుడు విజయ్ రంగరాజు కన్నుమూత

చెన్నై జనవరి 20టాలీవుడ్ ఇండస్ట్రీలో విషాదం నెలకొంది. సీనియర్ నటుడు విజయ్ రంగరాజు సోమవారం కన్నుమూశారు. గుండెపోటుతో చెన్నైలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆయన మరణించినట్లు తెలుస్తోంది.

# ఆర్థికంగా ఆర్టీసీ నిలదొక్కే యత్నం

హైదరాబాద్, జనవరి20, తెలంగాణలో బస్సుల్లో ప్రయాణించేవారి సంఖ్య బాగా పెరిగింది. దీంతో బస్టాండ్లు రద్దీగా మారుతున్నాయి. అటు మౌలిక వసతుల కొరత వేధిస్తోంది. ఈ నేపథ్యంలో ఆర్టీసీ బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. బస్టాండ్లు, బస్ డిపోలను అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. అందుకోసం భారీగా నిధులు కేటాయించింది.రాష్ట్రంలో పలు కొత్త బస్ డిపోలు, బస్ స్టేషన్ల నిర్మాణం, బస్ స్టేషన్ల విస్తరణకు ఆర్టీసీ బోర్డు అనుమతి ఇచ్చింది. హైదరాబాద్ బస్ భవన్‌లో శనివారం ఆర్టీసీ బోర్డు సమావేశమైంది. కొత్త డిపోలు, బస్ స్టేషన్‌లకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకుంది. రద్దీకి అనుగుణంగా బస్టాండ్లను అభివృద్ధి చేయాలని నిర్ణయించింది.

1.పెద్దపల్లి జిల్లా, పెద్దపల్లిలో కొత్త బస్ డిపో నిర్మాణం కోసం రూ.11.70 కోట్లు కేటాయిస్తూ బోర్డు అనుమతులు ఇచ్చింది.

2.ములుగు జిల్లా ఏటూరునాగారంలో కొత్త బస్ డిపో నిర్మాణం కోసం రూ.6.28 కోట్లు కేటాయిస్తూ అనుమతులు వచ్చాయి.

3.ములుగు జిల్లా ములుగులో కొత్త బస్ స్టేషన్ నిర్మాణం కోసం రూ. 5.11 కోట్లు కేటాయిస్తూ బోర్డు అనుమతులు ఇచ్చింది.

4.సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో కొత్త బస్ స్టేషన్ కోసం రూ. 3.75 కోట్లు కేటాయిస్తూ.. ఆర్టీసీ బోర్డు నిర్ణయం తీసుకుంది.

5.ఖమ్మం జిల్లా మధిరలో ఆధునిక బస్ స్టేషన్ నిర్మాణం కోసం.. రూ.10.00 కోట్లు కేటాయించారు.

6. ములుగు జిల్లా మంగపేటలో కొత్త బస్ స్టేషన్ నిర్మాణానికి రూ. 51.00 లక్షలు కేటాయిస్తూ బోర్డు నిర్ణయం తీసుకుంది.

7.పెద్దపల్లి జిల్లా మంథని బస్ స్టేషన్ విస్తరణ కోసం రూ.95.00 లక్షలు కేటాయిస్తూ.. అనుమతులు వచ్చాయి.




8. సూర్యాపేట జిల్లా కోదాడ వద్ద ఆధునిక బస్ స్టేషన్ నిర్మాణం కోసం.. రూ. 17.95 కోట్లు కేటాయిస్తూ బోర్డు నిర్ణయం తీసుకుంది.

9. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో ఆధునిక బస్ స్టేషన్ నిర్మాణం కోసం, రాబోయే సరస్వతి పుష్కరాల దృష్ట్యా.. ఆధునిక బస్ స్టేషన్ నిర్మాణానికి రూ. 3.95 కోట్లు కేటాయిస్తూ ఆర్టీసీ బోర్డు అనుమతులు ఇచ్చింది.

. రాష్ట్రంలో కొత్త డిపోల ఏర్పాటుతో పాటు.. ప్రస్తుతమున్న 97 డిపోలు, బస్ స్టేషన్ల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వ్యాఖ్యానించారు. మహాలక్ష్మి పథకం వల్ల ఆర్టీసీ బస్సుల్లో రద్దీ పెరిగిందని.. అందుకు అనుగుణంగా కొత్త బస్ స్టేషన్ల నిర్మాణంతో పాటు.. ఉన్నవాటిని విస్తరిస్తామని స్పష్టం చేశారు.'రాష్ట్ర ప్రజలకు రవాణాపరమైన ఇబ్బందులు తలెత్తకుండా ఒకవైపు కొత్త బస్సులను కొనుగోలు చేస్తున్నాం. అదే సమయంలో మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టాం. బోర్డు అనుమతి లభించిన నూతన డిపోలు, బస్ స్టేషన్ల పనులు త్వరితగతిన పూర్తి చేయాలి. దీనికి సంబంధించి ఇప్పటికే ఆర్టీసీ అధికారులకు ఆదేశాలు ఇచ్చాం' అని మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు.

# 10 నెలల నుంచి తెరుచుకోని కే హబ్ తాళాలు

వరంగల్, జనవరి 20, కాకతీయ యూనివర్సిటీలో పరిశోధనలను ప్రోత్సహించాలని సంకల్పించారు. వివిధ ఆవిష్కరణలకు ఉపయోగపడేందుకు 'కె?హబ్'ను ఏర్పాటు చేశారు. కానీ.. అది ఇంతవరకు తెరచుకోవడం లేదు. ఫలితంగా కోట్లాది రూపాయలు వృథా అవుతున్నాయి.కేంద్ర ప్రభుత్వం రాష్ట్రీయ ఉచ్ఛతర్ శిక్షా అభియాన్(రూసా) ఫండ్స్ రూ.50 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో కాకతీయ యూనివర్సిటీలో కె-హబ్‌ను నిర్మించారు. దాదాపు ఏడాదిన్నర కిందటే పనులన్నీ పూర్తయ్యాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వం దీనిని ప్రారంభించడంలో నిర్లక్ష్యం చూపింది. గవర్నమెంట్ మారిపోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. మంత్రులుగా బాధ్యతలు స్వీకరించిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, సీతక్క, స్థానిక నేతలంతా కలిసి ఆర్భాటంగా 'కె?హబ్'ను ప్రారంభించారు.దానిని ప్రారంభించి పది నెలలవుతున్నా కాకతీయ యూనివర్సిటీ అధికారులు ఇంతవరకు దాని తాళాలు తీసిన పాపాన పోలేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వాస్తవానికి 'కె?హబ్' నిర్మాణం, అందులో పరికరాల కోసం రూసా ఫండ్స్ రూ.50 కోట్లు రిలీజ్ అయ్యాయి. కానీ పరిశోధనలను ముందుకు తీసుకెళ్లడానికి యూనివర్సిటీ అధికారులు చొరవ చూపడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. నెలలు గడుస్తున్నా ఆవిష్కరణల వైపు అడుగులు వేయడం లేదు. తాళాలతోనే దర్శనమిస్తోందిరూసా ఫండ్స్‌తో 'కె?హబ్' నిర్వహణకు సొంత భవనం, ప్రాజెక్టులకు సంబంధించిన పరిశోధన కేంద్రాలు, మౌలిక వసతులు కల్పించాల్సి ఉంది. ఇందుకు మొదట విడతగా 2020లోనే రూసా రూ.15 కోట్లు విడుదల చేసింది. దీంతో తెలంగాణ స్టేట్ ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ ఇన్‌ఫ్రాస్టక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో రూ.6 కోట్లతో 'కె?హబ్' బిల్డింగ్ పనులు చేపట్టారు. 2022లోనే పనులు పూర్తయ్యాయి. కానీ అప్పటి ప్రజాప్రతినిధులు, అధికారులు పెద్దగా పట్టించుకోక కె?హబ్ ఓపెనింగ్‌కు నోచుకోలేదు.గత ప్రభుత్వం పట్టించుకోకపోవడం, విద్యార్థులు పరిశోధనలకు దూరమవుతుండటంతో.. సమస్యను ఇక్కడి విద్యార్థి సంఘాల నేతలు కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత కె?హబ్ లో ఇంటర్నల్ వర్క్స్ అన్నీ పూర్తి చేశారు. ఆ తరువాత 2024 మార్చి 10వ తేదీన వరంగల్ నగర పర్యటనకు వచ్చిన పొంగులేటి, కొండా సురేఖ, సీతక్క, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఇతర నేతలంతా కలిసి 'కె?హబ్'ను ప్రాంభించారు. అనంతరం వర్సిటీ అధికారులు కె?హబ్‌కు తాళాలు వేసి పెట్టారు.కె?హబ్ ఏర్పాటు కోసం రూసా ఫండ్స్ రూ.50 కోట్లు రిలీజ్ చేయగా.. అందులో రూ.6 కోట్లతో బిల్డింగ్, రూ.9 కోట్లను మౌలిక వసతుల కల్పనకు కేటాయించారు. రూ.23 కోట్లతో సెంటర్ ఫర్ డ్రగ్ రీసెర్చ్, సెంట్రల్ ఇన్‌స్ట్రుమెంటేషన్ సెంటర్, సెంటర్ ఫర్ నానో డ్రగ్ డెలివర్సీ సిస్టమ్స్, సెంటర్ ఫర్ మాలిక్యూల్స్ అండ్ మెటీరియల్ ఫిజిక్స్, తదితర పరిశోధన కేంద్రాలు ఏర్పాటు చేయాల్సి ఉంది.మిగతా రూ.12 కోట్లను యూనివర్సిటీ టీచర్ల వ్యక్తిగత పరిశోధనకు కోసం ఖర్చు చేయాలి. కె?హబ్ వినియోగంలోకి వస్తే అర్టిఫిషీయల్ ఇంటెలిజెన్స్(ఏఐ), సైబర్ సెక్యూరిటీ, ఫార్మా స్యూటికల్ సైన్స్, రోబోటిక్స్, జియోలాజికల్ సైన్స్, తదితర రంగాల్లో పరిశోధనలు జరిగే అవకాశం ఉంది. యూనివర్సిటీతో పాటు ఇతరుల పరిశోధనలకు కూడా ఇదే ఇంక్యుబేషన్ సెంటర్ కూడా ఉపయోగపడుతుంది.కె?హబ్, పరిశోధనల కోసం ఫండ్స్ రిలీజ్ అయినా.. యూనివర్సిటీ అధికారులు మాత్రం దానిని పట్టించుకోవడం లేదని తెలుస్తోంది. యూజీసీ ఆఫీసర్లు, కేయూ అధికారుల సమన్వయంతో కంబైన్డ్ మీటింగ్ నిర్వహించి, కె?హబ్ ను వినియోగంలోకి తీసుకొచ్చేందుకు ఇక్కడి అధికారులు చొరవ తీసుకోవాల్సి ఉంది. కాకతీయ యూనివర్సిటీ అధికారులు పట్టించుకోకపోవడం వల్లే కె?హబ్ తెరచుకోవడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ఇప్పటికైనా స్థానిక ప్రజాప్రతినిధులు, యూనివర్సిటీ అధికారులు తగిన చర్యలు చేపట్టి.. కాకతీయ యూనివర్సిటీలో పరిశోధనల కోసం ఏర్పాటు చేసిన కె?హబ్ ను వినియోగంలోకి తీసుకొచ్చేందుకు చొరవ చూపాలని.. విద్యార్థి సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు.

# ఫోన్ ట్యాపింగ్ నిందితులకు చుక్కలే

హైదరాబాద్, జనవరి 20, ఫోన్ ట్యాపింగ్ కేసుపై తెలంగాణ పోలీసులు సీరియస్‌గా దృష్టిపెట్టారు. అమెరికా ఉన్న నిందితులను ఎలాగైనా ఇండియాకు రప్పించేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. అయినా నిందితులు ఏదో ఒక రూపంలో తప్పించుకుంటు న్నారు. ఈ క్రమంలో సరికొత్త అస్త్రాన్ని ప్రయోగించారు. దీనికి సంబంధించి ఇప్పటికే కేంద్ర హోంశాఖకు నివేదిక వెళ్లినట్టు సమాచారం.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం




ఏర్పడి ఏడాదిపైనే గడిచింది. తొలుత ఫోన్ ట్యాపింగ్ పై దృష్టి సారించారు పోలీసులు. ఈ క్రమంలో చాలామందిని అరెస్ట్ చేశారు. ఇప్పటికే పలువురు రిమాండ్‌లో ఉన్నారు. కేసు నమోదు తర్వాత అమెరికాకు వెళ్లిపోయారు కీలక నిందితులు ప్రభాకర్‌రావు, శ్రవణ్‌రావు. వారిని రప్పించేందుకు పోలీసులు చేయని ప్రయత్నాలు లేవు. ఎప్పటికప్పుడు తిప్పుకొడుతూ వస్తున్నారు నిందితులు.పోలీసు వర్గాల నుంచి అందుతున్న సమాచారం మేరకు.. అమెరికాలో ఉన్న ఇద్దరు నిందితులు ప్రభాకర్‌రావు, శ్రవణ్‌రావులపై ఎక్స్‌ట్రడిషన్ అస్త్రాన్ని ప్రయోగించాలని నిర్ణయించుకున్నారట పోలీసులు. కరుడుగట్టిన నేరస్తులను అప్పగించే విషయంలో భారత్-అమెరికా మధ్య ఉన్న ఒప్పందాన్ని తెరపై తెచ్చారు.ఈ క్రమంలో సీఐడీ ద్వారా కేంద్ర హోంశాఖకు నివేదిక సైతం ఇచ్చినట్టు తెలుస్తోంది. అక్కడి నుంచి విదేశాంగ శాఖ ద్వారా అమెరికాకు నివేదిక వెళ్లాల్సివుంది. అమెరికా ప్రభుత్వం దీన్ని పరిగణనలోకి తీసుకుంటే కచ్చితంగా ఫోన్ ట్యాపింగ్ కేసు నిందితులు భారత్ రావడం ఖాయమన్నమాట.ఇద్దరు నిందితులపై రెడ్ కార్నర్ నోటీసు జారీ చేశారు తెలంగాణ పోలీసులు. విదేశీ వ్యవహారాల శాఖ ద్వారా ఇంటర్ పోల్‌కు సమాచారం పంపించారు. దీనిపై నిందితులు విదేశీ వ్యవహారాల శాఖలో అప్పీల్ చేశారు. ఓ వైపు ఈ తతంగం జరుగుతుండగా నేరస్తుల అప్పగింత ఒప్పందాన్ని తెరపైకి తెచ్చారు పోలీసులు. నిందితులు ప్రభాకర్‌రావు, శ్రవణ్‌రావులు అమెరికాలో అక్రమ వలసదారులుగా నివాసం ఉన్నారు. తమను రాజకీయ శరణార్థిగా గుర్తించాలని మూడు నెలల కిందట ప్రభాకర్ రావు అమెరికా ప్రభుత్వానికి దరఖాస్తు చేస్తున్నారు. ప్రస్తుతం ఆ అంశం అక్కడి ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉందిమంగళవారం నుంచి అమెరికాలో ట్రంప్ సర్కార్ అధికారంలోకి రానుంది. ఈ నేపథ్యంలో నిందితులు అప్పగింత సునాయాశమవుతుందని ఆలోచన చేస్తున్నారు పోలీసులు. ఈ వ్యవహారం వీలైనంత త్వరగా జరిగితే, నిందితులు చిక్కడం ఖాయమని అంటున్నారు. వాళ్లు వస్తే.. తెరవెనుక సూత్రధారులు ఎవరన్నది తేలిపోనుంది. ఆపై కేసుకు ఓ ముగింపు రానుంది.

====================లీలీ

## బల్మూర్ మండలం మైలారం గ్రామంలో ఉద్రిక్తత

నాగర్ కర్నూలు జనవరి 20,

బల్మూర్ మండలం మైలారం గ్రామంలో గ్రామస్తులు, రైతులని పోలీసులు అరెస్టు చేసారు. దాంతో పోలీసులు గ్రామానికి రాకుండా ముళ్ళకంచ ఏర్పాటు చేసారు మహిళలు. స్వచ్ఛందంగా మైనింగ్ వద్దు గుట్ట ముద్దు అనే నినాదంతో మల్యాల గ్రామంలో రిలే నిరాహార దీక్ష చేయాలని గ్రామస్తులు నిర్ణయించారు.

మా గ్రామంలో స్వచ్ఛందంగా శాంతియుతంగా వ్యవసాయ పొలంలో పనిచేసుకుంటున్న రైతులను మహిళలను తెల్లవారుజామున ఐదు గంటలకే పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్లో వుంచారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

గ్రామస్తులను తక్షణం విడుదల చేయకపోతే పురుగుల మందు త్రాగి చాగడానికైనా సిద్ధమని తేల్చి చెపుతున్నారు.

## బీఆర్ఎస్ ధర్నాకు అనుమతి లేదు

నల్లగొండ జనవరి 20,

నల్లగొండ లో బీఆర్ఎస్ తలపెట్టిన రైతు మహాధర్నాకు పోలీసుల అనుమతి నిరాకరించారు. ఈ కార్యక్రమానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హ జరు కానున్నారు. క్లాక్ టవర్ సెంటర్లో బీఆర్ఎస్ ధర్నాతో.. తీవ్ర ట్రాఫిక్ ఇబ్బందులు ఉంటాయని అనుమతి నిరాకరించినట్లు పో?లీసులు వెల్లడించారు. దాంతో పార్టీ నేతలు హైకోర్టును ఆశ్రయించేందుకు సంసిద్ధం అయ్యారు. ఎట్టి పరిస్థితుల్లోను ధర్నా నిర్వహించి రుతామంటున్నారు. గతంలో క్లాక్ టవర్ వేదికగానే ఎన్నో నిరసన కార్యక్రమాలు జరిగాయి. పోలీసులపై ప్రభుత్వ పెద్దల ఒత్తిడితోనే ధర్నాకు అనుమతి నిరాకరణ అని బిఆరెస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## ఉర్దూ లేదని బోర్డు తీయించేసారు రాజాసింగ్.. ఎమ్మెల్యే

హైదరాబాద్ జనవరి 20,

అరంఘర్ జూ పార్క్ ఫ్లై ఓవర్ పై ఎంఐఎం జెండాలు పెట్టినా ప్రభుత్వం ఏమీ అనలేదు. ఎంఐఎం గూండాలను పక్కన పెట్టుకుని సీఎం రేవంత్ రెడ్డి ఫ్లై ఓవర్ ఓపెన్ చేశారని ఎమ్మెల్యే రాజాసింగ్ ఆరోపించారు. ఆదివారం అంబర్ పేట ఫ్లై ఓవర్ వద్ద సైన్ బోర్డ్ పై ఉర్దూ భాష లేదని ఆర్అండ్బీ అధికారులను అసదుద్దీన్ బెదిరించారు. గూండాలతో బెదిరించి బోర్డు ను తీసివేయించాడు. అంబర్ పేట ఏమైనా అసదుద్దీన్ నియోజకవర్గమా. ఇది కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నియోజకవర్గానికి చెందింది. అర్ అండ్ బీ అధికారులు ఇలానే చేస్తారా . సీఎం రేవంత్ రెడ్డి అసదుద్దీన్ లాంటి వ్యక్తి ని నెత్తిన ఎక్కించుకుంటున్నాడని మండి పడ్డారు.

అసదుద్దీన్, అక్బరుద్దీన్ లు కేసీఆర్ ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ ని తిట్టారు. మా బీజేపీ ప్రభుత్వం ఏర్పాటైతే మాతో కూడా దోస్తానా చేస్తారు అసదుద్దీన్ ఒవైసీ , అక్బరుద్దీన్ ఒవైసీ లు. మోదీ జిందాబాద్, యోగి జిందాబాద్ అంటారు. ఇది ప్రజా సొమ్ము తో నిర్మించిన ఫ్లైఓవర్ . అక్కడ ఏ భాషలో బోర్డు పెట్టాలో రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు నిర్ణయించాలి. తెలంగాణ లో ఎంఐఎం గూండా రాజ్యం ఎలా నడుస్తుందో ప్రజలు గమనించాలి. బోర్డుపై ఉర్దూ లేదని బోర్డు తీసేయించిన ఎంఐఎం నేతలు రాబోయే రోజుల్లో ఏం చేస్తారో ఆలోచించాలని అన్నారు.

## ఆ ఇద్దరిపై ఎక్స్‌ట్రడిషన్ అస్త్రం

హైదరాబాద్ జనవరి 20,

ఫోన్ అక్రమ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ప్రధాన నిందితుడు, తెలంగాణ స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ మాజీ ఓఎస్డీ టి.ప్రభాకర్రావుతోపాటు మరో ముఖ్య నిందితుడు అరువుల శ్రవణ్రావును పట్టుకునేందుకు అన్నిరకాల ప్రయత్నాల్లో హైదరాబాద్ పోలీసులు నిమగ్నమయ్యారు. ఇప్పుడు ఎక్స్ట్రడిషన్ అస్త్రం ప్రయోగిస్తున్నారు. అమెరికాలో తలదాచుకున్న ఆ ఇద్దర్నీ అప్పగించాలంటూ ఆ దేశానికి సమాచారమిచ్చే ప్రక్రియను ప్రారంభించారు. కరడుగట్టిన నేరస్థులను అప్పగించే విషయంలో అమెరికాతో భారత్కు ఒప్పందం ఉన్న నేపథ్యంలో తాజా ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. సీఐడీ ద్వారా కేంద్ర హోంశాఖకు నివేదిక పంపించారు. అక్కడి నుంచి విదేశీ వ్యవహారాల శాఖ ద్వారా అమెరికా ప్రభుత్వానికి ఆ నివేదిక వెళ్లాల్సి ఉంటుంది. అమెరికా ప్రభుత్వం దానిని పరిగణనలోకి తీసుకుంటే నిందితులిద్దరిని భారత్కు అప్పగించే అవకాశముంది.

## ఆలయ భూముల్లో సోలార్ పవర్ ఉత్పత్తి

హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రంలోని దేవాలయ భూముల్లో సోలార్ పవర్ ను ఉత్పత్తి చేయనున్నారు. అందుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం అయ్యాయి. తొలుత 22 దేవాలయాల పరిధిలోని 719.12 ఎకరాల్లో వీటిని నెలకొల్పేందుకు ప్లాన్ రెడీ అయింది. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం కుసుమ్ పథకం కింద సోలార్ ప్లాంట్లను నెలకొల్పి సౌర విద్యుత్తును ఉత్పత్తి చేయాలని దేవాదాయ శాఖ ప్రాథమికంగా నిర్ణయించింది. అందుకు అధికారులు గుర్తించిన 719.12 ఎకరాల ఆలయాల భూముల్లో అత్యధికంగా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోనే 356.34 ఎకరాల స్థలాలు ఉన్నాయి.

# టచ్ చేస్తే... సౌండ్

కరీంనగర్, జనవరి 20, (

చోరీలకు చెక్ పెట్టేలా రామగుండం కమిషనరేట్ పోలీసులు సెన్సార్ సైరన్ లాక్ అందుబాటులోకి తెచ్చారు. ఇళ్లకు తాళాలు వేసి బయటికి వెళ్లేవారు చోరీ జరగకుండా ఉండేందుకు సెన్సార్ సైరన్ లాక్ ఏర్పాటు చేస్తే చోరీలకు చెక్ పెట్టవచ్చని రామగుండం సీపీ శ్రీనివాస్ తెలిపారు. చోరీలకు చెక్ పెట్టేలా రామగుండం కమిషనరేట్ పోలీసులు సరికొత్త లాక్ కు తెరపైకి తెచ్చారు. సెన్సార్ సైరన్ లాక్ ను మార్కెట్లోకి ప్రవేశపెట్టారు. ఇళ్లకు తాళాలు వేసి బయటికి వెళ్లేవారు చోరీ జరగకుండా ఉండేందుకు సెన్సార్ సైరన్ లాక్ ఏర్పాటు చేస్తే చోరీలకు చెక్ పెట్టవచ్చని రామగుండం సీపీ శ్రీనివాస్ తెలిపారు. ఇటీవల కాలంలో ఇళ్లలో షాప్ లలో చోరీలు పెరుగుతున్నాయి. ప్రజలకు కంటి మీద కొనుకు లేకుండా చేస్తూ, పోలీసులకు దొంగలు సవాల్ గా మారారు. ఇలాంటి పరిస్థితుల్లో చోరీలను అదుపుచేసేందుకు రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీసులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సెన్సార్ సైరన్ లాక్ ను మార్కెట్లోకి తీసుకువచ్చారు. చిన్న చిన్న వస్తువుల నుంచి పెద్ద వాటి వరకు ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్ డివైస్ పైనే ఆధారపడి ఉంటున్నాయి. అనునిత్యం జీవన విధానంలో టెక్నాలజీ ఒక భాగంగా ఉంటుంది. సెన్సార్ సైరన్ మీ ఇంటిలోనికి ఎవరైనా చొరబడటానికి ప్రయత్నించినట్లయితే వారి ప్రయత్నాన్ని ఆపేందుకు సెన్సార్ సైరన్ మ్రోగుతుంది. అలారం శబ్దం రావడంతో చుట్టూ పక్కల వారిని కూడా అలర్ట్ చేస్తుంది. తద్వారా దొంగతనం చేయడానికి వచ్చిన వ్యక్తి భయపడి తన ప్రయత్నం విరమించుకుంటాడు. నేరాల నియంత్రణలో సాంకేతికత అవసరాన్ని ప్రజలు గుర్తించి వినియోగించుకోవాలని సీపీ కోరారు. ఇంటికి తాళాలు వేసి బయటకు, ఊర్లకు వెళ్లే వారంతా వివిధ రకాలపరికరాల సేవలను ఉపయోగించుకోవాలని కోరారు. తద్వారా చోరీలకు పాల్పడే నిందితుల ప్రయత్నాన్ని విరామించుకొనేలా ఆకస్మికంగా వాటి నుంచి వచ్చే అలారం శబ్దంతో భయం కలిగేలా చేస్తుంది. డోర్ అలారాలు చాలా ప్రభావవంతమైన గృహ భద్రతా పరికరాలు, ఎవరైనా మీ ఇంటి తలుపులు తెరిస్తే లేదా తెరవడానికి ప్రయత్నించినప్పుడు అలారం సౌండ్ తో హెచ్చరిస్తాయి. మీరు మీ ఇంటిలోని అన్ని డోర్‌లకు (గ్యారేజ్ డోర్స్, సైడ్ బ్యాక్ డోర్స్, గ్లాస్ గార్డెన్ డోర్స్, సెల్లార్ డోర్స్, సేఫ్ డోర్స్, కార్యాలయాలు, గిడ్డంగులు, కర్మాగారాలు వంటి పారిశ్రామిక ప్రాంతాలు, నివాస గృహాలు, గ్యారేజీలు, దుకాణాలు, రెస్టారెంట్లు, హోటళ్లతో సహా వాణిజ్య ప్రాంగణాలు, ఏదైనా నిల్వ ఉంచే సౌకర్యాలు ఉన్న ప్రాంతంలో మొదలైనవి) డోర్, విండో అలారాలను అటాచ్ చేసుకోవచ్చు. అదేవిధంగా మీ ఇంటి చుట్టూ ఉన్న గ్రౌండ్ ఫ్లోర్ కిటికీలపై విండో అలారాలు చాలా ఉపయోగకరంగా ఉంటాయి. ఈ అలారం సెక్యూరిటీ గ్యాడ్జెట్ అలారం సిస్టమ్, బజర్, బ్యాటరి లు లభిస్తాయి. దీనిని ఎలా ఉపయోగించాలి అనేది సొంతంగా యూట్యూబ్‌లో వీడియోలు చూసి తెలుసుకోవచ్చన్నారు. దీని బజర్ ఏకంగా 105 నుంచి 110 వరకు డీబీతో మోగుతుంది. చాలా దూరం వరకు ఈ సౌండ్ స్పష్టంగా వినిపిస్తుంది. దీంతో ఎవరైనా లాక్ ,డోర్,విండో తెరిచే ప్రయత్నం చేస్తే వెంటనే అక్కడి నుంచి పారిపోయే పరిస్థితి ఉంటుంది. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి తదితర ఈ కామర్స్ సైట్స్‌లో ఈ యాంటీ థెఫ్ట్ అలారాలు అందుబాటులో ఉన్నాయి. ధర విషయానికొస్తే కంపెనీ బట్టి రూ. 300 నుంచి రూ. 500లో ఈ గ్యాడ్జెట్స్ అందుబాటులో ఉన్నాయి. సెన్సార్ సైరన్ లాక్ ఏ విధంగా పనిచేస్తుందో మీడియా సమావేశంలో సీపీ వివరించారు.

# పల్లె ప్రజలకు కళాజాతలతో వైద్యంపై అవగాహన.

జయశంకర్ భూపాలపల్లి,జనవరి 20గిరిజన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని గ్రామాలలో క్షయ నివారణ, కుష్టు నివారణ, మాతా శిశు సంరక్షణ, వ్యాధి నిరోధక టీకాలు, క్రిమి కీటకాల ద్వారా సంక్రమించే వ్యాధులు, రక్తహీనత, హెచ్ఐవి, ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు, వ్యాధులు ప్రబలకుండా తీసుకోచాల్సిన జాగ్రత్తల చర్యలు పట్ల కళాజాత ద్వారాకళాజాత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ మధుసూదన్ తెలిపారు. కమిషనర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఆదేశానుసారం గిరిజన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని గ్రామాలలో కళాజాత కార్యక్రమాలు చేపట్టడం జరిగినట్లు తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మూడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలైన మహాదేవపూర్ మండలం అంబటి పల్లి, భూపాలపల్లి మండలం ఆజాంనగర్, మహాముత్తారంలలోని 30 గ్రామ పంచాయతీలలో కళా జాత కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా అవగాహన కల్పించను న్నట్లు తెలిపారు.

# ఆప్‌కు కాంగ్రెస్ టెన్షన్

న్యూఢిల్లీ, జనవరి 20,

ఢిల్లీలో ప్రధాన ప్రతిపక్ష పార్టీగా ఆమ్ ఆద్మీ పార్టీని కాంగ్రెస్ ప్రకటించింది. కాంగ్రెస్ వ్యూహం అంతా ఆప్ బలమైన ఫ్రంట్ చుట్టూ కేంద్రీకృతమై ఉంది. ఢిల్లీలో బలమైన అభ్యర్థులను నిలబెట్టడంతో పాటు, కాంగ్రెస్ దళిత, ముస్లిం ఫార్ములాపై ముందుకు సాగుతోంది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలను త్రిముఖ పోటీగా మార్చడానికి కాంగ్రెస్ అన్ని ప్రయత్నాలను చేసింది. ఒక వైపు పార్టీ ఎన్నికల యుద్ధంలో అన్ని పెద్ద లీడర్లను నిలబెట్టింది. పార్టీ పెద్దలు కూడా ప్రచారంలో జోరుగా పాల్గొంటున్నారు. గత కొన్నాళ్ళుగా కోల్పోయిన ఓటు బ్యాంకును తిరిగి పొందడానికి కాంగ్రెస్ శతవిధాలా ప్రయత్నిస్తోంది. 2013 కి ముందు కాంగ్రెస్ కు ఉన్న ఓటు బ్యాంకును ఆమ్ ఆద్మీ పార్టీ కైవసం చేసుకుంది కాంగ్రెస్ ఇప్పుడు స్ట్రాంగ్ గా రీఎంట్రీ ఇస్తే.. అది అరవింద్ కేజ్రీవాల్ ఆమ్ ఆద్మీ పార్టీకి హాని కలిగించవచ్చు. ఈ వాదనలతో పాటు రాజకీయ వర్గాల్లో రెండు ప్రశ్నలు ఉన్నాయి. మొదటిది, కాంగ్రెస్ తన కోల్పోయిన మద్దతును తిరిగి పొందగలదా.. రెండవది, ఆప్(ను ఇబ్బందుల్లో పడేయాలంటే కాంగ్రెస్ ఎన్ని ఓట్లను దక్కించుకోవాల్సి ఉంటుందిఢిల్లీలో ప్రధాన ప్రతిపక్ష పార్టీగా ఆమ్ ఆద్మీ పార్టీని కాంగ్రెస్ ప్రకటించింది. కాంగ్రెస్ వ్యూహం అంతా ఆప్ బలమైన ఫ్రంట్ చుట్టూ కేంద్రీకృతమై ఉంది. ఢిల్లీలో బలమైన అభ్యర్థులను నిలబెట్టడంతో పాటు, కాంగ్రెస్ దళిత, ముస్లిం ఫార్ములాపై ముందుకు సాగుతోంది. ఆప్‌లోని ముగ్గురు అగ్ర నాయకులను ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ కూడా ఒక వ్యూహాన్ని రూపొందించింది. ఇది కాకుండా, పార్టీకి చెందిన ముగ్గురు పెద్ద నాయకులు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ఎన్నికల ప్రచారంలోకి దూకనున్నారు. న్యూఢిల్లీ స్థానంలో అరవింద్ కేజ్రీవాల్‌కు వ్యతిరేకంగా రాహుల్ గాంధీ స్వయంగా ప్రచారం చేస్తారు. రాహుల్ గాంధీ కూడా 3 రోజుల పాటు ఢిల్లీలో పర్యటించనున్నారు. దీని ద్వారా కాంగ్రెస్ దాదాపు 20 సీట్లను గెలుచుకోవాలని చూస్తోంది. ఢిల్లీలో కాంగ్రెస్ కు ఎన్ని ఓట్లు వస్తాయి. అది ఆప్ పనితీరుపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుందా అనేది పెద్ద ప్రశ్న. దీన్ని 3 పాయింట్లలో అర్థం చేసుకుందాం?

1. ఢిల్లీలో బిజెపికి వచ్చిన ఓట్లు

ఈ డీలిమిటేషన్‌తోనే 2008 ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో మొత్తం 57 లక్షల ఓట్లు పోలయ్యాయి. అందులో భారతీయ జనతా పార్టీకి 22.4 లక్షల ఓట్లు వచ్చాయి. శాతం పరంగా చూస్తే, ఈ ఎన్నికల్లో బిజెపికి 36.34 శాతం ఓట్లు వచ్చాయి. 2013లో ఢిల్లీలో దాదాపు 78 లక్షల ఓట్లు పోలయ్యాయి. ఈ ఎన్నికల్లో బిజెపికి 33.3 శాతం ఓట్లు వచ్చాయి. సంఖ్యాపరంగా చూస్తే, బిజెపికి దాదాపు 26 లక్షల ఓట్లు వచ్చాయి. ఆ ఎన్నికల్లో బీజేపీ 31 స్థానాలు గెలుచుకుంది. ఇది 2008లో 23 కంటే 8 ఎక్కువ. 2015లో బిజెపి(ఃఏఖ) సీట్లు 31 నుండి 3కి తగ్గాయి.. కానీ బిజెపి ఓట్లలో పెద్దగా తగ్గుదల లేదు. 2015లో దాదాపు 85 లక్షల ఓట్లు పోలయ్యాయి. అందులో బిజెపికి 32 శాతం అంటే 29 లక్షల ఓట్లు వచ్చాయి. 2020లో బిజెపి సీట్లు 3 నుండి 8కి పెరిగాయి. ఈ ఎన్నికల్లో దాదాపు 90 లక్షల ఓట్లు పోలయ్యాయి. బిజెపి కూటమికి 37 వేల ఓట్లు వచ్చాయి. గత 4 ఎన్నికల ట్రాక్ రికార్డ్‌ను పరిశీలిస్తే, బిజెపి ఓట్ల సంఖ్యలో పెద్దగా మార్పు రాలేదు. పైగా బీజేపీ ఓట్ల సంఖ్య పెరిగింది.

2. ఆప్, కాంగ్రెస్ పొందిన ఓట్లు

2013లో ఆమ్ ఆద్మీ పార్టీ 28 సీట్లు గెలుచుకుంది. ఈ ఎన్నికల్లో ఆప్ దాదాపు 23 లక్షల ఓట్లను సాధించింది. 8 సీట్లు గెలుచుకున్న కాంగ్రెస్ కు 19 లక్షల ఓట్లు వచ్చాయి. 2008లో కాంగ్రెస్ కు 24 లక్షల ఓట్లు వచ్చాయి. 2015 ఎన్నికల్లో ఆప్ సీట్లు 28 నుంచి 67కి పెరిగాయి. కాంగ్రెస్ సీట్లు 8 నుండి సున్నాకి తగ్గాయి. ఈ ఎన్నికల్లో ఆప్ కు 48.7 లక్షల ఓట్లు రాగా, కాంగ్రెస్ కు 8.5 లక్షల ఓట్లు వచ్చాయి. 2020లో ఆప్ సీట్లు 67 నుండి 62కి తగ్గాయి. అయితే, కాంగ్రెస్ సున్నా సీట్లు వచ్చినా ఎటువంటి తేడా రాలేదు. 2020లో కాంగ్రెస్‌కు 2 లక్షల ఓట్లు రాగా, ఆప్‌కు 49 లక్షల ఓట్లు వచ్చాయి. గత 3 ఎన్నికల డేటాను మనం పరిశీలిస్తే, కాంగ్రెస్ ఓట్లు సులభంగా ఆప్ వైపు మళ్లాయి.

3. అందరి దృష్టి ఈసారి ఎన్నికల మీదే

ఎన్నికల సంఘం ప్రకారం.. ఈసారి ఢిల్లీలో మొత్తం 1.5 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. వారు ఫిబ్రవరి 5న ఎమ్మెల్యేలను, ప్రభుత్వాన్ని ఎన్నుకోవడానికి ఓటు వేస్తారు. ఈ ఎన్నికల్లో ఢిల్లీలో దాదాపు కోటి ఓట్లు పోలవుతాయని నిపుణులు భావిస్తున్నారు. ఓట్ల శాతం దాదాపు 70 ఉండవచ్చు. కాంగ్రెస్ 10 లక్షలకు పైగా ఓట్లను పొందడంలో విజయవంతమైతే, ఎన్నికల్లో ఆప్ కష్టాలు పెరుగుతాయి. 2020లో ఆప్, బిజెపి ఓట్ల మధ్య అంతరం 12 లక్షలు. 2025 ఎన్నికల యుద్ధంలో ఈ అంతరాన్ని తగ్గించడానికి బిజెపి కూడా బలమైన ఫ్రంట్‌ను ఏర్పాటు చేసింది. కాంగ్రెస్ 2013లో లాగా 19 లక్షల ఓట్లు పొందగలిగితేనే, అది ఆప్ రాజకీయ ఆరోగ్యంపై ఏదైనా ప్రభావం చూపుతుంది, లేకుంటే కాంగ్రెస్ ఢిల్లీలో ఓటు కొట్టే పార్టీగా మిగిలిపోతుంది. శాతం పరంగా చూస్తే, ఇది దాదాపు 10-12 శాతం ఉంటుంది. ప్రస్తుతం ఢిల్లీలో కాంగ్రెస్ కు 4 శాతం ఓట్లు ఉన్నాయి.

# కేటీఆర్ ను సన్నిహితులే..బుక్ చేశారా

హైదరాబాద్, జనవరి 20,

తెలంగాణలో సంచలనంగా మారిన ఫార్ములా ఈ రేస్ కేసులో తప్పు జరిగిన మాట వాస్తవం. ఎలాంటి అనుమతి లేకుండా భారత కరెన్సీని పౌండ్లలోకి మార్చి విదేశీ సంస్థకు కేటాయించింది వాస్తవం. ఈ విషయమై రిజర్వు బ్యాంకు తెలంగాణ ప్రభుత్వానికి రూ. 8 కోట్ల జరిమానా విధించింది వాస్తవం. కానీ, మాజీ మంత్రివర్యులు కేటీఆర్ మాత్రం ఈ విషయంలో ఏమీ జరగలేదని వాదించడం అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. తాను ఏ తప్పు చేయలేదని, అధికారులే చేశారని మొన్నటి వరకు చెప్పి కేటీఆర్ ఏసీబీ, ఈడీ విచారణ సమయంలో ఎస్ నెక్స్??టజెన్ కంపెనీ డైరెక్టర్లను ఇరికించారని తెలుస్తోంది. దీంతో ఇప్పుడు ఆ సంస్థ డైరెక్టర్లు ఏసీబీ ఎదుట హాజరవుతున్నారు. అందులో చలమలశెట్టి అనిల్ ఒకరు. ఈయన సామాన్యుడు కాదు. గ్రీన్‌కో కంపెనీ ఓనర్. కొన్నివేల కోట్ల వ్యాపార సామ్రాజ్యాన్ని నిర్మించిన వ్యక్తి. ఫార్ములా ఈ రేసు స్పాన్సర్‌షిప్ కోసం ఓ కంపెనీని 2022 ప్రారంభించారు. తెలంగాణ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్నాడు. తర్వాత నష్టాలు వచ్చాయని కంపెనీని మూసివేశాడు. ఇదంతా ఓ గూడు పుఠాణి అని క్లియర్‌గా తెలియడంతో ఏసీబీ పట్టు బిగిస్తోంది. కంపెనీ డైరెక్టర్లనే విచారణకు పిలుస్తున్నారు. ఎస్ నెక్స్ట్ జెన్ ఏర్పాటు ఉద్దేశం వందల కోట్లతో ఫార్ములా ఈ రేస్‌ను స్పాన్సర్‌షిప్ చేయడం. ఇది ఎలా సాధ్యమైందని ఏసీబీ ఇప్పుడు ఆరా తీస్తోంది. అయితే ప్రభుత్వంతో సన్నిహిత సంబంధాల కోసమే తాము స్పాన్సర్‌షిప్ చేశామని డైరెక్టర్లు ఏసీబీకి చెప్పినట్లు తెలుస్తోంది. నష్టాలు వచ్చాయని స్పాన్సర్‌షిప్ ఉపసంహరించుకున్న తర్వాత కూడా రూ. 41 కోట్లు ఎందుకు బీఆర్ఎస్‌కు ఎలక్టోరల్ బాండ్ రూపంలో ఇచ్చారని ఆరా తీయగా చెలమలశెట్టి అనిల్‌కీలక విషయాలు వెల్లడించినట్లు సమాచారంగత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అయినా.. ముఖ్యమైన మంత్రి కేటీఆరే అయ్యారు. దీంతో ఆయనతో పరిశ్రామిక వేత్తలు సన్నిహిత సంబంధాలు కోరుకున్నారు. పరిచయాలు పెంచుకున్నారు. ఇలాగే చలమలశెట్టి అనిల్ కూడా కేటీఆర్‌దగ్గరయ్యారు. ఆయన వేల కోట్ల వ్యాపారం చేస్తున్నారు. అందుకే ప్రభుత్వ మద్దతు అతనికి అవసరం. వ్యాపరరంగంలో మరింత బలపడేందుకు ఆయన ప్రభుత్వానికి కూడా సహకారం అందించారు. ఈ క్రమంలోనే ఫార్ములా ఈ రేస్ స్పాన్సర్‌షిప్ కోసం ముందుకు వచ్చారు. అయితే కేటీఆర్ కారణంగా చివరకు జైలుకు వెళ్లే పరిస్థితి కూడా రావచ్చన్న ప్రచారం జరుగుతోంది.

# పవన్ కు పోటీగా లోకేష్...

కాకినాడ, జనవరి 20, ( ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు రాను రాను రసవత్తరంగా మారుతున్నాయి. కూటమిలో అంతర్గత రాజకీయాలు అంతకంతకూ పెరుగుతున్న సూచనలు కనిపిస్తున్నాయి. దానికి తాజాగా ఉదాహరణ నారా లోకేష్‌కు డిప్యూటీ సీఎం పోస్టు కోసం డిమాండ్ వినిపించడం. మొదటజనసేన పార్టీని, పవన్ కల్యాణ్ ను తీవ్రంగా వ్యతిరేకించే మహాసేన రాజేష్ ఈ డిమాండ్ ను తీసుకువచ్చారు. తర్వాత పొలిట్ బ్యూరో సభ్యుడు మద్దతు పలికారు. రేపు మరికొంత మంది అదే మాట అనవచ్చు. ఇదంతా వ్యూహాత్మకంగానే చేస్తున్నారన్న అభిప్రాయం వినిపిస్తోంది. లోకేష్‌కు ఇప్పటికిప్పుడు డిప్యూటీ సీఎం పదవి ఎందుకు అవసరం అన్నది టీడీపీ నేతలు బహిరంగంగానే చెబుతున్నారు. భవిష్యత్ నాయకత్వాన్ని ఇప్పటి నుంచే రెడీ చేయాలని అంటున్నారు. డీఎంకే అధినేత స్టాలిన్ తన వారసుడు అయిన ఉదయనిధిని డిప్యూటీ సీఎంగా ప్రమాణం చేయించారు. అదే తరహాలో నారా లోకేష్ ను చేయిస్తే...తర్వాత ఎవరి నాయకత్వం అనే దానిపై సందిగ్ధం చర్చ ఉండవని.. అంటున్నారు. అయితే ఇప్పటికిప్పుడు టీడీపీలో చంద్రబాబు తర్వాత లోకేష్ తప్ప మరో ప్రత్యామ్నాయం లేదు. పార్టీపై ఇప్పటికే ఆయన పట్టు సాధించారని చెబుతున్నారు. అలాగే ప్రభుత్వంలోనూ ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇలాంటి సమయంలో ఆయనకు అధికారికంగా డిప్యూటీ సీఎం హోదా ఉన్నా.. లేకపోయినా పెద్దగా పట్టింపు లేదు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇటీవలి కాలంలో రాజకీయాలు ఎక్కువగా చేస్తున్నారు. హిందూత్వ వాదాన్ని బలంగా వినిపించడంతో పాటు బీజేపీకి ఇంకా ఎక్కువ దగ్గర అవుతున్నారన్న అభిప్రాయం వినిపిస్తోంది. అదే సమయంలో జనసేన పార్టీ వర్గాలు పవన్ ఒక్కరే అద్భుతంగా పని చేస్తున్నారని..ప్రభుత్వ పనితీరు పవన్ వల్లన మెరుగ్గా ఉందని ప్రచారం చేస్తున్నారు. పవన్ కల్యాణ్ కూడా అప్పుడప్పుడు





చంద్రబాబుకుపోటీగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లుగా వ్యవహరిస్తున్నారు. తిరుపతిలో తొక్కిసలాట జరిగినప్పుడు విడిగా పరామర్శలకు వెళ్లారు. అలాగే పార్టీని బలోపేతం చేసుకునేందుకు ఆయన విస్తృతంగా పర్యటనలు చేయాలనుకుంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పవన్ కు చెక్ పెట్టాడనికి లోకేష్ ను కూడా డిప్యూటీ సీఎం చేయాలన్న వాదన వినిపిస్తోంది. రాజ్యాంగంలో డిప్యూటీ సీఎం అనే హోదా లేదు. కేబినెట్ లో సీఎం తర్వాత మంత్రులే ఉంటారు. అయితే రాజకీయ పదవిగా డిప్యూటీ సీఎం పదవిని ఇస్తున్నారు. చంద్రబాబు గతంలో రెండు డిప్యూటీ సీఎంలు ఇచ్చారు. జగన్ ఏకంగా ఐదు డిప్యూటీ సీఎంలు ఇచ్చారు. ఇలా ఇచ్చారుకానీ ఆయా డిప్యూటీ సీఎంలకు ప్రత్యేకంగా ప్రోటోకాల్ కూడా ఏమీ రాలేదు. కానీ ఇప్పుడు ఒకరే డిప్యూటీ సీఎం ఉన్నారు. కానీ ఇప్పుడు పవన్ కల్యాణ్ పవర్ ఫుల్ అనుకోవచ్చు. ఇప్పుడు ఆయన పదవి సాయంతో రాజకీయంగా బలపడేందుకు చేసే ప్రయత్నాలను లోకేష్ కు సమానమైన హోదా ఇవ్వడం ద్వారా అడ్డుకోవాలని టీడీపీ ప్రయత్నిస్తోందది.. మరి పవన్ ఎలాంటి కౌంటర్ రెడీ చేసుకుంటారు ?

=====================

# లోకేష్ ఉప ముఖ్యమంత్రి కావాలి

పిఠాపురం

నారా లోకేశ్ ఉపముఖ్యమంత్రి కావాలని తెలుగుదేశంపార్టీలోని కోటిమంది కార్యకర్తలూ కోరుకుంటున్నారని,పార్టీకి కరుడుగట్టిన సైనికుడునైన తానూ అందులో ఉన్నానని,అవసాన స్థితికి చేరుకున్న పార్టీకి తన పాదయాత్రతో పునరుజ్జీవమిచ్చి,కార్యకర్తల్లో ధైర్యం నింపి,పార్టీకి



వెన్నెముకగా నిలిచిన నారా లోకేశును ఉపముఖ్యమంత్రి చేయాలని తామంతా అనుకోవడంలో తప్పేంటని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి,పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్.వీ.ఎస్.ఎన్.వర్మ అన్నారు.కార్యకర్తల మనోభావాలను అధిష్టానం గౌరవించాల్సిందేనంటూ స్పష్టం చేశారు.

పిఠాపురం పట్టణంలోని తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి మాజీ ఎమ్మెల్యే వర్మ మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.,పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా నారా లోకేశ్ పార్టీకి కోటి సభ్యత్వాలు చేసి పార్టీని ప్రపంచంలోనే ఏకైక పార్టీగా నిలిపినందుకు పిఠాపురం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు..

# కులగణన సర్వే ఆధారంగానే రేషన్ కార్డులు

కరీంనగర్, జనవరి 20, (న్యూస్ పల్స్)

రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ కులగణన సర్వే ఆధారంగా జారీ చేయనున్నారు. అయితే కులగణనలో ఖచ్చితత్వం ఎంత? అన్న దానిపైనే ఇప్పుడు అనేక అనుమానాలు తలెత్తుతున్నాయి. ఇళ్లకు వచ్చి యజమానులు చెప్పిన వివరాల ఆధారంగానే నమోదు చేసుకుని సర్వే సిబ్బంది వెళ్లారు. అయితే ఇది ఖచ్చితమైన సమాచారం అనేది మాత్రం క్లారిటీ లేదు. కొందరు పొలాలు, ఆస్తులను దాచి ఉంచారన్న కామెంట్స్ కూడా వినిపించాయి. ప్రభుత్వ పథకాలు తమకు అందవన్న భయంతోనే ప్రజలు తమ ఆస్తుల విషయాన్ని బయటపెట్టలేదని కూడా వార్తలు వచ్చాయి. అదే సమయంలో సిబ్బంది కూడా తూతూమంత్రంగా చేసిన ఈ సర్వే ప్రాతిపదికన రేషన్ కార్డులు మంజూరు చేస్తే ఎలా? అన్న ప్రశ్న కూడా తలెత్తుతుంది. కులగణన లో అనేక ప్రశ్నలు వేశారు. యాభైకి పైగా ప్రశ్నలకు సమాధానాలు రాబట్టడంలో సర్వే సిబ్బంది యాంత్రికంగానే వ్యవహరించారు. కనీసం వారి ఆదాయం గురించి కూడా ఆరా తీయలేదు. దీనివల్ల అనర్హులు ఎక్కువ మంది తెలుపు రంగు రేషన్ కార్డులు పొందే అవకాశముందన్న కామెంట్స్ వినపడుతున్నాయి. రేషన్ కార్డుల జారీకి కులగణన సర్వే ప్రాతిపదిక కాకూడదు. దానికి నిబంధనలు వేరుగా ఉంటాయి. ఆదాయ పరిమితితో పాటు దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారిని గుర్తించడానికి అనేక మార్గాలున్నాయి. ఇప్పుడు తెలంగాణ జరిగిన కులగణన వల్ల ఖచ్చితమైన సమాచారం వచ్చిందన్న నమ్మకం ఎవరికీ లేదు. మరి దాని ప్రాతిపదికన ఎలా రేషన్ కార్డులు మంజూరు చేస్తారన్న ప్రశ్నకు పాలకుల వద్ద సమాధానం లేదు. పాత రేషన్ కార్డులను కూడా తొలగించే ప్రసక్తి లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈనెల 26 నుంచి తెలంగాణలో కొత్త రేషన్‌కార్డుల పంపిణీ జరగనుంది. రేషన్‌కార్డుల ఫైనల్ లిస్ట్ ను దాదాపు అధికారులు సిద్ధం చేశారు. కులగణన సర్వే ఆధారంగా లబ్ధిదారుల ఎంపిక చేస్తున్నట్లు కూడా ప్రకటించారు. కొత్తగా ఆరున్నర లక్షల రేషన్‌కార్డులు ప్రభుత్వం జారీ చేసే అవకాశముందని కూడా చెబుతున్నారు. ప్రజాపాలన దరఖాస్తులను కూడా గ్రామసభలో నిర్ధారించి రేషన్‌కార్డులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయంతీసుకుందని చెబుతున్నారు. రేషన్‌కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని కూడా ప్రకటన చేసింది. అయితే అర్హులైన వారికి మాత్రమే ఇవ్వాలని, అనవసరంగా ప్రజాధనం దుర్వినియోగం చేసేలా కేవలం కులగణన సర్వేపై ఆధారపడవద్దన్న సూచనలు ఎక్కువగా వినిపిస్తున్నాయి. మరి ఈ ప్రక్రియ సజావుగా సాగుతుందా? లేదా? అన్నది చూడాల్సి ఉంది.

గ్రామ సభల్లో ఎంపిక

ఈ నెల 26న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీ ప్రారంభమవుతాయని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం ఖమ్మం జిల్లాలో పర్యటించిన ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు నిష్పాక్షికంగా, పారదర్శకంగా అమలుచేస్తున్నామన్నారు. వ్యవసాయ భూములు ఉన్న ప్రతి రైతుకు ఎకరానికి రూ. 12,000, భూమిలేని నిరుపేద రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా ఏడాదికి రూ. 12,000 ఆర్థికసాయం అందజేస్తామని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు జారీ చేస్తామన్నారు. గ్రామసభలలో లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరుగుతుందని, ఇందులో ఎలాంటి అనుమానాలు పెట్టుకోవాల్సిన అవసరం లేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. లబ్ధిదారుల జాబితా ఎక్కడో రూపొందించకుండా, గ్రామసభలలోనే ఖరారు చేస్తామన్నారు. ఎర్రుపాలెంలో 50 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయడానికి చర్యలు చేపడతామన్నారు. చెరువులు, అడవులను రక్షిస్తూ ఎకో టూరిజం అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించామన్నారు. జమలాపురం వెంకటేశ్వర స్వామి ఆలయ సమీపంలో అర్బన్ పార్క్ అభివృద్ధి పనులు ప్రారంభించామన్నారు. పర్యాటకులను ఆకర్షించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు భట్టి విక్రమార్క వివరించారు. కొత్త రేషన్ కార్డులకు సంబంధించి ఇంకా ఎలాంటి జాబితాలు తయారు కాలేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. లబ్ధిదారుల జాబితా గ్రామాల్లోనే తయారవుతుందని పేర్కొన్నారు. ఎర్రుపాలెం మండలం బనిగండ్లపాడులో ఆదివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని భట్టి విక్రమార్క ప్రారభించారు. రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు ఇస్తామని భట్టి హామీ ఇచ్చారు. గ్రామసభల్లోనే లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందన్నారు. ప్రజలందరి సమక్షంలోనే నిష్పక్షపాతంగా, పారదర్శకంగా రేషన్ కార్డుల లబ్ధిదారులను ఎంపిక చేస్తారని చెప్పారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను గ్రామసభలలో నిష్పక్షపాతంగా ఎంపిక చేస్తారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మరోసారి స్పష్టం చేశారు. తెలంగాణలో మరోసారి రేషన్ కార్డుల దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం కానుంది. ఇప్పటికే ప్రజాపాలన ద్వారా ప్రభుత్వం దరఖాస్తులను తీసుకున్నప్పటికీ? వాటిపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. అయితే ఇటీవలే నిర్వహించిన కుటుంబ సర్వే ఆధారంగా? రేషన్ కార్డుల జారీ ప్రక్రియను ప్రారంభించినట్లు సర్కార్ ప్రకటించింది. ఈ సర్వే ఆధారంగానే ప్రాథమిక జాబితాలను సిద్ధం చేసింది.

## స్టీల్ ప్లాంట్ నిధులపై పలు సందేహాలు:బొత్స

విశాఖపట్నం జనవరి 20,

విశాఖ స్టీల్ ప్లాంట్కు 11,440 కోట్ల ఆర్థిక ప్యాకేజీని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడంపై వైసీపీ ఎమ్మెల్సీ, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ పలు సందేహాలు వ్యక్తం చేశారు.ప్రధాని నరేంద్ర మోదీ ఇటీవల విశాఖలో పర్యటించారని.. ఆ సమయంలో స్టీల్ ప్లాంట్ ప్రైవేటీ కరణపై ఆయన ఎందుకు మాట్లాడ లేదని కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నిం చారు. అందుకు సంబంధించి తమ కు ఎన్నో అనుమానాలున్నాయ న్నారు. ప్యాకేజీ ఇచ్చారని కూటమి నేతలు అంటున్నారని.. కానీ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆగిందని ఎం దుకు చెప్పడం లేదంటూ ప్రభుత్వా న్ని ఈ సందర్భంగా ఆయన ప్రశ్నిం చారు.అయితే స్టీల్ ప్లాంట్ ప్రైవేటీ కరణ చేసే ఉద్దేశ్యంతోనే ఈ ప్యాకేజీ ఇచ్చారని తమ అభిప్రాయని ఆయ న వ్యాఖ్యానించారు. ఎందుకు ఈ ముసుగులో మాటలు అంటూ కూటమి ప్రభుత్వంపై ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ మండిపడ్డారు. కర్ణాటక స్టీల్ ప్లాంట్కు 15 వేల కోట్లు ఇచ్చారని గుర్తు చేశారు.

## ఈ నెల 24 న ఫార్మసిస్ట్ పోస్టులకు జాబ్-మేళా 100 ఫార్మసిస్ట్ పోస్టుల భర్తీ

హైదరాబాద్, జనవరి 20

ఉస్మానియా యూనివర్సిటీ లోని ఎంప్లాయిమెంట్ బ్యూరో ఆధ్వర్యంలో అపోలో ఫార్మసీ ఆధ్వర్యంలో ఈ నెల 24 న ఉదయం 11 గంటలకు జాబ్ మేళా నిర్వహించనున్నది. ఉస్మానియా యూనివర్సిటీ, ఆర్ట్స్ కాలేజీ ఎదురుగా ఉన్న ఎంప్లాయిమెంట్ బ్యూరో కార్యాలయంలో ఈ జాబ్ మేళా నిర్వహించనున్నారు. అపోలో ఫార్మసీ లోని ఫార్మాసిస్టు, అసిస్టెంట్ ఫార్మసిస్ట్ లకు చెందిన 100 పోస్టులను ఈ జాబ్ మేళా ద్వారా భర్తీ చేయనున్నారు. డీ ఫారసీ, బీ ఫార్మసీ, ఎం.ఫార్మసీ, డిగ్రీ చేసిన 18 నుండి 35 సంవత్సరాల వయసు వారికి మాత్రమే ఈ జాబ్ మేళాలో అవకాశం కల్పిస్తున్నట్లు యూనివర్సిటీ ఎంప్లాయిమెంట్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (జఇఎ డఉః/ఓఅఅ)ఒక ప్రకటనలో తెలియజేసింది. రూ.11,000 నుండి రూ.25,000 వేలవరకు వేతనం ఉ ండే ఈ ఫార్మసిస్ట్ ఉద్యోగాలకు మరిన్ని వివరాలకు టి. రఘుపతి, ఊఖీ (ఖష్ట.ఔనీ.82476 56356) ను సంప్రదించాలని ఆ ప్రకటనలో కోరారు. విద్యార్హతల సర్టిఫికెట్ల జిరాక్స్ తో ఉస్మానియా యూనివర్సిటీ ఎంప్లాయిమెంట్ బ్యూరో,(జఇఎడఉః /ఓఅఅ )వద్ద నేరుగా జనవరి 24 న హాజరు కావాలని ప్రకటనలో పేర్కొన్నారు

## తిరువనంతపురం కోర్టు మరో కీలక తీర్పు.. ప్రియుడిని చంపిన కేసులో ప్రియురాలికి ఉరిశిక్ష

తిరువనంతపురం జనవరి 20

కేరళ రాజధాని తిరువనంతపురం కోర్టు మరో కీలక తీర్పు వెల్లడించింది. ప్రియుడిని చంపిన కేసులో ప్రియురాలికి ఉరిశిక్ష విధిస్తూ సంచలన తీర్పు ఇచ్చింది. 2022లో కేరళలో విషం కలిపిన కూల్‌డ్రింక్ ఇచ్చి ప్రియుడు శరోన్ రాజ్‌ను ప్రియురాలు గ్రీష్మ చంపిన ఘటన సంచలన సృష్టించింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. పూర్తి ఆధారాలు సేకరించి కోర్టుకు సమర్పించారు. ఆధారాలను పరిశీలించిన తిరవనంతపురం కోర్టు.. గ్రీష్మకు ఉరిశిక్ష విధిస్తూ కోర్టు వెలువరించింది. అంతేకాదు.. శరోన్ రాజ్ ను చంపేందుకు గ్రీష్మకు సహకరించిన బంధువుకు మూడేళ్ల జైలు శిక్ష విధించింది.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

తిరువతిరేణిగుంట మండలం కుక్కల దొడ్డి మామండూరు మధ్యలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగాఇంది. ప్రయివేటు బస్సు, కారు డీ కొన్న ఘటనలో ఇద్దరు మృతి చెందారు. పలువురికి గాయాలు గాయ్యాయి. మృతులు అంజలి దేవి (40), సందీప్ (45). వేగంగా ఢీకొనడంతో కారు నుజ్జునుజ్జు అయింది. పోలీసులు సంఘం స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.

## కోల్కతా ట్రైనీ హత్యాచార దోషికి శిక్ష ఖరారు

కోల్ కత్తాదేశంలో సంచలనం సృష్టించిన కోల్కతా ట్రైనీ డాక్టర్ హత్యాచారం కేసులో సీల్దా కోర్టు కీలక తీర్పు వెలువరించింది. దోషిగా తేలిన సంజయ్ రాయ్కి జీవితఖైదు విధిస్తూ తీర్పిచ్చింది. గతేడాది ఆగస్టు 9న ఆర్జీకర్ మెడికల్ కాలేజీలో వైద్య విద్యార్థిని అత్యాచారం, హత్యకు గురైంది. దీనిపై దేశవ్యాప్తంగా తీవ్ర నిరసనలు వ్యక్తమయ్యాయి. ఈ దారుణానికి ఒడిగట్టిన వారికి ఉరే సరైన నిర్ణయమని డిమాండ్లు వచ్చాయి

## హైడ్రా కార్యాలయంలో ప్రజావాణీ

హైదరాబాద్ బుద్ధభవన్ లోని హైడ్రా కార్యాలయంలో సోమవారం ప్రజావాణి మొదలయింది. చెరువులు, రహదారులు, పార్కులు, ప్రభుత్వ స్థలాల కబ్జా పై నగర వాసుల ఫిర్యాదులు స్వీకరించారు. నేరుగా హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ కు ఫిర్యాదులను ప్రజలుఎ అందజేసారు. అయన అక్కడికక్కడే సంబంధిత అధికారులతో చర్చించి.. చర్యాలకు ఆదేశాలు జారీ చేసారు.

# మళ్లీ ప్రారంభించేశారు..

# లోకేష్ భజన బ్యాచ్



విజయవాడ, జనవరి 20, ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు కాకముందే టీడీపీ నేతల టోన్ మారింది. నారా లోకేష్ ను ఉప ముఖ్యమంత్రిగా చేయాలని నేతలు డిమాండ్ చేస్తున్నారు. ఇది ఒకరకంగా భజన కార్యక్రమేనని పార్టీ కార్యకర్తలు ఎక్కువ మంది అభిప్రాయపడుతున్నారు. పదవుల కోసం నారా లోకేష్ ప్రాపకం కోసం ఈ రకమైన ప్రతిపాదనను తెస్తున్నారంటూ సోషల్ మీడియాలో టీడీపీ క్యాడర్ నుంచే కామెంట్స్ వినపడుతున్నాయి. నిజానికి కూటమి ప్రభుత్వం ఇంకా కుదురుకోలేదు. అనేక సవాళు ముందున్నాయి. ఈ సమయంలో ఇలాంటి చర్చకు తెరతీయడం అంటే కేవలం చిడతలు వేసే కార్యక్రమమేనంటూ కొందరు పోస్టులు పెడుతున్నారు. ఈ డిమాండ్ పై అప్పుడే జనసేన నేతలు స్పందిస్తున్నారు. తమ నేత పవన్ కల్యాణ్ ను ముఖ్యమంత్రిగా చేయాలని, కేంద్రమంత్రిగా చంద్రబాబు వెళ్లాలని వారు సూచిస్తున్నారు. నారా లోకేష్ డిప్యూటీ చీఫ్ మినిస్టర్ పదవికి అనర్హుడు కాదని కాదు. కానీ ఆయనకు చాలా వయసు ఉంది. ప్రస్తుతం ఉ ప ముఖ్యమంత్రిగా పవన్ కల్యాణ్ ఉన్నారు. లోకేష్ కు ఉప ముఖ్యమంత్రి పదవి ఇస్తే ఖచ్చితంగా జనసేన నేతలు నొచ్చుకుంటారు. అదే సమయంలో పవన్ కల్యాణ్ ఆలోచనల్లో కూడా మార్పు వచ్చే అవకాశముంది. కూటమి ప్రభుత్వం మరోసారి ఏర్పడాలని చంద్రబాబు భావిస్తున్నారు. వచ్చే ఎన్నికలకు కూడా కూటమితోనే వెళ్లాలన్నది చంద్రబాబు ఆలోచన. అయితే దానికి గండికొట్టే విధంగా టీడీపీ నేతలు వ్యవహరిస్తున్నారని క్యాడర్ భావిస్తుంది. సీనియర్ నేతలే ఇలా వ్యాఖ్యానిస్తుంటే ఇక కొత్తగా వచ్చే నేతల పరిస్థితి ఏంటన్న చర్చ పార్టీలో మొదలయింది. స్మూత్ గా వెళ్లే పాలిటిక్స్ ను సీనియర్ నేతలు చేజేతులా పక్కదారిపట్టించేలా ఉందంటున్నారు నిజానికి నారా లోకేష్ కు ఇప్పుడు ఉప ముఖ్యమంత్రిగా లేకపోయినప్పటికీ ఆయన అంతా తానే అయి వ్యవహరిస్తున్నారు. ఆయన మాట కాదని ఏ శాఖలో కూడా అధికారులు పనులు చేయని పరిస్థితి. అలాంటి సమయంలో మిత్రులతో వైరం పెంచుకునేలా ఇలాంటి వ్యాఖ్యానాలు పార్టీకి రాజకీయంగా ఇబ్బంది కలిగిస్తాయని అంటున్నారు. ఒకవేళ నిజంగా లోకేష్ ను ఉప ముఖ్యమంత్రిగా చేస్తే పవన్ కల్యాణ్ నొచ్చుకునే అవకాశాలు మెండుగా ఉన్నాయి. పవన్ ఎలాంటి నిర్ణయమైనా తీసుకునే అవకాశముంది. 2029 ఎన్నికల్లో గెలిస్తే అప్పుడు ఈ ప్రతిపాదన తెచ్చినా అర్థముందని, ఇప్పుడు ఈ డిమాండ్ తెచ్చి కొన్ని వర్గాలను కావాలని దూరం చేసుకునేలా వ్యవహరిస్తున్నారని అంటున్నారు. తొలుత కడప జిల్లా నేత శ్రీనివాసరెడ్డి ఈ ప్రతిపాదనను బహిరంగ సభలోనే చేశారు. ఆయన కూడా తన భార్యకు మంత్రి పదవి కోసమే చేశారని సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉ న్న చంద్రబాబు నాయుడుకు ఎప్పుడు ఏ నిర్ణయం తీసుకోవాలో తెలుసు. ఒకరు చెప్పినంత మాత్రాన, డిమాండ్ చేసినంత మాత్రాన తలొగ్గరు. ఇక తాజాగా డిప్యూటీ సీఎం పదవికి నారాలోకేష్ అర్హుడంటూ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కూడా ఇదే రకమైన ప్రకటన చేశారు. ఆయన కూడా మంత్రి పదవి కోసమే ఈ రకమైన కామెంట్స్ చేస్తున్నారంటున్నారు. డిప్యూటీ సీఎం చేయాలన్న ప్రతిపాదనను సమర్థిస్తున్నానని, యువగళం పాదయాత్రతో నాయకత్వాన్ని నిరూపించుకున్నారని, లోకేష్ నాయకత్వానికి ప్రజానీకం జైకొట్టిందని, లోకేష్ పేరును పరిశీలించాలని కోరుతున్నానని సోమిరెడ్డి భజన కార్యక్రమం బిగిన్ చేశారు. ఇది రాజకీయంగా తగదన్న సూచనలు వినిపిస్తున్నాయి.

# "శివ శివ" ఏమిటి పరధ్యానం..!?

# తనిఖీలు సరే చర్యలేవి..!.

### సమయపాలన పాటించని వైద్యులు...

### నాణ్యమైన వైద్యం ఎండమావెనా..?

వరంగల్ జనవరి 20,

శివుడి ఆజ్ఞ లేనిది చీమైనా కుట్టదు అన్న సామెత నిజమో అబద్ధమో తెలియదు గాని వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పర్యవేక్షణ లేకపోవడంతో వరంగల్ జిల్లాలో నకిలీ వైద్యుల బాగోతాలు మూడు పువ్వులు ఆరు కాయలు వలె నడుస్తుంది అన్న విమర్శలు జిల్లాలో జోరుగా వినిపిస్తున్నాయి తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రామీణ ప్రాంతాలలోని మారుమూల గ్రామాలకు చెందిన ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని లక్ష్యంతో చేస్తున్న ప్రణాళికలు క్షేత్రస్థాయిలో ఫలించటం లేదన్న అపోహ ప్రజల్లో నెలకొంది దానికి ప్రధానంగా జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా పనిచేస్తున్న అధికారి అండదండలతో ఈ తంతు సాగుతుందన్న ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి వరంగల్ జిల్లాలో 14 మండలాలు ఉండగా ఆయా మండలాలలో నెలకొన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య అధికారులు సమయపాలన పాటించకపోవడం పై గ్రామాలలో మండలాలలో ప్రజలు పెదవిరుస్తున్నారు ఇటీవల జిల్లా ఆరోగ్యశాఖ అధికారి జిల్లాలోని కొన్ని మండలాలలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేసి సమయపాలన పాటించాలని ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలని చేసిన సూచనలు ఎక్కడ అమలు కావటం లేదన్న అపవాదు ప్రజల్లో వినిపిస్తోంది కఠినమైన రీతిలో చర్యలు లేకపోవడంతో వైద్యాధికారి సూచనలను అధికారులతో పాటు ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న సిబ్బంది నిబంధనలను పాటించకపోవడంపై మండలాలలో తీవ్రమైన నిరసన వ్యక్తం అవుతుంది గతంతో పోలిస్తే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తెలంగాణ ప్రభుత్వం ఎంతో పటిష్టవంతంగా బలవపేతం చేస్తున్న వైద్య సేవలు మాత్రం మునుపటి కంటే మెరుగన్న రీతిలో ఉ ండటం లేదన్న విమర్శలు జిల్లా వ్యాప్తంగా వినిపిస్తున్నాయి తనిఖీలు సర్వసాధారణంగా జరుగుతుంటాయి అన్న అభిప్రాయం కిందిస్థాయి సిబ్బందిలో ఉండటంతో వాటిని పాటించేవారు ఎక్కడా కనిపించడం లేదన్న అభిప్రాయం ప్రజల వ్యక్తం అవుతుంది వీటికి తోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఉండే ఆరోగ్య ఉప కేంద్రాల పరిస్థితి పెనం మీద నుండి పొయ్యిలో పడ్డ సందంగా తయారైందని ఆయా గ్రామాల ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు యధా రాజా తథా ప్రజా అన్న రీతిలో వరంగల్ జిల్లాలోని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఉన్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు

తనిఖీలు సరే చర్యలేవి ?

వరంగల్ జిల్లాలో నకిలీ వైద్యులు విచ్చలవిడిగా ఆస్పత్రులను నిర్వహిస్తుండడంతో ప్రజలు తీవ్ర భయాందోళన వ్యక్తం చేస్తున్నారు వైద్యం నారాయను హరి అన్నారు పెద్దలు కానీ వైద్యులు ఆసుపత్రికి వచ్చిన ప్రజలను ముక్కు పిండి వివిధ పరీక్షల పేరుతో జేబులు ఖాళీ చేస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి జిల్లాలో ఎవరు నిజమైన వైద్యులు కాదో తెలవక మోసపోయే పరిస్థితి జిల్లాలో నెలకొందని ప్రజలు అనుకుంటున్నారు వరంగల్ జిల్లాలో నకిలీ ఎంబిబిఎస్ లా జోరు కొనసాగుతుండడంతో నాణ్యమైన వైద్యం అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అన్న చర్చ కొనసాగుతోంది ఈ క్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ను తనిఖీ చేసి వస్తున్నారే కానీ నాణ్యమైన వైద్య సేవలో నిర్వాహలలో జరుగుతున్న లోపాలపై దృష్టి సారించడం లేదని ప్రజలు చర్చించుకుంటున్నారు అదేవిధంగా జిల్లాలో నకిలీ ఎంబిబిఎస్ లో జోరుకు నిబంధనలు పాటించని ఆసుపత్రులపై చర్యలకు వైద్యాధికారి ముందుకు రాకపోవడంతో వారు తీరుపై ప్రజలు పెదవి విరుస్తున్నారు. అలాంటప్పుడు వరంగల్ జిల్లాలోని ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు ఎక్కడ అందుతాయని ప్రజలు నిలదీస్తున్నారు వరంగల్ జిల్లాలోని నర్సంపేట నల్లబెల్లి జిల్లాలోని ఇతర మండలాలలో నకిలీ వైద్యాధికారుల జోరు కొనసాగుతుండడంపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సరిగా స్పందించకపోవడం అధికారుల తీరు పట్ల ప్రజలు మండిపడుతున్నారు.

## కాళేశ్వరం జోన్ పరిధి పోలీసులకు క్రీడలు

### క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసం..

### రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడల్లో కూడా రాణించి మంచిపేరు తీసుకురావాలి:

### అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు

### జవహర్లాల్ నెహ్రూ క్రీడా మైదానంలో సందడి..

గోదావరిఖని:

తెలంగాణ రాష్ట్ర స్థాయి గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ పోటీలు కోసం క్రీడాకారుల ఎంపికకై కాళేశ్వరం జోన్ స్థాయి గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ పోటీలు పెద్దపల్లి జిల్లా గోదావరిఖని జవహర్ లాల్ నెహ్రూ మైదానంలో ఈరోజు రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఐజీ ఆదేశాల మేరకు అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు పోలీస్ అధికారులతో కలిసి ఘనంగా క్రీడలను ప్రారంభించారు.

అడ్మిన్ డీసీపి మాట్లాడుతూ....పోలీసులు శాంతిభద్రతల పరిరక్షణలో నిత్యం 24 చీ 7 విధినిర్వహణలో బిజీగా ఉ న్నప్పటికీ సిబ్బంది క్రీడల్లో పాల్గొనడం వారిలో నూతనోత్సాహాన్ని నింపుతుందన్నారు. ఆటల్లో గెలుపోటములనేవి సహజమన్నారు. గెలుపోటముల కంటే టీమ్ స్పిరిట్ గొప్పదన్నారు. క్రీడల్లో గెలుపు కంటే పాల్గొనడం/ పార్టిసిపేషన్ ముఖ్యమన్నారు. ఎల్లప్పుడు విధినిర్వహణలో ఉ ంటారని, అలాంటి నిర్విరామ విధులలో ఉన్న పోలీసులకు స్పోర్ట్స్ మరియు గేమ్స్ అనేవి నూతన ఉత్సాహంతో పాటు ఉ ల్లాసాన్ని కలిగిస్తుందని, సిబ్బందికి ఎల్లప్పుడు పని ఒత్తిడి తట్టుకోవడానికి, శక్తిని ఇవ్వడానికి ఈ క్రీడలు ఎంతో ఉ పయోగపడుతాయని ఈ క్రీడలు స్నేహపూర్వక వాతావరణంలో నిర్వహించు కోవాలని గెలుపోటములను ఏదైనా స్పూర్తిగా తీసుకోవాలని ఇక్కడ ఉత్తమ ప్రతిభ కనబరిచి కాళేశ్వరం జోన్ తరుపున రాష్ట్ర స్థాయిపోటీలలో పాల్గొని అక్కడ కూడా కాళేశ్వరం జోన్ కు అత్యధిక పతకాలు సాధించి మంచి పేరు తీసుకురావాలని కోరారు.

ఈ పోటీలు రామగుండం పోలీస్ కమిషనరేట్, కొమురంభీమ్ ఆసిఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల పోలీస్ టీమ్స్ మధ్య షటిల్ బ్యాట్మెంటన్, వాలీబాల్,కబడ్డీ, ఖో ఖో, బాస్కెట్ బాల్, హ్యాండ్ బాల్, స్విమ్మింగ్, తగ్గాఫర్, హై జంప్, లాంగ్ జంప్, షాట్ పుట్, డిస్కస్ త్రో, జవలిన్ మరియు అథెలిటిక్స్ క్రీడలు లలో సెలక్షన్ లు జరుగుతాయి.ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, ఏ ఆర్ ఏసీపీ లు ప్రతాప్, సుందర్ రావు, ఆర్ఐ లు దామోదర్, శ్రీనివాస్, వామన మూర్తి, మల్లేశం, సంపత్, ములుగు ఆర్ఐ సంతోష్ కుమార్, తదితరులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆన్లైన్ మోసాలతో జాగ్రత్తగా ఉండాలి.

కమాన్ పూర్: ఆన్లైన్ మోసాలతో జాగ్రత్తగా ఉండాలని షీ టీం ఇన్చార్జ్ ఏఎస్ఐ మల్లన్న మరియు మహిళా ఇన్చార్జెస్ స్నేహలత అన్నారు.సోమవారంరామగుండం సి.పి ఆదేశాల మేరకు, షి టీం ఇంచార్జ్ మల్లన్న ఆధ్వర్యంలో 8 ఇంక్లైన్ కాలనీ లోని శాంతినికేతన్ ఇంగ్లిష్ మీడియం హై స్కూల్ విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. దులో భాగంగా షీ టీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు ఆంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు.

# టీజీఆర్టీసీకి సంక్రాంతి బొనంజా

హైదరాబాద్, జనవరి 20, (

సంక్రాంతి పండుగొచ్చిందంటే చాలు.. తెలుగు రాష్ట్రాల్లో పెద్ద హీరోల సినిమాల సందడి కనిపిస్తుంటుంది. అందులోనూ ఇప్పుడు భారీ బడ్జెట్ సినిమాల జోరు నడుస్తుంది. కొన్ని సినిమాలు వంద నుంచి 5 వందల కోట్ల బడ్జెట్‌తో తీసి.. వేయి కోట్ల వసూళు రాబడుతుంటే.. మరికొన్ని మాత్రం చిన్న బడ్జెట్‌తో తీసినా వంద కోట్ల క్లబ్‌లో చేరి.. బ్లాక్ బాస్టర్ కొడుతున్నాయి. ఈ క్రమంలోనే.. ఈ సంక్రాంతి బరిలో టీజీఎస్ ఆర్టీసీ, ఏపీఎస్ ఆర్టీసీ నిలవగా.. టీజీఎస్ ఆర్టీసీ బ్లాక్ బాస్టర్ కొట్టింది. భారీ ఆదాయంతో ఏకంగా వంద కోట్ల క్లబ్‌లో చేరిపోయింది. ఏపీతో పోలిస్తే.. సుమారు పది రెట్లు అధిక ఆదాయాన్ని ఆర్జించినట్టు తెలుస్తోంది.సంక్రాంతి పండుగ టీజీఎస్ ఆర్టీసీకి కాసుల వర్షం కురిపించింది. ప్రయాణికుల రద్దీని, గతేడాది అనుభవాలన్నింటినీ దృష్టిలో ఉంచుకుని.. వీలైనన్ని ఎక్కువగా స్పెషల్ సర్వీసులు నడపటంతో.. బాగానే గిట్టుబాటు అయ్యింది. దీంతో.. ఈసారి టీజీఎస్ఆర్టీసీకి ఏకంగా రూ.112.46 కోట్ల ఆదాయం వచ్చినట్టు చెప్తున్నారు. అయితే.. గతేడాదితో పోలిస్తే ఈసారి ఆర్టీసీ ప్రత్యేక బస్సులను భారీగా పెంచింది. ఫలితంగా.. ఆదాయం కూడా అదే స్థాయిలో సమకూరినట్టు సమాచారం.2024 సంక్రాంతి పండుగ సందర్భంగా టీజీఎస్ ఆర్టీసీ 4962 ప్రత్యేక బస్సులను నడపగా.. రూ.98.49 కోట్ల ఆదాయం వచ్చింది. కాగా.. ఈసారి 5806 ప్రత్యేక బస్సులను నడిపించగా.. ఏకంగా రూ.112.46 కోట్ల ఆదాయం వచ్చినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది అదనంగా మరో 844 ప్రత్యేక బస్సులను నడిపింటంతో.. మరో రూ.14 కోట్లు ఎక్కువగా వచ్చినట్టు ఆర్టీసీ అధికారులు అభిప్రాయపడుతున్నారు.గత ఏడాది సంక్రాంతి 15వ తేదీన రాగా.. 10, 11, 12, 13, 14వ తేదీల్లో రద్దీ ఎక్కువగా ఉంది. ఈసారి పండుగ 14న రాగా 9, 10, 11, 12, 13 తేదీల్లో రద్దీ ఎక్కువగా ఉందని ఆర్టీసీ అధికారులు చెప్తున్నారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది ప్రయాణికుల సంఖ్య కూడా భారీగానే పెరిగినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. సుమారు 6 లక్షల మంది ప్రయాణికులు.. సొంతూళ్లకు వెళ్లినట్లు చెప్తున్నారు. సొంతూళ్లకు వెళ్లి తిరిగి వచ్చే ప్రయాణికుల సౌకర్యార్థం ఆర్టీసీ ఈ నెల 19, 20 తేదీల్లో కూడా ప్రత్యేక బస్సులను నడిపిస్తుంది. 17, 18 తేదీల్లోనూ స్పెషల్ సర్వీసులను నడిపించినప్పటికీ అనుకున్నంత మంది ప్రయాణించలేదని అధికారులు చెప్తున్నారు.ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణకు టీజీఎస్ ఆర్టీసీ స్పెషల్ సర్వీసులు నడిపించింది. కానీ.. తెలంగాణ కంటే ఏపీఎస్ ఆర్టీసీనే ఎక్కువ బస్సులను కేటాయించడంతో అక్కడి ప్రజలు ఏపీ బస్సుల్లోనే ప్రయాణిస్తున్నట్లు తెలుస్తోంది. అయినప్పటికీ.. టీజీఎస్ ఆర్టీసీకే ఎక్కువ ఆదాయం సమకూరినట్టు సమాచారం.

## ఉపాధ్యాయుడు పై దాడి చేయడం అమానుషం.

కమాన్ పూర్ ఉపాధ్యాయుడిపై దాడి చేయడం సమావేశం అని పి ఆర్ టి యు మండల అధ్యక్షుడు గసిగంటి రమేష్ అసోసియేట్ అధ్యక్షుడు రాజమౌళి గౌడ్ పేర్కొన్నారు. ఉ పాధ్యాయునిపై దాడికి నిరసనగా సోమవారం కమాన్ పూర్ పాఠశాలలో నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు.రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కంబాలపల్లి రాములు పై గత నెల 23న కొందరు వ్యక్తులు బడిలోకి చొరబడి విచక్షణారహితంగా మూక దాడికి పాల్పడిన ఘటనను ఉపాధ్యాయ సంఘాలు తీవ్రంగా ఖండించాయి దాడికి పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి ఆ దాడిని నిరసిస్తూ సోమవారం రాష్ట్ర శాఖ పిలుపుమేరకు పిఆర్టియు టిఎస్ కమాన్ పూర్ మండల శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేశారు

## ఢిల్లీకి బిల్లుల ఫిర్యాదులు

హైదరాబాద్, జనవరి 20,

అసలే కాంగ్రెస్ పార్టీ. అందరూ సీఎం క్యాండిడేట్లే. అధికారం ఉన్నా..అపోజిషన్‌లో ఉన్నా ఎవరి దారి వాళ్లదే. హస్తం పార్టీలో ఇదంతా కామన్. కాకపోతే ఇప్పుడు అధికారంలో ఉండటంతో ప్రతీ ఇష్యూ పెద్దగా కనిపిస్తోందట. అయితే అంతర్గత ప్రజాస్వామ్యం ఎక్కువగా అని చెప్పుకునే ప్రభుత్వ, పార్టీ పెద్దలు..తెలంగాణ క్యాబినెట్‌లో మంత్రులకు పూర్తి స్వేచ్ఛ ఉందంటూ పదే పదే స్టేట్మెంట్లు ఇస్తున్నారు. అయితే తమ పరిస్థితి ఏ మాత్రం బాలేదంటున్నారట కొందరు అమాత్యులు.ప్రధానంగా తమ శాఖల ద్వారా ఎమర్జెన్సీగా చేసే పనులకు కూడా బిల్లులు క్లియర్ కావడం లేదంటూ గగ్గోలు పెడుతున్నారు. దీంతో శాఖల రివ్యూలు చేసినప్పుడు మంత్రులకు ఇదే పెద్ద సమస్యగా మారుతోందట. ఈ విషయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లినా..ఆర్థికశాఖ మంత్రికి స్వేచ్ఛ ఉంది..ఆయన్నే అడగాలంటూ సమాధానం దాటవేస్తున్నారట. దీంతో ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క పరిస్థితి ముందు నుయ్యి వెనుక గొయ్యి లాగా తయారైందట. ఖజానాలో నిధులు లేక ఎవరికి బిల్లులు ఇస్తే ఏమవుతుందోనని ఆందోళనలో ఆర్థిక శాఖ అధికారులు డైలమాలో ఉన్నారట.ఏఐసీసీ ఆఫీస్ ఓపెనింగ్ సందర్భంగా హస్తిన వెళ్లిన నేతలు నేరుగా పార్టీ పెద్దల దగ్గర పంచాయితీ పెట్టారట. ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్‌తో ప్రత్యేకంగా సమావేశమైన తెలంగాణ మంత్రులు, ముఖ్యనేతలు..బిల్లులు పెండింగ్‌లో ఉండటంపై వివరించారట. ప్రభుత్వంలో కొన్ని శాఖల బిల్లులు క్లియర్ అవుతున్నప్పటికీ..మిగిలిన శాఖల్లో మాత్రం ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఫిర్యాదు చేశారట మంత్రులు. బిల్లుల చెల్లింపు ఆలస్యంతో తాము ఫేస్ చేస్తున్న సమస్యలపై కేసీ వేణుగోపాల్‌తో మొర పెట్టుకున్నారట.తెలంగాణ మంత్రులకు ఎదురైన పరిస్థితి గతంలో కర్నాటక సర్కారులో కూడా వచ్చిందట. అక్కడ కూడా కొన్ని శాఖలకు సంబంధించిన బిల్లులు క్లియర్ చేసి..మిగతా శాఖల బిల్లులు పెండింగ్‌లో పెట్టారట. ఆ రాష్ట్ర మంత్రులు కూడా ఢిల్లీకి వెళ్లి ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. అక్కడ మధ్యేమార్గంగా ప్రతీశాఖకు ప్రతీ నెల కొంత అమౌంట్ రిలీజ్ చేయాలని..ఆయా శాఖల బిల్లులు సంబంధిత మంత్రుల ఆమోదంతోనే క్లియర్ చేయాలనే కండీషన్ తీసుకొచ్చారట. సేమ్ అలాంటి విధానాన్ని తెలంగాణలో తీసుకురావాలని ..మంత్రులకు బిల్లులు రిలీజ్ చేయాలని సూచించారట కేసీ వేణుగోపాల్. బిల్లుల కోసం అధిష్టానం పెద్దకు మొర పెట్టుకున్న తెలంగాణ మంత్రులు కష్టాలు ఎంతవరకు పరిష్కారం అవుతాయో చూడాలి మరి.

## డివైడర్ ను ఢీకొన్న బైకు..వ్యక్తి మృతి

విజయవాడ జనవరి 20,

కృష్ణాజిల్లా పమిడిముక్కల మండలంలో సోమవారం ఉదయం ఘోర ప్రమాదం జరిగింది. విజయవాడ – మచిలీపట్నం జాతీయ రహదారిపై కెసిపి ఫ్లే ఓవర్ వద్ద బైక్ అదుపు తప్పి ఫ్లే ఓవర్ గోడను ఢీకొట్టడంతో జరిగిన ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందారు. మృతులు కాకినాడ జిల్లాకు చెందిన దాసరి నిమ్స్ చంద్రం(23)..ముక్త దుర్గ బాబు (24)గాపోలీసులు గుర్తించారు. కాకినాడ నుండి హైదరాబాదు వెళుతుండగా ఈ ప్రమాదం జరిగిందని, మంచు ప్రభావం, అతివేగం ప్రమాదానికి కారణమని పోలీస్ వర్గాలు తెలిపాయి. కేసు నమోదు చేసిన పమిడిముక్కల పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## కొమరవెల్లి లో పటిష్ట బందోబస్తు

సిద్దిపేట జనవరి 20,

శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈరోజు సోమవారం చిన్న పట్నం, చిన్న అగ్నిగుండాలు జరిగే తోట బావి వద్ద ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, హుస్నాబాద్ ఏసీపీ సతీష్, సిసిఎస్ ఎసిపి యాదగిరి, ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ను పరివేక్షించారు. మరియు బందోబస్తు నిర్వహించే అధికారులకు సిబ్బందికి పటిష్టమైన బందోబస్తు గురించి తగు సూచనలు సలహాలు చేశారు. చిన్న పట్నం చిన్న అగ్నిగుండాలకు వచ్చే భక్తులు కూడా పోలీసు వారి సలహాలు సూచనలు పాటించి ప్రశాంతంగా పండుగలు జరుపుకొని వెళ్లాలని సూచించారు. టెంపుల్ చుట్టూ ఆవరణము తోట బావి పదింతర ప్రాంతాలలో సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేయడం జరిగిందని 24బీ7 సీసీ కెమెరాలు మానిటర్ చేయడానికి ప్రత్యేక సిబ్బందిని నియమించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో చేర్యాల సిఐ శ్రీను, కొమురవెల్లి ఎస్ఐ రాజు, పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## అపరిచితుల వ్యక్తుల మాటలు నమ్మవద్దు, నమ్మి మోసపోయి జీవితాన్ని కోల్పోవద్దు

సిద్దిపేట జనవరి 20,సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలివిద్యానికేతన్ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ హ్యుమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి, మరియు అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మరియు మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుందిమహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాద్యత. చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు,

# విపరీతంగా పెరిగిన కొబ్బరి ధర...

రాజమండ్రి, జనవరి 20, మహా కుంభమేళాలో గోదావరి జిల్లాల కొబ్బరిని ఉపయోగిస్తున్నారు. దీంతో కురిడీ కొబ్బరికి రికార్డు స్థాయిలో ధరలు పలకడంతో కొబ్బరి రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కుంభమేళా గోదావరి జిల్లాల్లోని కొబ్బరి మార్కెట్‌కు పెద్ద వరంగా మారింది.



ప్రయాగ్ రాజ్ మహాకుంభమేళాలో గోదావరి కొబ్బరిని ఉపయోగిస్తోన్నారు. దీంతో రికార్డు స్థాయిలో ధరలు పెరిగి, కొబ్బరి రైతులకు లాభాన్ని తెచ్చిపెడుతోంది. దీంతో రైతుల్లో ఆనందం వెల్లువిరుస్తోంది. అంతేకాకుండా గోదావరి జిల్లాల కొబ్బరిని మహా కుంభమేళాలో ఉపయోగించడం మహా ప్రసన్నంగా రైతులు భావిస్తోన్నారు. దీంతో కుంభమేళా గోదావరి జిల్లాల్లోని కొబ్బరి మార్కెట్‌కు పెద్ద వరంగా మారింది.ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ కేంద్రంగా జరుగుతున్న ఈ మహాకుంభమేళాకు వస్తున్న భక్తులు నదీ మాతకు అర్పించేందుకు కురిడీ కొబ్బరిని వినియోగిస్తారు. దీంతో గోదావరి జిల్లాల కొబ్బరికి డిమాండ్ పెరిగింది. ఫలితంగా ధరలకు రెక్కలొచ్చి ధరలు రికార్డు స్థాయిలో పెరిగాయి. ఉమ్మడి గోదావరి జిల్లాల్లో దొరికే కురిడీ కొబ్బరి ఉత్తరాది రాష్ట్రాలకు ఎగుమతి అవుతుంది. ప్రతి ఏటా ఎగుమతి అవుతున్నప్పటికీ, ఈ ఏడాది మహా కుంభమేళా జరుగుతుండటంతో కొబ్బరి ఎగుమతులు విపరీతంగా పెరుగుతున్నాయి.దీంతో ఇప్పటి వరకు అంతంతమాత్రంగా ఉన్న ఈ కురిడీ రకం కొబ్బరికి ధర అనూహ్యంగా పెరిగింది. కొబ్బరి పంటకు కేరాఫ్ అడ్రస్‌గా కోనసీమ, పశ్చిమగోదావరి జిల్లాల్లో పంట ఎక్కువ ఉత్పత్తి అవుతోంది. కొబ్బరి మార్కెట్‌కు కేరాఫ్ అడ్రస్‌గా అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని అంబాజీపేట కొబ్బరి మార్కెట్‌లో కురిడీ కొబ్బరి 1000 కాయల ధర రూ.17 వేలు నుంచి రూ.20 వేల వరకూ పలుకుంది. పాతకాయలో గండేరా రకం 1000 కొబ్బరి కాయల ధర రూ.20 వేలు వరకు ఉంది.దీనిలో గటగట రకం రూ.17,500 వరకు ఉండగా, కొత్త కాయలో గండేరా రకం రూ.19 వేలు, గటగటా రకం రూ.16 వేలుగా ఉంది. కురిడీ కొబ్బరి మార్కెట్ చరిత్రలో గండేరా రకం 1000 కొబ్బరి కాయలకు రూ.20 వేల పలకడం ఇదే తొలిసారి. 2016లోని కుంభమేళా సందర్భంగా 1000 కొబ్బరి కాయలు రూ.18 వేలు మాత్రమే ఉండేది. ఇదే ఇప్పటి వరకు గరిష్ఠ ధరగా ఉంది. అయితే ఈ రికార్డుకు బ్రేక్ పడి ఇప్పుడు ఏకంగా రూ.20 వేలు దాటుతోంది.ఉత్తరాది రాష్ట్రాల్లో నదీమ్మ తల్లికి భక్తులు నేరుగా కొబ్బరి కాయలు అర్పిస్తుంటారు. కురిడీ కొబ్బరి అధికంగా ఉత్పత్తయ్యే తమిళనాడు, కేరళలో సైతం ఉత్పత్తి తగ్గడంతో గోదావరి జిల్లాల కురిడీ కొబ్బరి ఎగుమతులు పెరిగాయి. రోజుకు రూ.8 లక్షల విలువ చేసే కురిడీ కొబ్బరి 20కి పైగా లారీల్లో ఎగుమతి అవుతోన్నాయి. సాధారణంగా జరిగే ఎగుమతులకు కుంభమేళా తోడవ్వడంతో ఎగుమతులు పెరుగుతున్నాయని, దీంతో కురిడీ కొబ్బరికి ధర పెరిగిందని మార్కెట్ నిపుణులు తెలుపుతున్నారు.మార్కెట్‌లో కొబ్బరికి మంచి ధర రావడంతో రైతుల్లో, వ్యాపారుల్లో ఆనందం నెలకొంది. ఎనిమిదేళ్ల తరువాత కురిడీ కొబ్బరి ధర రూ.20 వేలకు తాకడంతో శుభపరిణామంగా రైతులు ఫీలవుతున్నారు. మహా కుంభమేళాలో డిమాండ్ పెరగడం, తమిళనాడు, కేరళ నుంచి ఉత్పత్తి తగ్గడంతో గోదావరి జిల్లాల కురిడీ కొబ్బరి ధర పెరగడానికి కారణం అయింది. రాష్ట్రం నుంచి మహా కుంభమేళాకు కొబ్బరి కాయలు వెళ్లడంతో కాసులు కురవడం, దేవుని చెంతకు చేరడం మహా ప్రసన్నంగా రైతులు భావిస్తున్నారు. 2027లో జరగబోయే గోదావరి పుష్కరాల్లో కూడా గోదావరి జిల్లాల కొబ్బరే సరఫరా కానున్నట్లు రైతులు చెబుతున్నారు.

# వేమిరెడ్డి రూట్ మారుతోందా...

నెల్లూరు, జనవరి 20, నెల్లూరు జిల్లాలో బలమైన నేతగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆవిర్భవించారు. 2019 ఎన్నికలకు ముందే జగన్ పార్టీలో ఆయన చేరి రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికయ్యారు. తర్వాత 2019 నుంచి 2024 వరకూ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వైసీపీలో కీలకంగానే వ్యవహరించారు. రాయలసీమలోని కొన్ని జిల్లాలకు జగన్ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని సమన్వయ కర్తగా కూడా నియమించారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి నెల్లూరు జిల్లాలో మంచి పేరుంది. ఆయన తన సేవా కార్యక్రమాలతో జనంలో పాపులర్ అయ్యారు. దీనికి తోడు ఆర్థికంగా బలమైన కుటుంబం కావడం కూడా జగన్ పార్టీ చేరదీసిందనే చెప్పాలి. అయితే వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి 2024 ఎన్నికలకు ముందు వరకూ వైసీపీలో ఉన్నా తర్వాత ఆయన అందులో కంఫర్ట్ గా లేరు.తాను చెప్పిన వారికే నెల్లూరు పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో శాసనసభ సీట్లు ఇవ్వాలని జగన్ వద్ద షరతు పెట్టారు. అయితే అందుకు జగన్ అంగీకరించలేదు. దీంతో వెంటనే వేమిరెడ్డి జగన్ ను వదలి జెండా మార్చారు. నెల్లూరులో అప్పటికే బలహీనంగా ఉన్న టీడీపీ వేమిరెడ్డిని సాదరంగా ఆహ్వానించింది. ఆయనకు నెల్లూరు పార్లమెంటు సీటు, ఆయన సతీమణి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి కోవూరు అసెంబ్లీ టిక్కెట్ ఇచ్చారు. ఇద్దరూ మొన్నటి ఎన్నికల్లో విజయం సాధించారు. వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి టీటీడీ పాలకమండలిలో సభ్యురాలిగా కూడా నియమించారు. అయినా వేమిరెడ్డిలో ఎక్కడో ఏదో తేడా కొట్టినట్లు కనిపిస్తుంది. నిన్న ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఈ విషయం స్పష్టమయింది. టీడీపీ స్థానిక నేతలకు, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి మధ్య సఖ్యత లేదని గత కొన్ని రోజుల నుంచి వార్తలు వస్తున్నాయి. అనేక విషయాల్లో అభిప్రాయ బేధాలు నేతలతో ఆయనకు ఉన్నట్లు కథనాలు కూడా ప్రచురితమయ్యాయి. కానీ ఇద్దరూ వైసీపీ నుంచి వచ్చారు కనుక టీడీపీలో తమకు ప్రాధాన్యత దక్కుతుందని భావించారేమో. కానీ వారు ఆశించనంత ప్రయారిటీ లభించకపోవడం, లోకల్ టీడీపీ లీడర్లు పెత్తనం చేస్తుండటం వేమిరెడ్డి వర్గాన్ని కొంత ఇరుకున పెట్టిందంటున్నారు. అందుకే వేమిరెడ్డి గత కొంత కాలంగా అసంతృప్తిగా ఉన్నారని టీడీపీ అనుకూల మీడియాలోనే వార్తలు వచ్చాయి. అయితే పార్టీ నుంచి వెళ్లి పోయే పరిస్థితుల్లో లేవని అందరూ సరిపెట్టుకున్నారు. అధినాయకత్వం కూడా దీనిపై పెద్దగా దృష్టి పెట్టలేదు. తాజాగా ఎన్టీఆర్ వర్ధంతి రోజున ఈ విషయం మరోసారి స్పష్టమయింది. ఆంధ్రప్రదేశ్ లో మీడియా రెండు వర్గాలుగా విడిపోయిన సంగతి అందిరికీ తెలిసిందే. ప్రముఖ పత్రికలు చంద్రబాబుకు మద్దతు పలుకుతుండగా, సాక్షి సొంత పత్రిక కావడంతో సహజంగా జగన్ వైపే ఉంటుంది. ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడమే ఈ పత్రికల్లో చూస్తుంటాం. అంతేకాదు.. ఒకరికి సంబంధించిన ప్రకటనలు మరొకరికి ఇచ్చే పరిస్థితి కూడా లేదు. కానీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా సాక్షికి ఫుల్ పేజీ యాడ్ ఇవ్వడం ఇప్పుడు పార్టీలో చర్చనీయాంశమైంది. చర్చ మాత్రమే కాదు దుమారమే రేపాయి. సాక్షిలో కూడా ఈ ప్రకటన ప్రధానంగా ప్రచురితం కావడంతో అనేక అనుమానాలు తావిస్తున్నాయి. ప్రకటనలో లోకేష్, చంద్రబాబును పొగుడుతూ ఉన్న ప్రకటన చేసినప్పటికీ అది సాక్షిలో రావడమే ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో హాట్ టాపిక్ అయింది. వేమిరెడ్డిపై పార్టీ నేతల్లో మరింత అనుమానాలు పెరగడానికి కారణమయ్యాయని పార్టీ వర్గాలనుంచి అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తోంది.

## సంస్కారం లేని జీవితం వ్యర్థం

### రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సంస్కృతిక శాఖల మంత్రి "జూపల్లి కృష్ణారావు"

హైదరాబాద్, జనవరి 20,

సంస్కారం లేని జీవితం వ్యర్థమని, సమాజంలో చదువుకోకపోతే వినాశనం తప్పదని, గ్రంథాలయాలతో సమాజంలో నూతన మార్పు తీసుకురావచ్చని దానికి విద్య ఎంతో అవసరమని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సంస్కృతిక శాఖల మంత్రి "జూపల్లి కృష్ణారావు" స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆహ్వానం మేరకు గ్రేడ్ వన్ శాఖ గ్రంథాలయ అభివృద్ధి నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ సభకు మంత్రి జూపల్లి, ఎమ్మెల్సీ కోదండరామిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి స్థానిక మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్గా ప్రమాణ స్వీకారం చేసిన చైర్మన్ కే మదన్మోహన్ రెడ్డి తదితర పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఏర్పాటుచేసిన సభను ఉద్దేశించి మంత్రి జూపల్లి కృష్ణారావు కీలక వ్యాఖ్యలు చేశారు. సమాజంలో గ్రంథాలయాల పాత్ర ఎంతో ముఖ్యమని మంత్రి అన్నారు. సమాజంలో ఎన్నో అవలక్షణాలు దుర్మార్గాలు నిత్యం చోటుచేసుకుంటున్న సమాచారాన్ని మీడియా ద్వారా తెలుసుకుంటున్నామని ఇది అత్యంత బాధాకరమని అన్నారు. దీనికి అన్నింటికీ కారణం చదువు లేకపోవడమే అని అన్నారు. విద్య వ్యాప్తి చెందితే సమాజం సుభిక్షంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. అందుకే తాను తన నియోజకవర్గంలో విద్యా వైద్యానికి 80% నిధులను కేటాయిస్తానని ఆ తర్వాతే మిగతా పనులను చూస్తానని స్పష్టం చేశారు. సంస్కారం లేని జీవితం విద్య రెండు వ్యర్థమని అన్నారు. చదువుతోపాటు సంస్కారం కూడా నేర్పించాలని సమాజానికి సూచించారు. సంస్కారం లేకుండా సమాజంలో సంస్కృతి సంప్రదాయాలు నిర్వీర్యం అయిపోయాయని అన్నారు. దీనికి ఫలితమే మనం రోజు మీడియాలో జరిగే దుర్మార్గాలు చదువుతున్నామని అన్నారు. వాట్సప్ ఫేస్బుక్ పలు సామాజిక మాధ్యమాలలో నిత్యం మంచి కన్నా చెడే ఎక్కువ ప్రభావితం చేస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. సమాజంలో వేగవంతంగా మార్పు రావాలంటే విద్యను ప్రోత్సహించి గ్రామీణ ప్రాంతాలలో కూడా గ్రంథాలయాలు వెలిసేలా చూడాలని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా డిజిటలైజేషన్ చేయడం గొప్ప పరిణామం దానికి ప్రభుత్వ ప్రోత్సాహం ఉంటుందని అన్నారు. షాద్ నగర్ గ్రంథాలయానికి తన శాఖ తరపున 5 లక్షల రూపాయలు కేటాయిస్తున్నట్లు ఈ సందర్భంగా ప్రకటించారు. ధైర్యవంతులు, సాహసశీలులు, పోరాటయోధులు, స్వతంత్ర సమరయోధులు, ఉద్యమకారుల చరిత్ర గురించి తెలిసే పుస్తకాలు సమాజంలో ఎక్కువగా రావాలని వాటిని చదవాలని సూచించారు. సమాజంలో చిన్న చిన్న విషయాలకు యువత అఘైత్యాలకు పాల్పడుతుందని గుర్తు చేశారు. దీనివల్ల చదువుల్లో ఫెయిల్ అయితే ఆత్మహత్యలు చేసుకోవడం ప్రేమ వికటిస్తే చౌకు పాల్పడడం, లేదా చంపడం లాంటి అవ లక్షణాలు సమాజంలో కనిపిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కోట్లు ఖర్చుపెట్టి మహాను భావుల విగ్రహాలు పెడుతున్నామని కానీ వారి ఆశయాలను మాత్రం పాటించడం లేదని విచారం వ్యక్తం చేశారు. సమాజంలో జీవన విధానం ప్రస్తుతం ధ్వంసం అవుతుందని దీని నుండి బయటపడాల్సిన అవసరం ఉందన్నారు. జీవితాన్ని మంచి ప్రణాళికలతో ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. 90 శాతం మంది అప్పుల కొలిమిలో కూలిపోతున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సమాజంలో పౌరుల అలవాట్లు మారాల్సిన అవసరం ఉదన్నారు. ఆడంబరాలకు ఆర్భాటాలకు వెళ్లి ఆర్థిక విధ్వంసానికి గురికావుకూడదని అన్నారు.

# ఏపీలో భూముల రీ సర్వే

ఒంగోలు, జనవరి 20, (ఏపీలో భూముల రీ సర్వే మళ్లీ షురూ అయింది. ప్రతి మండలంలోనూ ఎంపిక చేసిన ఒక గ్రామంలోనూ ప్రభుత్వ భూముల్ని కొలుస్తున్నారు. జనవరి 10వ తేదీ నుంచే ఈ ప్రక్రియ నడుస్తోది. ఇక ఈనెల 20వ తేదీ నుంచి ప్రైవేట్, వ్యవసాయ భూములను కొలువనున్నారు.రాష్ట్రంలో భూముల రీ సర్వే మళ్లీ మొదలైంది. జనవరి 10వ తేదీ నుంచి సర్కార్ భూముల లెక్కలను తీస్తున్నారు. పక్కాగా కొలుస్తూ రికార్డు చేస్తున్నారు. ఇందుకోసం ప్రతి మండలంలోనూ ఎంపిక చేసిన ఒక గ్రామాన్ని ఎంచుకున్నారు. అయితే ఇక జనవరి 20ప్రైవేట్, వ్యవసాయ భూములకు కొలతలు వేయనున్నారు. ఈ మేరకు రెవెన్యూ యంత్రాంగం రంగం సిద్ధం చేసింది.భూముల రీసర్వేకు సిద్ధమైన నేపథ్యంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి కీలక ప్రకటన చేశారు. భూ యజమానుల సమక్షంలోనే రీసర్వే చేస్తామని స్పష్టం చేశారు. హద్దుల విషయంలో సరైన స్పష్టత ఇస్తామని చెప్పారు. యజమానులు భూమి వద్దకు వచ్చి హద్దులు చూపించేందుకు 3 సార్లు అవకాశం కల్పిస్తామని వెల్లడించారు. కొలుతల సమయంలో యజమాని రాకుంటే? వీడియో కాల్ ద్వారా ప్రక్రియను పూర్తి చేస్తామని క్లారిటీ ఇచ్చారు. ప్రత్యేకంగా వాట్సాప్ గ్రూప్‌ల ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు సమాచారం అందజేస్తామని వివరించారుగత వైసీపీ ప్రభుత్వ హయాంలోనే ఏపీలో భూముల రీసర్వే చేపట్టారు. అయితే ఇందులో అనేక అక్రమాలు చోటు చేసుకున్నాయని కూటమి ప్రభుత్వం చెబుతోంది. వీటిని సరి చేసేందుకే భూములను రీసర్వే చేయనున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసింది. అయితే ప్రస్తుతం జరగబోయే సర్వేకు సంబంధించిన ముఖ్య వివరాలు ఇక్కడ చూడండి?.వైసీపీ



ప్రభుత్వంలో రీసర్వే చేయగా అనేక లోపాలు ఉన్నాయని కూటమి ప్రభుత్వం గుర్తించింది. గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి? దరఖాస్తులను స్వీకరించింది.

రెవెన్యూ సదస్సుల్లో లక్షా 80 వేలకు పైగా ఫిర్యాదులు వచ్చాయని ఏపీ ప్రభుత్వం తెలిపింది. ముఖ్యంగా 22-ఎ జాబితాలో అక్రమంగా ప్రజల భూములను చేర్చారని గుర్తించింది. ఈ లోపాలన్నింటిని సరి చేసేందుకు పకడ్బందీగా భూముల రీసర్వే చేయాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది.

ముందుగా ప్రభుత్వ భూములను కొలిచేందుకు జనవరి 10వ తేదీ నుంచి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలోని ప్రతి మండలంలోనూ ఎంపిక చేసిన ఒక గ్రామాన్ని ఎంచుకున్నారు. ఈ గ్రామాల్లో సర్వే నడుస్తోంది.

జనవరి 20వ తేదీ నుంచి ప్రైవేట్, వ్యవసాయ భూముల్లో రీసర్వే చేపడుతారు. ప్రతి మండలంలో ఎంపిక చేసిన గ్రామంలో పైలట్ ప్రాజెక్టు కింద రీ-సర్వే ప్రారంభిస్తారు.

గ్రామాన్ని బ్లాకులుగా విభజించి రీసర్వే కార్యక్రమాన్ని చేపట్టనుంది. ప్రతి బ్లాక్ లో 250 ఎకరాలకు మించుకుండా చర్యలు చేపట్టనున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ చెప్పారు.

ప్రతి బ్లాక్‌కు ఇద్దరు సర్వేయర్లు, వీఆర్వో, ఒక వీఆర్‌ఏ ఉంటారు. ఈ బృందం సర్వే నంబర్ల ఆధారంగా భూముల యజమానులతో వాట్సప్ గ్రూప్ క్రియేట్ చేయనుంది. ఈ గ్రూప్‌ల ద్వారా ఎప్పుకికప్పుడు సమాచారం అందిస్తారు.

భూ యజమానుల సమక్షంలోనే రీ-సర్వే చేయనున్నారు. ఇదే విషయాన్ని మంత్రి అనగాని వెల్లడించారు. హద్దుల గుర్తింపు విషయంలో జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలిపారు. భూ యజమాని ఫీల్డ్ వద్దకు రాకపోతే? వీడియో కాల్ ద్వారా హద్దులు చూపించే అవకాశం ఉండనుంది.

గతంలో నిర్వహించిన సర్వేలో ఏకపక్షంగా సర్వే చేశారని..అనేక తప్పులు దొర్లాయని.. అలాంటి పరిస్థితి ప్రస్తుత సర్వేలో ఉండొద్దని అధికారులకు ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలను ఇచ్చింది.

గతంలో జరిపిన రీసర్వే ఫిర్యాదులను పరిష్కరించాలని ఏపీ సర్కార్ నిర్ణయించింది. వాటన్నింటినీ కూడా పరిష్కరించి కొత్త పాస్ పుస్తకాలు ఇవ్వనుంది.

గతంలో మాదిరిగా కాకుండా పాస్ బుక్ రూపం కూడా మార్చాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పాస్ పుస్తకంపై రాజముద్రతోపాటు క్యూర్ కోడ్ ఉండనుంది.

# లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ కెప్టెన్‌గా రిషభ్ పంత్



ఐపీఎల్-2025 సీజన్ ముంగిట లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ నుంచి కీలక ప్రకటన వచ్చింది. ఐపీఎల్ చరిత్రలో అత్యధిక ధర వెచ్చించి సొంతం చేసుకున్న రిషభ్ పంత్‌ను కెప్టెన్ నియమిస్తున్నట్లు ఫ్రాంఛైజీ తెలిపింది. పంత్‌కు సారథ్య బాధ్యతలు అప్పగించినట్లు సోమవారం కోల్‌కతాలో జరిగిన ఓ కార్యక్రమంలో ఫ్రాంఛైజీ యజమాని సంజీవ్ గొయెంకా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పంత్ కూడా గొయెంకాతో కలిసి పాల్గొన్నాడు.

గతేడాది నవంబర్‌లో జరిగిన మెగా వేలంలో పంత్‌ను లఖ్‌నవూ ఏకంగా రూ.27 కోట్లకు దక్కించుకున్న సంగతి తెలిసిందే. ఢిల్లీ సారథిగా బాధ్యతలు నిర్వర్తించిన అతడిని లఖ్‌నవూ కెప్టెన్సీని అప్పగించేందుకే అంత మొత్తం పెట్టిందని వార్తలొచ్చాయి. నికోలస్ పూరన్ కూడా కెప్టెన్సీ రేసులో ఉన్నట్లు ప్రచారం జరిగినా పంత్ వైపే యజమాన్యం మొగ్గుచూపింది.

'రిషభ్ పంత్ ఐపీఎల్‌లో అత్యంత విలువైన ఆటగాడు మాత్రమే కాదు అత్యుత్తమ ఆటగాడు. ప్రస్తుతం ఐపీఎల్‌లో మహేంద్రసింగ్ ధోనీ, రోహిత్ శర్మను విజయవంతమైన కెప్టెన్లు అని చెబుతారు. నా మాటలు గుర్తుంచుకోండి. 10-12 ఏళ్ల తర్వాత పంత్ కూడా వారి సరసన చేరుతాడు' అని సంజీవ్ గొయెంకా పేర్కొన్నారు.

# గిల్‌కు వైస్ 'కెప్టెన్సీ' భవిష్యత్తు కోసమే ఈ నిర్ణయం: అశ్విన్



ఛాంపియన్స్ ట్రోఫీ 2025 కోసం జట్టును ప్రకటించిన సమయంలో వైస్ కెప్టెన్సీపై తీవ్ర స్థాయిలో చర్చ జరిగింది. చివరికి రోహిత్ శర్మకు డిప్యూటీగా శుభ్‌మన్ గిల్ (%ాష్ట్రబఎఖఅ +అశ్రీశ్రీ%)ను నియమిస్తూ జట్టును వెల్లడించింది. దీంతో భవిష్యత్తులో వన్డే జట్టును నడిపించే అవకాశం తొలుత గిల్‌కే ఇస్తారన్న ప్రచారం మొదలైంది. గతేడాది జింబాబ్వేతో టీ20 సిరీస్‌కు గిల్ సారథ్యంలో భారత్ వెళ్లిన సంగతి తెలిసిందే. శ్రీలంకతో జరిగిన వన్డే, టీ20 సిరీస్‌లకూ వైస్ కెప్టెన్‌గా ఉన్నాడు. పేలవ ఫామ్‌తో జట్టులో స్థానంతోపాటు ఉప నాయకత్వమూ కోల్పోయాడు. ఇప్పుడు మళ్లీ గిల్‌కు వన్డేల్లో వైస్ కెప్టెన్సీ దక్కింది. ఎందుకు అతడికి ఆ బాధ్యతలు అప్పగించామనేది కూడా చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ వివరణ ఇచ్చాడు. ఈ క్రమంలో భారత మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ మేనేజ్‌మెంట్ నిర్ణయాన్ని అభినందించాడు. భవిష్యత్తును అంచనా వేసి గిల్‌కు అవకాశం ఇచ్చినట్లు విశ్లేషించాడు.

''ఇప్పుడు ఛాంపియన్స్ ట్రోఫీకి ప్రకటించిన జట్టులో శుభ్‌మన్ గిల్‌కు కాకుండా.. ఇతర క్రికెటర్లలో ఎవరికి వైస్ కెప్టెన్సీ అప్పగించవచ్చనేది మీరు చెప్పండి? ఇక్కడ నేను గిల్‌కు ఇవ్వడం సరైందా? కాదా? అనేది మాట్లాడటం లేదు. గతంలో కొన్ని సిరీసుల్లోనూ అతడు ఉపనాయకుడిగా వ్యవహరించాడు. కాబట్టి, అతడికి ఇవ్వడం సరైనదే అనే వాదనా ఉంది. టెస్టుల్లోనూ వైస్ కెప్టెన్సీ చేసినట్లు గుర్తు. భవిష్యత్తులో తమ నాయకుడు ఎవరు ఉండొచ్చనే అంశంపై మేనేజ్‌మెంట్ ఆలోచించి ఉండొచ్చు. అందుకే, ఇప్పుడీ నిర్ణయం తీసుకొని ఉంటుందని భావిస్తున్నా'' అని అశ్విన్ పేర్కొన్నాడు.

ఒకవేళ అదే జరిగి ఉంటే..

''శుభ్‌మన్ గిల్‌ను వైస్ కెప్టెన్‌గా ప్రకటించడంతో ఫైనల్ %శ×%లో అతడికి చోటు దక్కడం ఖాయమే. ఇంగ్లండ్‌తో టీ20 సిరీస్‌కు సూర్య )కు డిప్యూటీగా అక్షర్ పటేల్‌ను ఎంపిక చేసింది. ఛాంపియన్స్ ట్రోఫీ విషయానికొచ్చేసరికి రవీంద్ర జడేజాతోపాటు అక్షర్ పటేల్ తుది జట్టులో స్థానం కోసం పోటీలో ఉన్నాడు. వీరిద్దరిలో ఒకరికే అవకాశం రావచ్చు. వికెట్ కీపర్లుగా రిషభ్ పంత్, కేఎల్ రాహుల్‌ను తీసుకుంది. కేఎల్ తాత్కాలికంగానే కీపింగ్ బాధ్యతలు చేపడుతున్నాడు. వీరిద్దరూ ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్‌లు ఆడతారు. భవిష్యత్తులో శుభ్‌మన్ గిల్ కెప్టెన్ అయితే విరాట్, బుమ్రా నుంచి సూచనలు, సలహాలు తీసుకోవాలి. అప్పుడే నాయకుడిగా మరింత రాటుదేలేందుకు అవకాశం ఉంది'' అని అశ్విన్ వెల్లడించాడు.

# షమి సిద్ధమవుతున్నాడు



కోల్‌కతా: 14 నెలల సుదీర్ఘ విరామం తర్వాత తిరిగి భారత జట్టు తరఫున ఆడేందుకు సీనియర్ పేసర్ మహమ్మద్ షమి సిద్ధమవుతున్నాడు. గాయం, శస్త్రచికిత్స కారణంగా 2023 వన్డే ప్రపంచకప్ ఫైనల్ తర్వాత అతను జట్టుకు దూరమైన సంగతి తెలిసిందే. ఇటీవల దేశవాళీల్లో ఆడి ఫిట్‌నెస్, ఫామ్ నిరూపించుకున్నాడు. ఇప్పుడు ఇంగ్లాండ్‌తో టీ20లతో పాటు వన్డే సిరీస్, ఛాంపియన్స్ ట్రోఫీ జట్టులో చోటు దక్కించుకున్నాడు. ఓ వైపు బుమ్రా గాయంతో ఇబ్బంది పడుతుండటంతో ఇప్పుడు దృష్టంతా షమీపైనే కేంద్రీకృతమైంది. ఈ నేపథ్యంలో ఆదివారం ప్రాక్టీస్ సెషన్‌లో షమి చెమటోడ్చాడు. ఎడమ మోకాలికి పట్టీతోనే కనిపించిన అతను గంటకు పైగా బౌలింగ్ సాధన చేశాడు. వార్మప్ చేసి నెమ్మదిగా ప్రాక్టీస్ మొదలెట్టిన అతను.. బౌలింగ్ కోచ్ మోర్కెల్ నేతృత్వంలో సాధనను ముమ్మరం చేశాడు. అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, ధ్రువ్ జురెల్ లాంటి కుర్రాళ్లకు పూర్తిస్థాయిలో బౌలింగ్ చేశాడు. మంచి లయ మీద కనిపించాడు. ఫిజియో, ట్రైనింగ్ అండ్ కండీషనింగ్ కోచ్ సహాయం లేకుండానే ఏకబిగిన 45 నిమిషాల పాటు బౌలింగ్ చేశాడు. మరోవైపు ఆదివారం విశ్రాంతి తీసుకున్న ఇంగ్లాండ్ జట్టు సోమవారం ప్రాక్టీస్ చేయనుంది. బుధవారం ఈడెన్ గార్డెన్స్‌లో తొలి టీ20 జరుగుతుంది.



# మళ్లీ బుమ్రా ప్రస్తావన.. ఈసారి క్రిస్ మార్టిన్ క్షమాపణలు

: రెండు రోజుల పాటు నిర్వహించిన తమ కాన్సర్ట్‌ను కాసేపు మధ్యలోనే ఆపేయాల్సిన పరిస్థితి కోల్డ్‌ప్లే సింగర్ క్రిస్ మార్టిన్‌కు ఎదురైంది. నవీ ముంబయిలోని డీవై పాటిల్ స్టేడియం వేదికగా ఆదివారం రాత్రి రెండోసారి కాన్సర్ట్ జరిగింది. ఈసందర్భంగా స్టార్ క్రికెటర్ జస్‌ప్రీత్ బుమ్రా బౌలింగ్ క్లిప్‌ను ప్రదర్శించేందుకు కాన్సర్ట్‌కు కాస్త బ్రేక్ ఇవ్వడం గమనార్హం. 2024లో ఇంగ్లండ్ బ్యాటర్ ఓలీ పోప్‌ను యార్కర్‌తో బుమ్రా క్లీన్‌బౌల్డ్ చేశాడు. ఇప్పుడు ఈ వీడియో క్లిప్‌ను మార్టిన్ బ్యాండ్ ప్రదర్శించింది. అసలు ఎందుకు ఇలా చేయాల్సి వచ్చిందో తెలుసుకుందాం.

ఆదివారమే కాకుండా.. శనివారం కూడా కోల్డ్ ప్లే కాన్సర్ట్ జరిగింది. ఈసందర్భంగా అభిమానుల్లో జోష్ పెంచేలా, స్టేజ్ వెనక బుమ్రా ఉన్నాడని.. బౌలింగ్ చేసేందుకు షోను కాసేపు ఆపాలని అడిగినట్లు మార్టిన్ చెప్పాడు. కానీ, అదంతా నిజం కాదని.. అందుకు క్షమాపణలు చెబుతూ బుమ్రా క్లిప్‌ను ప్రదర్శించాడు. "ఇది చాలా సీరియస్ అంశం. శనివారం షో సమయంలో బుమ్రా అడిగినట్లుగా నేను చెప్పిన విషయం నిజం కాదు. నేను అబద్ధం చెప్పా. అందుకు నన్ను క్షమించాలి. ఇప్పుడు బుమ్రా మాకు సీరియస్ నోట్ పంపాడు. తన పేరును మా షోలో వాడుకోవడం ఇష్టం లేదన్నాడు. కాబట్టి, ప్రపంచంలోనే అత్యుత్తమ బౌలర్‌ను మేం గౌరవిస్తాం. జస్‌ప్రీత్ పై మాకు ప్రేమ ఉంది. అతడి కోసం ఈ షోలో ఇంగ్లండ్ బ్యాటర్‌ను ఔట్ చేసిన క్లిప్‌ను ప్రదర్శించాం" అని మార్టిన్ వెల్లడించాడు.

ఆస్ట్రేలియా పర్యటనలో ( చివరి టెస్టు సందర్భంగా వెన్ను నొప్పి తిరగబెట్టడంతో బుమ్రా ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్నాడు. ఛాంపియన్స్ ట్రోఫీ కోసం ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్‌లోని చివరి మ్యాచ్‌కు బుమ్రాను బీసీసీఐ ఎంపిక చేసింది. ఎన్‌సీఏ వైద్యబృందం ఇచ్చే నివేదిక ఆధారంగా బుమ్రా ఇంగ్లండ్‌తో ఆ చివరి వన్డేలోనైనా ఆడతాడా? లేదా? అనేది తేలనుంది.



# అమ్మాయిలు ఘనంగా

కౌలాలంపూర్: అండర్-19 టీ20 ప్రపంచకప్‌ను డిఫెండింగ్ ఛాంపియన్ భారత్ ఘనంగా మొదలెట్టింది. ఆదివారం గ్రూప్-ఎ మ్యాచ్‌లో ఆ జట్టు 9 వికెట్ల తేడాతో వెస్టిండీస్‌ను చిత్తు చిత్తుగా ఓడించింది. ఆల్‌రౌండ్ ప్రదర్శనతో టీమ్‌ఇండియా అదరగొట్టింది. మొదట భారత బౌలర్ల దెబ్బకు విండీస్ 13.2 ఓవర్లలో 44 పరుగులకే కుప్పకూలింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' జోషిత (2/5), పరుణిక సిసోడియా (3/7), ఆయూషి శుక్లా (2/6) ప్రత్యర్థి పతనాన్ని శాసించారు. ఆ జట్టులో కెనికా కాసర్ (15), అసాబి (12) మాత్రమే రెండంకెల స్కోరు సాధించారు. ఇన్నింగ్స్ నాలుగో ఓవర్లో జోషిత వరుస బంతుల్లో సమారా (3), నైజాని (0)ని పెవిలియన్ చేర్చడంతో విండీస్ పతనం మొదలైంది. ఆ తర్వాత ఆ జట్టు ఇన్నింగ్స్ పేకమేడలా కూలింది. అనంతరం స్వల్ప లక్ష్యాన్ని భారత్ ఆడుతూపాడుతూ పూర్తి చేసింది. 4.2 ఓవర్లలోనే ఒక వికెట్ మాత్రమే కోల్పోయి విజయాన్నందుకుంది. తొలి ఓవర్లోనే త్రిష (4) వెనుదిరిగినా.. కమలిని (16 నాటౌట్), సనిక (18 నాటౌట్) అజేయంగా నిలిచి పని పూర్తిచేశారు. భారత్ తర్వాతి మ్యాచ్‌లో మంగళవారం మలేసియాతో తలపడుతుంది. మరో మ్యాచ్‌లో శ్రీలంక 139 పరుగుల తేడాతో మలేసియాపై విజయం సాధించింది.

వెస్టిండీస్: 44 ఆలౌట్ (కెనిక 15, అసాబి 12బీ పరుణిక సిసోడియా 3/7, జోషిత 2/5, ఆయూషి శుక్లా 2/6)బీ భారత్: 47/1 (సనిక 18 నాటౌట్, కమలిని 16 నాటౌట్)

# కరుణ్ నాయర్‌ను స్టాండ్‌బైగా ఎంచుకోవాల్సింది: హర్భజన్ సింగ్

ఛాంపియన్స్ ట్రోఫీ కోసం భారత జట్టును రెండు రోజుల కిందట బీసీసీఐ ప్రకటించింది. రోహిత్ శర్మ నాయకత్వంలోనే టీమ్‌ఇండియా బరిలోకి దిగనుంది. వైస్ కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్‌కు అవకాశం ఇచ్చింది. దేశవాళీలో అదరగొట్టిన కరుణ్ నాయర్‌పై మేనేజ్‌మెంట్ మొగ్గు చూపించలేదు. ఎనిమిది మ్యాచుల్లో ఐదు సెంచరీలతో 779 పరుగులు చేశాడు. వన్డే ఫార్మాట్‌లో దూకుడుగా ఆడిన అతడిని పక్కన పెట్టడంపై మాజీ క్రికెటర్లు అసంతృప్తి వ్యక్తంచేశారు. తాజాగా హర్భజన్ సింగ్ కూడా దీనిపై స్పందించాడు. 15 మంది స్క్వాడ్‌లో అవకాశం ఇవ్వకపోయినా.. కనీసం స్టాండ్‌బైగా తీసుకున్నా బాగుండేదని అభిప్రాయపడ్డాడు.

''భారత జట్టును ఎంపిక చేయడమంటే సెలక్టర్లకు చాలా కష్టమే. అదీనూ 15 మందితో స్క్వాడ్ అంటే ఇంకా ఇబ్బందికరంగా ఉంటుంది. దేశవాళీలో అదరగొట్టిన వారికి స్థానం కల్పించకపోలేకపోయారు. ఎవరిని పక్కన పెట్టాలి? ఎవరిని తీసుకోవాలనేది నిర్ణయించడం కష్టమని నేనూ అంగీకరిస్తా. కరుణ్ నాయర్ వంటి ప్లేయర్ సరిగ్గా ఆడకపోతే ప్రశ్నించేవాడిని కాదు. కానీ, అతడు అద్భుతమైన ప్రదర్శన చేశాడు. కనీసం అలాంటి ప్లేయర్‌ను అదనంగా స్టాండ్ బై ఆటగాడిగానైనా తీసుకోవాల్సింది. ఇలా అయితే రంజీ మ్యాచ్‌ల ప్రాముఖ్యత ఏముంటుంది? అంతర్జాతీయ క్రికెటర్ ఎవరైనా ఫామ్‌లో లేకపోతే అతడిని తప్పించి.. దేశవాళీలో ఆడాలని చెప్పాలి. ఫామ్‌లోకి వస్తేనే మళ్లీ జట్టులోకి తీసుకుంటామని స్పష్టంచేయాలి.

భారత శక్తి


# చేప పులుసును వండిన నాగచైతన్య



టాలీవుడ్ యాక్టర్ అక్కినేని నాగచైతన్య నటిస్తోన్న తాజా చిత్రం తండేల్. రొమాంటిక్ డ్రామా నేపథ్యంలో ప్రాజెక్టుగా వస్తోన్న ఈ చిత్రానికి చందూ మొండేటి దర్శకత్వం వహిస్తున్నాడు. సాయిపల్లవి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. కాగా ఈ సినిమా ఫిబ్రవరి 7న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. తాజాగా నాగచైతన్య షూట్ లొకేషన్‌లో చేపలపులుసు వండిన వీడియోను షేర్ చేశారు మేకర్స్. అన్నా ఇంతకుముందు నాగచైతన్యను కలిసిన కదా.. అప్పుడు మా అంత బాగా ఆయన చేత్తోనే చేపల పులుసు వండుతనని మాటిచ్చినడు. ఆ మాటెంతవరకు కరెక్ట్ అవుతుందో చూడటానికి వేం వెళ్లాం. అచ్చం మాలాగే కట్టెల పొయ్యిపై రుచికరమైన చేపల పులుసు వండాడంటూ ఓ స్థానిక వ్యక్తి సంభాషణలతో సాగుతుంది వీడియో. షూటింగ్ టైంలో చైతూ వండిన చేపల పులుసు తిన్న స్థానికులు సూపర్‌గా ఉందంటూ కితాబిచ్చారు. యేటలో చేపలు పట్టేసాక..మంచి పులుసు ఎట్టేయాలి కదా అంటూ సాగుతున్న మేకింగ్ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. 2018లో గుజరాత్ జరిగిన వాస్తవ ఘటనల ఆధారంగా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. టాప్ బ్యానర్ గీతాఆర్ట్స్‌పై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీవాసు నిర్మిస్తున్నారు. నాగచైతన్య-చందూ మొండేటి కాంబోలో రాబోతున్న మూడో సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి.

# ఎమర్జెన్సీకి అవార్డు పక్కా



బాలీవుడ్‌లో ఉన్న సెల్ఫ్‌మేడ్ లేడీ యాక్టర్లలో టాప్‌లో ఉంటుంది కంగనారనౌత్. గ్లామరస్ పాత్రలతోపాటు పర్‌ఫార్మెన్స్ ఓరియెంటెడ్ సినిమాలతో సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది. చాలా కాలంగా మంచి బ్రేక్ కోసం ఎదురుచూస్తున్న ఈ యాక్టర్ కమ్ పొలిటిషియన్ తాజాగా ఎమర్జెన్సీ సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ చిత్రాన్ని దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ పాలనలో 1975 జూన్ 25 నుండి 1977 వరకు కొనసాగిన ఇండియన్ ఎమర్జెన్సీ ఆధారంగా తెరకెక్కించారు. ఎమర్జెన్సీ సమయంలో పౌరహక్కుల సస్పెన్షన్, ఇందిరా గాంధీ వ్యతిరేకుల అరెస్టుతోపాటు పలు కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయని తెలిసిందే. ఎమర్జెన్సీ టైంలో ఇందిరాగాంధీకి వ్యతిరేకంగా నిలబడ్డ ప్రముఖ రాజకీయ వేత్త జయప్రకాశ్ నారాయణ్ (జేపీ) పాత్రలో పాపులర్ బాలీవుడ్ దర్శకనిర్మాత అనుపమ్ ఖేర్ నటించగా.. అటల్ బిహారీ వాజ్‌పేయిగా శ్రేయాస్ తల్పడే, భూమికా చావ్లా ఇతర కీలక పాత్రలు పోషించారు. పొలిటికల్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కిన ఈ చిత్రంలో కంగనారనౌత్ ఇందిరాగాంధీ పాత్రలో నటించింది. నేడు (జనవరి 17న) ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలైంది. ఓ వైపు లీడ్ రోల్‌లో నటిస్తూనే.. మరోవైపు డైరెక్టర్‌గా మెగాఫోన్ పట్టింది. మరి కంగన రనౌత్ ఎమర్జెన్సీ గురించి నెట్టింట టాక్ ఎలా ఉందో తెలుసుకుందాం.

# పుష్పరాజ్‌కు చైన్ ఇచ్చిన అన్నయ్య

## 20 నిమిషాల నిడివిని యాడ్ చేసిన సినిమా బృందం



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ప్రధాన పాత్రలో నటించిన రీసెంట్ బ్లాక్ బస్టర్ చిత్రం 'పుష్ప 2 ది రూల్'. సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాలో రష్మిక కథానాయికగా నటించింది. డిసెంబర్ 05న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపిస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే రూ.1850 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టిన ఈ చిత్రం రూ.2000 కోట్ల దిశగా దూసుకెళుతుంది. అయితే ఈ సినిమాకి సంబంధించి రీలోడెడ్ వెర్షన్ విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సినిమాలో విడుదలకు ముందు డిలీట్ చేసిన 20 నిమిషాలను మేకర్స్ శుక్రవారం యాడ్ చేశారు. ముందుగా జనవరి 11న యాడ్ చేద్దామనుకున్నా అనుకోని కారణాల వలన జనవరి 17కి వాయిదా వేసింది. తాజాగా 20 నిమిషాల డిలీటెడ్ సీన్స్ థియేటర్ వెర్షన్‌లో కలిపింది. అయితే ఈ సీన్స్‌లో ఒక హైలెట్ సీన్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఆ సీన్ ఎంటంటే.. పుష్ప పార్ట్ 1లో.. పుష్ప రాజ్(అల్లు అర్జున్) మెడలో ఉన్న లాకెట్‌ను అతడి అన్నయ్య (అజయ్) కోపంతో తీసుకోని వెళతాడు. అయితే అదే చైన్‌ను తీసుకువచ్చి పార్ట్ 2 క్లైమాక్స్‌లో పుష్పరాజ్ మెడలో వేస్తాడు అజయ్. ఈ సన్నివేశాన్ని విడుదల ముందు కట్ చేశారు మేకర్స్. మరోవైపు సుకుమార్ ఈ విషయం ఎలా మార్చిపోయాడు అంటూ విడుదల తర్వాత దీనిపై చర్చ కూడా జరిగింది. అయితే కొత్తగా యాడ్ చేసిన వాటిలో ఈ సీన్ కూడా ఉండడంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుషి అవుతున్నారు.

# అభిమానులను థ్రిల్ చేస్తున్న హరిహరవీరమల్లు పాట




టాలీవుడ్ యాక్టర్ పవన్ కల్యాణ్ పవన్ కల్యాణ్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న మోస్ట్ అవెయిటెడ్ ప్రాజెక్ట్ హరిహరవీరమల్లు. జ్యోతికృష్ణ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇస్మార్ట్ భామ నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ మూవీ రెండు పార్టులుగా రానుండగా.. హరిహరవీరమల్లు పార్ట్ 1 మార్చి 28న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ఫస్ట్ సింగిల్ వినాలి.. వీరమల్లు మాట వినాలి ప్రోమో కూడా విడుదల చేయగా.. నెట్టింట వైరల్ అవుతోంది. తాజాగా ఫుల్ లిరికల్ వీడియో సాంగ్ లాంచ్ చేశారు. ఏం గుల్ఫామ్ ఏం గురాయించి చూస్తున్నవ్ భయపెట్టనీకా..? ఓహో చాలా మందిని చూసినాంలే బిడ్డా. హే మునిమాణిక్యం చూసినవా.. గురాయించి చూస్తుండు బేటా.. మన లెక్క తెల్వదు.. వినాలి.. వీరమల్లు మాట చెబితే వినాలి.. అంటూ తెలంగాణ యాసలో పవన్ కల్యాణ్ స్టైల్‌లో సాగుతున్న లిరిక్స్ ఆకట్టుకుంటూ.. అభిమానులను థ్రిల్ చేస్తున్నాయి. పెంచల్ దాస్ రాసిన ఈ పాటను ఎంఎం కీరవాణి కంపోజిషన్‌లో పవన్ కల్యాణ్ పాడాడు. ఈ సాంగ్ సినిమాకే హైలెట్‌గా నిలువనుందనడంలో ఎలాంటి సందేహం లేదు. పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీలో బాలీవుడ్ నటుడు, దర్శక నిర్మాత అనుపమ్ ఖేర్, అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ చిత్రాన్ని మేఘ సూర్య ప్రొడక్షన్ బ్యానర్‌పై ఏ దయాకర్‌రావు నిర్మిస్తున్నారు. ఏఎం రత్నం సమర్పకుడిగా వ్యవహరిస్తున్నారు. క్లైమాక్స్‌లో వచ్చే రెడ్ డ్రెన్ ఫైట్‌ను 42 రోజులపాటు చిత్రీకరించారని ఇన్‌సైడ్ టాక్. ఇక ఈ చిత్రంలో ఇంట్రో సాంగ్, టైగర్ ఫైట్, మహల్ యాక్షన్ పార్ట్, కుస్తీ ఫైట్ సీన్, చార్మినార్ యాక్షన్ సన్నివేశాలు, ప్రీ ఇంటర్వెల్, ఇంటర్వెల్ భారీ యాక్షన్ సీక్వెన్స్, క్లైమాక్స్ వార్ సీన్ అభిమానులకు గూస్ బంప్స్ తెప్పించబోతున్నాయట.

# మహేష్ సినిమాలో ప్రియాంకా చోప్రా

## అమెరికా నుంచి హైదరాబాద్‌కు వచ్చిన ప్రియాంకా



పాపులర్ అమెరికన్ సింగర్ నిక్ జోనస్‌ను పెళ్లి చేసుకున్న తర్వాత బాలీవుడ్ భామ ప్రియాంకా చోప్రా హాలీవుడ్‌కు పరిమితమైపోయిందని తెలిసిందే. ఈ భామ రీఎంట్రీకి రెడీ అయినట్టు ఇప్పటికే వార్తలు నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి. అయితే ఈ బ్యూటీ ఫైనల్‌గా ఎస్ఎస్ఎంబీ 29తో మళ్లీ సిల్వర్ స్క్రీన్‌పై మెరిసేందుకు రెడీ అవుతుందని బీటౌన్ సర్కిల్ టాక్. ఈ నేపథ్యంలో ప్రియాంకా చోప్రా గురువారం సాయంత్రం టొరంటో నుంచి హైదరాబాద్‌లో ల్యాండైంది. దీనిక్కారణం మహేశ్ బాబు చేయబోతున్న కొత్త సినిమానేనట. ప్రియాంకా చోప్రా ఆర్ఆర్ఆర్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి, మహేశ్ బాబు కాంబోలో వస్తోన్న గ్లోబల్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్ ఎస్ఎస్ఎంబీ 29 అనౌన్స్‌మెంట్ ఈవెంట్‌లో పాల్గొనేందుకు హైదరాబాద్ వచ్చిందని నెట్టింట కథనాలు రౌండప్ చేస్తున్నాయి. ప్రియాంకా చోప్రా తప్పకుండా ఎస్ఎస్ఎంబీ 29లో భాగం కావాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నానని నెట్టింట ఓ అభిమాని కామెంట్ చేయగా ఆమె ఫైనల్ అయిందని భావిస్తున్నా. అయితే మాత్రం అద్భుతమైనదని చెప్పాలి.. అని మరో అభిమాని కామెంట్ చేశారు. ఇదే నిజమైతే ఐదేళ్ల తర్వాత ప్రియాంకా చోప్రా చేయబోతున్న భారతీయ సినిమా ఎస్ఎస్ఎంబీ 29 కానుంది. మరి దీనిపై కొన్ని గంటల్లో క్లారిటీ వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. 2002లో తొలిసారి తమిళ సినిమాతో ఇండస్ట్రీ ఎంట్రీ ఇచ్చింది. ఈ బీహారీ సుందరి ఆ తర్వాత తన ఫోకస్ అంతా బాలీవుడ్‌పైనే పెట్టింది. తుఫాన్ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు కూడా హాయ్ చెప్పింది. ఈ సినిమా కోసం మహేశ్‌బాబు ఇప్పటికే మేకోవర్ మార్చుకుని.. లాంగ్ హెయిర్, గడ్డం, పోనీ టెయిల్ లుక్‌లో కనిపిస్తూ సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తున్నాడు. ఆఫ్రికన్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్‌గా రానున్న ఈ చిత్రాన్ని దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్


# లోకల్ చానల్‌లో గేమ్‌ఛేంజర్

## నిందితుడి అరెస్టు

రాంచరణ్ నటించిన గేమ్ ఛేంజర్ విడుదల రోజే పైరసీ విషయంలో చిత్రయూనిట్‌కు బెదిరింపులు వచ్చాయని తెలిసిందే. పలు చోట్ల ఆన్‌లైన్‌లో సినిమా ప్రింట్ షేరింగ్స్ కూడా జరిగాయి. పైరసీ కావడంపై మూవీ టీం సైబర్ క్రైమ్ విభాగాన్ని కూడా ఆశ్రయించింది. విడుదల రోజే పైరసీ రావడంపై గేమ్ ఛేంజర్ టీం సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కాగా గేమ్ ఛేంజర్ ఏకంగా లోకల్ టీవీ ఛానెల్‌లో ప్రసారం కావడం గేమ్ ఛేంజర్ టీంను ఆందోళనకు గురి చేసింది. ఈ సినిమా వచ్చి వారం కూడా కాకుండానే లోకల్ ఛానల్‌లో ప్రసారం అయ్యింది. దీనికి సంబంధించిన స్క్రీన్ షాట్‌లను సోషల్ మీడియాలో షేర్ కూడా చేశారు నెటిజన్లు. ఏపీలోని కాకినాడ ప్రాంతంలో సినిమాను లోకల్ ఛానెల్‌లో ప్రసారం చేసిన నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసులో అప్పలరాజు అనే వ్యక్తిని గాజువాకలో అదుపులోకి తీసుకున్నట్టు తెలుస్తోంది. ఈ విషయమై ఇప్పటికే టాలీవుడ్ నిర్మాత శ్రీనివాస కుమార్ (ఎస్‌కేఎన్) ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. ఒక సినిమా వెనక కొన్ని వేల మంది శ్రమ దాగి ఉంటుందని తెలిపారు. ఇది ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదు. ఒక సినిమా విడుదలై 4 నుంచి 5 రోజులు కాకుండానే లోకల్ కేబుల్ ఛానల్‌తో పాటు బస్సుల్లో ప్రసారం చేస్తున్నారు. ఈ విషయం తీవ్ర ఆందోళనకు గురి చేస్తుంది. సినిమా అంటే కేవలం దర్శకుడు, హీరో, నిర్మాతలే కాదు. ఇది నాలుగేండ్ల కృషి. ఇలా ఆన్‌లైన్ పైరసీ చేస్తున్నప్పుడు సినిమా విజయంపై ఆధారపడి జీవిస్తున్న డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్ల గురించి ఆలోచించండి. ఇలా చేయడం వలన చిత్ర పరిశ్రమ భవిష్యత్తుకు కూడా ముప్పు ఉంటుంది. ఈ చర్యలపై ప్రభుత్వం సీరియస్ యాక్షన్ తీసుకునే టైం వచ్చిందంటూ ట్వీట్ చేశాడు.

## పోలీసులకు చిక్కిన సైఫ్ ఇంట్లో పడిన దుండగుడు

బాలీవుడ్ స్టార్ యాక్టర్ సైఫ్ అలీఖాన్‌పై గుర్తుతెలియని వ్యక్తి దాడికి పాల్పడ్డాడని తెలిసిందే. గురువారం తెల్లవారుజామున ముంబై బాంద్రాలోని సైఫ్ నివాసంలోకి చొరబడిన దుండగుడు కత్తితో దాడి చేయగా.. సైఫ్ అలీఖాన్ ఒంటిపై ఆరుచోట్ల గాయాలయ్యాయి. ప్రస్తుతం ముంబైలోని లీలావతి దవాఖానాలో చికిత్స పొందుతున్నాడు సైఫ్ అలీఖాన్ . తాజాగా సైఫ్ అలీఖాన్‌పై దాడికి పాల్పడిన ఘటనలో నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు నేడు బాంద్రాపోలీస్‌స్టేషన్‌లో నిందితుడిని ప్రశ్నిస్తున్నారు. ఇందుకు సంబంధించిన విజువల్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. కాగా సైఫ్ అలీ ఖాన్ ఇంట్లోకి ప్రవేశించడానికి దొంగలు ఫైర్ ఎస్కేప్ నిచ్చెనను ఉపయోగించారు. ఇది దోపిడీ ప్రయత్నం అని అనిపిస్తుందని ఇప్పటికే పోలీసులు వెల్లడించిన విషయం తెలిసిందే. ఈ దాడి ఘటనపై దర్యాప్తు చేసే బాధ్యతను ప్రభుత్వం ప్రముఖ క్రైం బ్రాంచ్ అధికారి, ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్ దయా నాయక్‌కు అప్పగించింది. ఈ నేపథ్యంలో క్రైమ్ బ్రాంచ్ అధికారులు, దయా నాయక్ బృందం ఇప్పటికే బాంద్రాలోని సైఫ్ అలీఖాన్ ఇంటిని పరిశీలించింది. కట్టుదిట్టమైన భద్రత ఉన్న ఇంట్లోకి దొంగ ఎలా చొరబడ్డాడు? అనే అంశంతో పాటు సైఫ్‌పై దాడి చేసిన అనంతరం ఎలా తప్పించుకున్నాడు



# ‘లో బ్యాటరీ ఉంటే ఛార్జీ మోత’.. క్యాబ్ ఫేర్‌పై నెట్టింట కొత్త డిబేట్

టెక్నాలజీ ఆధారిత ప్లాట్‌ఫామ్‌లు అనుసరించే ప్రైసింగ్ విధానంపై నిత్యం ఎక్కడో చోట చర్చ జరుగుతూనే ఉంది. క్యాబ్, ఫుడ్, గ్రాసరీ.. ఇలా రకరకాల యాప్‌లు ఫోన్ ధరను బట్టి ఛార్జీలు వసూలుచేస్తున్నాయంటూ ఎప్పటినుంచో ఆరోపణలు వస్తున్నాయి. ఆండ్రాయిడ్, ఐఓఎస్ అనే తేడానే కాదు.. ఫోన్ ఖరీదును బట్టి కూడా వేర్వేరు ఛార్జీలు వసూలు చేస్తున్నారనేది ఆరోపణ. తాజాగా మరో కొత్త అంశం తెర పైకి వచ్చింది. ఫోన్ బ్యాటరీ పర్సంటేజీ తక్కువగా ఉన్నప్పుడు క్యాబ్ సంస్థ ఎక్కువ ఛార్జీ వసూలు చేస్తోందంటూ ఓ వ్యక్తి సామాజిక మాధ్యమాల్లో పెట్టిన పోస్ట్ ప్రస్తుతం వైరల్‌గా మారింది. ఇది నెట్టింట కొత్త చర్చకు దారితీసింది.

ఇంజినీరింగ్ హబ్ అనే టెక్ ప్లేస్‌మెంట్ ప్లాట్‌ఫామ్‌ను నడుపుతున్న దిల్లీకి చెందిన రిషభ్ సింగ్ ఎక్స్‌లో తాజాగా ఓ పోస్ట్ పెట్టారు. క్యాబ్ సర్వీసులు అందించే ఉబర్ సంస్థ ఫోన్‌లను బట్టే కాదు.. అందులో ఉన్న బ్యాటరీ పర్సంటేజీ బట్టి కూడా ఛార్జీల్లో వ్యత్యాసం చూపిస్తోందని ఆరోపించారు. రెండు ఆండ్రాయిడ్, రెండు ఐఓఎస్ డివైజులు వినియోగించి పరిశీలించినప్పుడు దీన్ని గుర్తించినట్లు తెలిపారు. అన్ని డివైజుల్లోనూ ఒకే అకౌంట్‌తో లాగిన్ అయి.. ఒకే ప్రదేశానికి రైడ్ బుక్ చేసినప్పుడు ఫేర్‌లో ఈ తేడా గుర్తించినట్లు సింగ్ తెలిపారు.

ఆండ్రాయిడ్, ఐఓఎస్ ఫోన్‌ను బట్టి.. 13% డిస్కౌంట్, 50% డిస్కౌంట్ చూపించిందని సింగ్ పేర్కొన్నారు. మరీ ముఖ్యంగా తక్కువ బ్యాటరీ పర్సంటేజీ ఉన్న ఫోన్‌లో ఎక్కువ ఫేర్ చూపించిందని తెలిపారు. సాధారణంగా బ్యాటరీ తక్కువ ఉన్న సందర్భంలో యూజర్ అవసరాన్ని సొమ్ము చేసుకుంటోందని ఆరోపించాడు. ఉబర్ ప్రైసింగ్ విధానంలో పారదర్శకత ఉండాల్సిన అవసరం ఉందని పేర్కొన్నాడు. ఇతర క్యాబ్ సంస్థలు కూడా యూజర్ల నమ్మకాన్ని చూరగొనేందుకు సరైన ప్రైసింగ్ విధానాన్ని అమలుచేయాలని సూచించాడు.

సింగ్ పెట్టిన పోస్ట్ వైరల్‌గా మారింది. క్యాబ్ సంస్థలు ఇలాంటి విధానాలు అమలుచేయడం సరైన పద్ధతి కాదని కొందరు యూజర్లు అభిప్రాయ పడుతున్నారు. తనకూ ఈవిషయంలో అనుమానం ఉందని, దీంతో అది రుజువైందంటూ ఓ యూజర్ రాసుకొచ్చారు. తక్కువ ధర కలిగిన ఆండ్రాయిడ్ ఫోన్ వాడడం మంచిదంటూ మరో యూజర్ పేర్కొన్నాడు. ఒక్క క్యాబ్ మాత్రమే కాదు.. క్విక్ కామర్స్ ప్లాట్‌ఫామ్‌లు సైతం ఇలాంటి పద్ధతులనే అవలంబిస్తున్నాయంటూ మరో యూజర్ ఆరోపించాడు.



# నెట్‌వర్క్ ఏదైనా ‘నో సిగ్నల్’ ప్రసక్తే లేదు.. అందుబాటులోకి ఇంట్రా సర్కిల్ రోమింగ్

దేశంలో మొబైల్ సేవలు విస్తృతంగా అందుబాటులోకి వచ్చినప్పటికీ మారుమూల గ్రామాల్లో ఇప్పటికీ సిగ్నల్ సమస్యలు కొనసాగుతూనే ఉన్నాయి. కొన్నిచోట్ల ఏదో ఒక నెట్‌వర్క్ సిగ్నల్ మాత్రమే వస్తుంది. వేరే నెట్‌వర్క్ సిమ్‌కార్డు వాడితే ఆ ఫోన్ మూగబోయినట్లే. ఇకపై మారుమూల ప్రాంతాల్లో ఇలాంటి సమస్య తలెత్తకుండా ఉండేదుకు ఇంట్రా సర్కిల్ రోమింగ్ సేవలను తాజాగా కేంద్రం అందుబాటులోకి తెచ్చింది. బీఎస్ఎన్ఎల్, జియో, ఎయిర్‌టెల్ సిమ్ కార్డులు వినియోగదారులు డిజిటల్ భారత్ నిధి (%ఐదీచీ%) కింద ఏర్పాటైన టవర్ల ద్వారా 4జీ సేవలను పొందొచ్చు.

దేశంలో గ్రామీణ, మారుమూల ప్రాంతాలకు టెలికాం సేవలు అందించాలన్న ఉద్దేశంతో డిజిటల్ భారత్ నిధి (%ఐదీచీ%) కార్యక్రమాన్ని కేంద్రం తీసుకొచ్చింది. ఇంతకుముందు యూనివర్సల్ సర్వీస్ ఆబ్లిగేషన్ ఫండ్‌గా దీన్ని వ్యవహరించేవారు. దీన్నే డిజిటల్ భారత్ నిధిగా మార్పు చేశారు. ఇలా డీబీఎన్ నిధులతో ఏర్పాటైన టవర్లు.. ఆయా టెలికాం సర్వీసు ప్రొవైడరుకు చెందిన వినియోగదారులకే సేవలందించేవి. ఈ నేపథ్యంలో టెలికాం మంత్రి జ్యోతిరాధిత్య సింధియా ఇంట్రా సర్కిల్ రోమింగ్ సేవలను తాజాగా ప్రారంభించారు.

డీబీఎన్ నిధులతో ఏర్పాటైన మౌలిక సదుపాయాలను పంచుకోవడానికి బీఎస్ఎన్ఎల్, ఎయిర్‌టెల్, రిలయన్స్ జియో ముందుకొచ్చినట్లు మంత్రి తెలిపారు. దీనివల్ల వేర్వేరు నెట్‌వర్క్‌కు వేర్వేరు టవర్ల అవసరం లేకుండా.. ఒకే టవర్ ద్వారా ఆయా టెలికాం సంస్థల వినియోగదారులు 4జీ సేవలను పొందొచ్చని తెలిపారు. దేశవ్యాప్తంగా డీబీఎన్ నిధులతో ఏర్పాటైన టవర్లు దాదాపు 27 వేల టవర్లు ఉన్నాయని, 35,400 మారుమూల గ్రామాలు దీనివల్ల లబ్ధి పొందనున్నాయని చెప్పారు. కేవలం డీబీఎన్ నిధులతో ఏర్పాటైన టవర్ల వరకు మాత్రమే ఈ సదుపాయం అందుబాటులో ఉంటుంది. ఇవి లేని చోట్ల ఈ సదుపాయం వినియోగించుకోలేరు.

# పసిడి, చమురు పైకే

పసిడి జనవరి కాంట్రాక్టు ఈవారం సానుకూల ధోరణిలో కదలాడినా, రూ.79,537 వద్ద నిరోధం ఎదుర్కోవచ్చు. ఈ స్థాయిని అధిగమిస్తే రూ.80,056బీ రూ.80,842 వరకు రాణించే అవకాశం ఉంది. ఒకవేళ రూ.78,232 కంటే దిగువన ట్రేడయితే రూ.77,446బీ రూ.76,927 వరకు దిగిరావచ్చు.

వెండి మార్చి కాంట్రాక్టుకు రూ.93,472 వద్ద నిరోధం కనిపిస్తోంది. ఈ స్థాయి కంటే పైకి వెళితే రూ.95,441బీ రూ.97,222 వరకు పెరిగే అవకాశం ఉంటుంది. ఒకవేళ కిందకు వస్తే రూ.89,722 వద్ద మద్దతు లభించొచ్చు. ఈ స్థాయిని కోల్పోతే రూ.87,941బీ రూ.85,972 వరకు దిద్దుబాటు కావచ్చు.రాగి జనవరి కాంట్రాక్టు రూ.829.75 కంటే పైన కదలాడితే కొంత సానుకూల ధోరణికి ఆస్కారం ఉంటుంది. అందువల్ల రూ.828 దిగువన లాంగ్ పొజిషన్లకు దూరంగా ఉండాలి. సీసం జనవరి కాంట్రాక్టు రూ.176 కంటే పైన కదలాడితే లాంగ్ పొజిషన్లను కొనసాగించొచ్చు.

# విశాఖకు వస్తున్నాం

జీసీసీ (గ్లోబల్ కేపబులిటీ సెంటర్)లను ఆకర్షించడంలో దేశంలోని వివిధ రాష్ట్రాల మధ్య పోటీ పెరిగిపోతోంది. ఈ విషయంలో మెట్రో నగరాలతో, మౌలిక సదుపాయాలు బాగున్న రెండో అంచె నగరాలు గట్టిగా పోటీపడుతున్నాయి. ఇతర ద్వితీయ శ్రేణి నగరాలతో పోల్చితే ఆంధ్రప్రదేశ్‌లో పెద్దదైన, సముద్రతీర నగరం విశాఖపట్నంలో జీసీసీలు ఏర్పాటయ్యే అవకాశాలు ఎక్కువని పరిశ్రమ వర్గాలు అభిప్రాయపడున్నాయి. ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆవిష్కరించిన ‘ఏపీ ఐటీ అండ్ జీసీసీ పాలసీ’ ఇందుకు ఉపకరించనుంది. దీనిప్రకారం ఏపీలో ఏర్పాటయ్యే జీసీసీలకు పలు రకాల రాయితీలు లభిస్తాయి. విశాఖపట్నంలో మెరుగైన మౌలిక సదుపాయాలు, మానవ వనరుల లభ్యత బహుళ జాతి కంపెనీలను ఆకర్షించే ఏఎన్ఎస్ఆర్ రీసెర్చ్ అనే కన్సల్టింగ్ సేవల సంస్థ తాజా నివేదిక ప్రకారం మనదేశంలో జీసీసీలను ఆకర్షించడంలో బెంగళూరు, హైదరాబాద్ నగరాలు అగ్రస్థానంలో ఉన్నాయి. ఫోర్బ్స్ - 2000 జాబితాలోని కంపెనీల్లో దాదాపు 285 కంపెనీలు ఇప్పటికే బెంగళూరులో జీసీసీలను ఏర్పాటు చేశాయి. ఇటువంటి 100 కంపెనీల కేంద్రాలు హైదరాబాద్‌లోనూ ఉన్నాయి. ఈ కేంద్రాల్లో 10 లక్షల మందికి పైగా నిపుణులు పనిచేస్తున్నారు. 2030 నాటికి మనదేశంలో కొత్తగా 620 జీసీసీ కేంద్రాలు ఏర్పాటవుతాయని అంచనా. దీనివల్ల ఉద్యోగాలు, వ్యాపార కార్యకలాపాల సంఖ్య అనూహ్యంగా పెరగనుంది.



మధ్యస్థాయి కంపెనీలూ ముందుకు వస్తున్నాయ్

ఆసక్తికర విషయం ఏమిటంటే.. బహుళ జాతి కంపెనీలు, పెద్ద కార్పొరేట్ సంస్థలు మాత్రమే కాకుండా ఒక మోస్తరు, మధ్యస్థాయి కంపెనీలు కూడా సొంత జీసీసీలను ఏర్పాటు చేయడానికి చూస్తున్నాయి. ఇటువంటి కంపెనీలు సహజంగానే తక్కువ వ్యయాలతో కేంద్రాలు నిర్వహించే అవకాశం ఉన్న రెండో అంచె నగరాల వైపు మొగ్గుచూపుతాయి. అందువల్ల సమీప భవిష్యత్తులో ద్వితీయ శ్రేణి నగరాలు కూడా జీసీసీలకు కేంద్రాలు మారే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

ఈ నగరాల్లో అవకాశాలు

రెండో అంచె నగరాల్లో జీసీసీల ఏర్పాటుకు విశాఖపట్నం, అహ్మదాబాద్, తిరువనంతపురం, భువనేశ్వర్, కోయంబత్తూర్ అత్యంత అనుకూలంగా ఉన్నట్లు ఏఎన్ఎస్ఆర్ రీసెర్చ్ నివేదిక పేర్కొంది. వీటిల్లోనూ విశాఖ అగ్రభాగాన నిలిచే అవకాశం ఉందని విశ్వసిస్తున్నారు.

పరిపాలన, ఐటీ, పరిశోధన- అభివృద్ధి, డేటా అనాలసిస్.. తదితర కార్యకాలపాల నిర్వహణకు విదేశాల్లో ఏర్పాటు చేసే సమీకృత కేంద్రాన్ని జీసీసీలుగా వ్యవహరిస్తున్నారు. మనదేశంలో జీసీసీలను అమెరికా కంపెనీలు అధికంగా ఏర్పాటు చేస్తున్నాయి. ఆ తర్వాత స్థానంలో ఐరోపా దేశాలకు చెందిన బహుళ జాతి కంపెనీలు ఉన్నాయి. ఐటీలో బీఎఫ్ఎస్ఐ (బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, బీమా) విభాగానికి చెందిన విదేశీ సంస్థలు హైదరాబాద్‌లోబీ ఏఐ/ఎంఎల్, డేటా అనలిటిక్స్ విభాగ సంస్థలు బెంగళూరులో అధికంగా జీసీసీలను నెలకొల్పేందుకు మొగ్గుచూపుతున్నాయి. విదేశీ ఫార్మా కంపెనీలు తమ జీసీసీలను హైదరాబాద్‌లో అధికంగా నెలకొల్పుతున్నాయి. ఈ తరహాలోనే ఐటీ, ఫార్మా జీసీసీలను ఆకర్షించేందుకు విశాఖపట్నానికి అవకాశం ఉందని, ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించాలని స్థానిక పరిశ్రమ వర్గాలు కోరుతున్నాయి.



# ఈవీ తయారీలోకి మరిన్ని సంస్థలు

దిల్లీ: విద్యుత్ వాహన (ఈవీ) తయారీలోకి మరిన్ని సంస్థలు అడుగుపెడితే, దేశీయంగా ఈవీల వినియోగం పెరుగుతుందని అగ్రగామి వాహన తయారీ సంస్థల నిర్వాహకులు అభిప్రాయపడ్డారు. మరిన్ని ఉత్పత్తుల వల్ల వినియోగదారుల అవసరాలు తీరడమే కాక, పోటీ పెరగడం వల్ల మార్కెట్ విస్తరిస్తుందని పేర్కొన్నారు. మారుతీ సుజుకీ ఇండియా ఆవిష్కరించిన ఇ-విటారా, హ్యుందాయ్ విద్యుత్తు ఎస్‌యూవీ క్రెటాతో దేశీయ ఈవీ విపణిలో గణనీయ మార్పులు వస్తాయని అంటున్నారు. విద్యుత్ వాహన వినియోగం పెరిగేందుకు ఇవి సానుకూలమవుతాయని అంచనా వేస్తున్నారు.

ప్రతికూల దృక్పథం మారుతుంది

మెర్సిడెస్ బెంజ్ ఎండీ

ఈవీలపై సాధారణ ప్రజల దృక్పథం ఇంకా కొంచెం ప్రతికూలంగా ఉంది. దేశీయంగా అత్యంత ప్రాచుర్యం ఉన్న ప్రధాన సంస్థల నుంచి విద్యుత్ కార్లు రావడం వల్ల, ప్రజల దృక్పథంలో మార్పులు వస్తాయి. ఈవీలను కొనుగోలు చేయడం ద్వారా, ప్రయోజనాలు పొందడం సాధారణం కానుంది అని మెర్సిడెస్ బెంజ్ ఇండియా ఎండీ, సీఈఓ సంతోశ్ అయ్యర్ పేర్కొన్నారు.

పోటీతో మార్కెట్ విస్తరిస్తుంది

టాటా మోటార్స్ ఎండీ శైలేశ్ చంద్రా

ఈవీ తయారీలోకి అన్ని సంస్థలూ వస్తే కొనుగోలుదార్లలో విశ్వాసం పెరుగుతుంది. భవిష్యత్తు టెక్నాలజీలను గుర్తించేందుకు భరోసా పెరుగుతుంది. మార్కెట్‌లో పోటీ పెరగడం వల్ల విస్తరణకు అడుగులు పడతాయి. గత ఏడాదిలో ఈవీల విభాగం ఒత్తిడి ఎదుర్కొంది. అంతర్జాతీయంగా ఈ కార్లపై ప్రతికూల భావనలు పెరగడంతో, కొనుగోలుదార్లు అనిశ్చితిలో పడ్డారు. అధిక ప్రాచుర్యం ఉన్న కంపెనీలు విద్యుత్తు కార్లు విడుదల చేస్తే, ప్రజల అనుమానాలు పటాపంచలు అవుతాయని టాటా మోటార్స్ ఎలక్ట్రిక్ మొబిలిటీ, ప్యాసింజర్ వెహికల్ ఎండీ శైలేశ్ చంద్రా తెలిపారు.

భారత్‌లో తయారీపై దృష్టి: బీవైడీ

భారత్‌లో తయారీ కార్యకలాపాలను ప్రారంభించడంపై దృష్టి పెట్టామని చైనా విద్యుత్ వాహన దిగ్గజం బీవైడీ ప్రకటించింది. భారత్‌లో రూ.25-45 లక్షల శ్రేణిలో వాహనాలను ఆవిష్కరించాలన్నది త ప్రణాళికగా బీవైడీ తెలిపింది. ఇక్కడి ప్రజల ఆకాంక్షలు తెలుసుకునేందుకు నిరంతరం ప్రయత్నిస్తూనే ఉన్నామని భారత్‌లో బీవైడీ ప్రయాణికుల వాహన విభాగాధిపతి రాజీవ్ చౌహాన్ చెప్పారు. రూ.20-25 లక్షలు, రూ.40-45 లక్షల శ్రేణిలో ఎస్‌యూవీలు తేవాలన్నది తమ ఆలోచనగా వివరించారు. తాజాగా ఆవిష్కరించిన విద్యుత్తు ఎస్‌యూవీ సీలయన్ ధర కూడా రూ.40 లక్షల పైనే ఉండనుంది. భారత్-చైనా మధ్య రాజకీయ ఉద్రిక్తతల కారణంగా వీసా సమస్యలున్నా, తమ కార్యకలాపాలపై ఎటువంటి ప్రభావం లేదని రాజీవ్ చౌహాన్ వివరించారు. 2023లో హైదరాబాద్ సంస్థ మేఘా ఇంజినీరింగ్‌తో కలిసి ఈవీ, బ్యాటరీ తయారీ ప్లాంట్‌ను బిలియన్ డాలర్ల పెట్టుబడితో ఏర్పాటు చేయాలని బీవైడీ భావించింది. ఇందుకు భారత ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదు. ప్రస్తుతం దేశంలో కంపెనీ అట్టో 3, సీల్, ఇమ్యాక్స్ 7 మోడళ్లను సంస్థ విక్రయిస్తోంది. 2024లో కంపెనీ దాదాపు 3,500 కార్లు విక్రయించింది.

2025 ఆరంభం మాత్రమే: మహీంద్రా

వచ్చే 2-3 ఏళ్లలో ఈవీల విభాగం గణనీయ వృద్ధి సాధిస్తుందని, 2025 ఇందుకు ఆరంభం మాత్రమేనని మహీంద్రా అండ్ మహీంద్రా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, సీఈఓ (ఆటో, ఫార్మ్) రాజేశ్ జేజురికర్ అభిప్రాయపడ్డారు.

రూ.21 లక్షల కోట్ల ఇంజినీరింగ్ ఎగుమతులే లక్ష్యం: వాణిజ్య కార్యదర్శి


2030 నాటికి 250 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.21 లక్షల కోట్ల) ఇంజినీరింగ్ ఉత్పత్తుల ఎగమతులే లక్ష్యమని వాణిజ్య కార్యదర్శి సునీల్ భర్త్‌వాల్ పేర్కొన్నారు. అప్పటికి మొత్తం ఎగుమతుల విలువ లక్ష కోట్ల డాలర్లుగా ఉండాలన్నది ప్రభుత్వ లక్ష్యం. మొత్తం ఎగుమతుల్లో వాహన, విడిభాగాలు సహా ఇంజినీరింగ్ ఉత్పత్తుల వాటా దాదాపు 25 శాతంగా ఉందని ఆయన వివరించారు.

సాధారణ ప్రజలకు అనుమతి: వాహన ప్రదర్శనకు ఆదివారం నుంచి సాధారణ ప్రజలకు అనుమతి ఇవ్వడంతో భారీగా వెల్లువెత్తారు. అధునాతన కార్లు, బైకులను చూసేందుకు భారత్ మండపం వద్ద ప్రజలు బారులు తీరారు. రాబోయే రెండు రోజులు ఇదే విధమైన రద్దీ ఉండొచ్చని నిర్వాహకులు అంచనా వేస్తున్నారు.

# కరీంనగర్ బీజేపీ రథసారథి రేసులో ఆ నలుగురు

### కృష్ణారెడ్డి మార్పును కోరుకుంటున్న కార్యకర్తలు
### పార్టీ సీనియర్లకే అవకాశం ఇవ్వాలని అధిష్టానం సూచనలు
### రేసులో బేతి, తాళ్లపల్లి, కొట్టే, బోయినపల్లి
### ఎన్నికల రిటర్నింగ్ అధికారి అభిప్రాయసేకరణ లేకుండానే ప్రకటన






కరీంనగర్, జనవరి 20(భారత శక్తి):కరీంనగర్ జిల్లా బీజేపీ రథసారథి ఎంపిక విషయంలో తీవ్ర ఉత్కంఠకు దారి తీస్తున్నది. ప్రస్తుతం జిల్లా పార్టీ అధ్యక్షుడిగా కొనసాగుతున్న గంగాడి కృష్ణా రెడ్డి మార్పు సమంజసం అంటున్నారు. ఈ కోణంలోనే మరొకరికి అవకాశం ఇచ్చి పార్టీని సంస్థాగతంగా బలపడేవిధంగా చర్యలు చేపట్టాలని పార్టీ వర్గాలు బోగట్టా. ఈ నేపథ్యంలోనే కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ ఇలాకాలో బీజేపీ జిల్లా అధ్యక్ష పదవి కోసం పోటీ పడుతున్న సీనియర్లలో మొదటి వరుసలో ఉన్న బేతి మహేందర్ రెడ్డి అనేక ఏళ్లుగా సంజయ్ వెన్నంటి ఉండి అయన గెలుపులో కీలక పాత్ర పోషించడమే కాకుండా కరీంనగర్ బీజేపీ నగర అధ్యక్ష భాధ్యతలో అహర్నిశలు కష్టపడి మంచి పేరు సంపాదించుకోవడమే కాకుండా కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉండడమే కాకుండా న్యాయవాదిగా అనేక విషయాల్లో పూర్తి అవగాహన ఉన్న నాయకునిగానే కొనసాగుతున్నాడు. రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ఒంటెద్దు పోకడల పై, జిల్లా ప్రజలు ఎదురుకుంటున్న సమస్యల పై, అవినీతి, అక్రమాల పై నిత్యం గళం వినిపిస్తూ, కార్యకర్తల్లో మంచి పట్టు ఉన్న నేతగా బేతి మహేందర్ రెడ్డి జిల్లా అధ్యక్ష పదవి కోసం ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలిసింది. అలాగే బీజేపీ జిల్లా అధ్యక్ష రేసులో బి.సి, గౌడ సామజిక వర్గానికి చెందిన మరో సీనియర్ నేత తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ పోటీ పడుతున్నట్టు సమాచారం. ఆయన ప్రస్తుతం జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నారు. గతంలో సర్పంచ్ గా ఎంపీటీసీ గా, సింగిల్ విండో డైరెక్టర్ గా పని చేసిన అనుభవంతో పాటు కరీంనగర్ ఉమ్మడి మండల పార్టీ అధ్యక్షుడిగా మూడు పర్యాయాలు కొనసాగి పార్టీ పట్టును నిలిపారు. జిల్లా పార్టీ అప్పగించిన పనులు చేస్తూ తాను కూడా జిల్లా అధ్యక్ష పదవి ఆశిస్తున్నట్టు తెలిసింది. వీరే కాకుండా కొట్టే మురలీకృష్ణ గతంలో ఏబీవీపీ నాయకునిగా, మేయర్ గా పని చేసిన డి. శంకర్ కు పి.ఏ గా, జర్నలిస్టుగా, బీజేపీ రాష్ట్ర ప్రత్యేక ఆహ్వానీతునిగా పని చేయడమే కాకుండా ముఖ్యంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రధాన అనుచరుడిగా ఉంటూ, మంత్రి సామజిక వర్గం మున్నూరుకాపు కావడంతో జిల్లా అధ్యక్ష పదవి తనకే వస్తుందని అయన అనుచరుల ద్వారా తెలుస్తున్నది. అలాగే పార్లమెంట్ కన్వీనర్ గా, బండి సంజయ్ కుమార్ పర్సనల్ పి.ఏ గా కొనసాగుతున్న వెలమ సామజిక వర్గానికే చెందిన బోయినపల్లి ప్రవీణ్ రావు గతంలో బీజేవైఎం జిల్లా అధ్యక్ష పదవి చేయడమే కాకుండా బండి సంజయ్ కనుసన్నల్లో పని చేస్తూ అయన అడుగుజాడల్లో నడుస్తున్న నేతగా గుర్తింపు పొందారు. దీంతో మంత్రి హామీతో జిల్లా అధ్యక్ష పదవికి పోటీ పడుతున్నట్టు సమాచారం. ఆ నలుగురు ఆర్.ఎస్.ఎస్ నేపథ్యం ఉండడం గమనార్హం. ఏదేమైనా పార్టీ అధిష్టానం ఎవరిని ఎంపిక చేస్తారో వేచి చూడాల్సిందే. పార్టీని సంస్థాగతంగా బలపడలనే ఉద్దేశ్యంతో మండల అధ్యక్షుల నియామకం అనంతరం జిల్లా కమిటీ ప్రక్రియ మొదలు పెట్టారు.. జిల్లా కమిటీ ప్రకటించే ముందు అభిప్రాయ సేకరణ చేపట్టిన అనంతరం నివేదికను రాష్ట్ర కమిటీకి అప్పగించాలి. అభిప్రాయ సేకరణ చేపట్టకుండానే ప్రకటిస్తున్నారని ఆశావహులు ఆవేదన.అయితే కరీంనగర్ బిజెపి జిల్లా పార్టీ అధ్యక్ష నియామకం కోసం రాష్ట్ర శాఖ రిటర్నింగ్ అధికారిగా సంకినేని వేంకటేశ్వర రావును నియమించింది.. అయితే రిటర్నింగ్ అధికారి మాత్రం జిల్లాకు రాలేదని పార్టీ వర్గాలు చర్చించుకోవడం కొసమెరుపు..

# 25న జరిగే రాష్ట్ర మహాసభల జయప్రదంకై 2కేరన్: సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి

కరీంనగర్, జనవరి 20(భారత శక్తి):భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) తెలంగాణ రాష్ట్ర నాలుగవ మహాసభలు ఈనెల 25 నుండి 28 వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరుగే బహిరంగ సభను విజయవంతం చేయాలని, కార్యకర్తల, నాయకులు అధిక సంఖ్యలో హాజరుకావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి కోరారు. మహాసభలు జయప్రదం కావాలని కాంక్షిస్తూ గీత భవన్ చౌరస్తా నుండి కమాన్ చౌరస్తా వరకు పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 2కె రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఎం ప్రజా సమస్యల కోసం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. పార్టీ నిరంతరం పేదలు, రైతులు, కార్మికులు, మహిళలు, కూలీలు, వృత్తిదారులు, ఉద్యోగులు, కష్టజీవుల హక్కుల కోసం పోరాడుతున్న పార్టీ తెలిపారు. ప్రజాస్వామ్యం, లౌకిక విధానం సామాజిక న్యాయం కోసం అంకిత భావంతో ఉద్యమిస్తున్న పార్టీ అన్నారు. ఈ మహాసభల్లో రాష్ట్రంలోని ఆర్థిక సామాజిక అంశాలు కార్మిక, కర్షక, పేదలు మహిళలు ఉద్యోగస్తులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కరించే భవిష్యత్తు కార్యాచరణ రూపొందించడం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా అనుసరిస్తున్న నయా ఉదారవాద ఆర్థిక విధానాలు పారిశ్రామికరంగాన్ని, వ్యవసాయరంగాన్ని దివాలా తీసాయని, విద్య, వైద్యం సామాన్యులకు అందని ద్రాక్షలా మారిందన్నారు. ఉపాధి హామీని పట్టణాలకు విస్తరించాలన్నారు. ఈనెల 26 నుండి అమలు చేయనున్న రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు మొదలైన సంక్షేమ పథకాల్లో నిజమైన పేదలని లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. జాబ్ కార్డులు, రేషన్ కార్డులు ప్రతిపాదికగా తీసుకుంటే అవి లేనివారికి అన్యాయం ఆరోపించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఏడో గ్యారెంటీ అయినా




ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ అనే అంశాలు కాంగ్రెస్ ఏడాది పాలనలో కానరావడం లేదని ఎద్దేవా చేశారు. ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటే ఎవరినైనా ప్రశ్నిస్తామని స్పష్టం చేశారు. గత సర్కార్ బాటలోనే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రయాణిస్తుందని విమర్శించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. ఈ రాష్ట్ర నాలుగో మహాసభ నిర్ణయాలు రాష్ట్ర ప్రజలకు ఒక దిక్సూచిగా దిశా నిర్దేశం చేసే విధంగా ఉంటాయని స్పష్టం చేశారు. ఈ రాష్ట్ర మహాసభల్లో అనేక ప్రజా సమస్యలపై చర్చించి ప్రజల పక్షాన రాజీలేని నికరమైన పోరాటాలు చేస్తుందన్నారు. ఈ మహా సభలను జయప్రదం చేయాలని ప్రజలకు, పార్టీ శ్రేణులకు, సానుభూతిపరులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గిట్ల ముకుంద రెడ్డి, జి. బీమా సాహెబ్, జిల్లా కమిటీ సభ్యులు ఎడ్ల రమేష్, జి రాజేశం, డి. నరేష్ పటేల్, కోనేటి నాగరాణి నాయకులు తిప్పారపు సురేష్, జి తిరుపతి నాయక్, గజ్జల శ్రీకాంత్, కాంపల్లి అరవింద్, తదితరులు పాల్గొన్నారు

# ఆరోగ్యవంతమైన సమాజం కోసం కలిసికట్టుగా కృషి చేద్దాం

### సప్తగిరి కాలనీలో మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి




కరీంనగర్, జనవరి 20(భారత శక్తి):ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించేందుకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్, నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. నగరంలోని సప్తగిరి కాలనీలో మస్జిదే రహమానియాలో.. ఫార్చ్యూన్ మెడికేర్ ఆసుపత్రి సౌజన్యంతో... ఆల్ బీసీ మైనారిటీ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నరేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల ఆరోగ్యానికి ప్రత్యక్ష పరోక్ష సహకారం లో భాగంగా ఇలాంటి ఉచిత మెగా వైద్య నిర్వహించడం అభినందనీయమన్నారు. నిష్ణాతులు గల డాక్టర్ల బృందం ఈ వైద్య శిబిరంలో ఉచితంగా పేదలకు అన్ని రకాల పరీక్షలు నిర్వహించి వారికి తోడ్పాటునందిచడం విశేషం అన్నారు. ప్రజాహితం కోసం ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని ఆల్ బీసీ మైనారిటీస్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు. కాగా ఈ ఉచిత మెగా వైద్య శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమం లో గుండటి శ్రీనివాస్ రెడ్డి, తాజుద్దీన్, శ్రీకాంత్, సుకురద్దీన్, శంకర్, మజీద్, మాజిబ్, జ్యోతి రెడ్డి, ఖాజామియా, నాసిరద్దీన్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి పోస్టల్ డివిజన్ లో నూతనంగా బి ఏం ఏస్ యూనియన్ ఆవిర్భావం

సంగారెడ్డి, భారతశక్తి ప్రతినిధి, జనవరి 20 :సంగారెడ్డి డివిజన్ తపాలా శాఖలో ఒక కీలక ఘట్టం ఆవిష్కృతమైంది. ఇప్పటివరకు సంగారెడ్డి డివిజన్ లో ఎఫ్ ఎన్ పి ఓ మరియు ఎన్ ఎఫ్ పి ఈ రెండు యూనియన్స్ మాత్రమే పనిచేస్తుండగా, ఈ రోజు బి ఏం ఏస్ అనుబంధ యూనియన్లు అయిన భారతీయ పోస్టల్ ఎంప్లాయిస్ గ్రూప్ సి, భారతీయ గ్రామీణ కర్మచారి సంఘ్ ల నూతన ఆవిర్భావం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి గ్రూప్ సి సర్కిల్ ప్రెసిడెంట్ కిషోర్ గారు, గ్రూప్ సి సర్కిల్ సెక్రటరీ లక్ష్మీనారాయణ గారు, జిడిఎస్ సర్కిల్ సెక్రెటరీ వినయ్ సుధీర్ గారు ముఖ్య అతిథులుగా హాజరైనారు. బిఎంఎస్ యూనియన్ అంటే దేశ హితం కోసం, డిపార్ట్మెంట్ హితం కోసం, కార్మికుల హితం కోసం పనిచేసే యూనియన్ అని సమావేశంలో పలువురు ముఖ్య వక్తలు మాట్లాడుతూ పేర్కొన్నారు. జాతీయ భావాలతో తమ యూనియన్ లో చేరుతున్న సంగారెడ్డి డివిజన్ కు చెందిన పోస్టల్ గ్రూప్ సి మరియు జి డి ఏస్ ఉద్యోగులను వారు కండువా కప్పి అభినందించి బిఎంఎస్ యూనియన్ లోకి



ఆహ్వానించారు. ఈ సందర్భంగా బిఎంఎస్ గోడ పత్రికను కూడా వారు ఆవిష్కరించారు. సంగారెడ్డి పోస్టల్ డివిజన్ గ్రూప్ సి మరియు జిడిఎస్ తాత్కాలిక కమిటీలను వారు ఈ సందర్భంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బి ఎం ఎస్ యూనియన్ నాయకులు, సభ్యులు పరమేశ్వర్, రాజేశ్వర్ శర్మ, సురేష్, రమేష్, రాజశేఖర్, అనిల్,ఆంజనేయులు, బాలకృష్ణ, శ్యామ్, శశిధర్, నరేష్,శివ రాజేందర్ కుమార్, సంయుక్త, స్వప్న, సాత్విక, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మాధవ సేవా సమితి ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన





కరీంనగర్, జనవరి 20(భారత శక్తి):మాధవ సేవా సమితి కరీంనగర్ ఆధ్వర్యంలో హనుమాన్ నగర్, వడ్డెర బస్తీలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ ప్రాంతంలోని ప్రజలు భారీగా తరలివచ్చి ఉచిత వైద్యసేవలను వినియోగించుకున్నారు. ఈ శిబిరంలో డాక్టర్ చక్రవర్తుల రమణాచార్యులు, డాక్టర్ ఎల్. శేష శైలజ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. జనరల్ ఫిజీషియన్ స్వాతి , పిల్లల వైద్య నిపుణులు కే సప్త ఋషి, డాక్టర్ లికిత, ఎం . ఎస్ ఈ న్ టీ, ఆస్మా బేగం , తోట ప్రమోద్ , చర్మవ్యాధి నిపుణులు డాక్టర్ రమేష్, అస్మా అంజుమన్ లతోపాటు డాక్టర్ల సహాయక బృందం ఈ శిబిరంలో వైద్య సేవలు అందించారు . ఉచిత వైద్య శిబిరంలో భాగంగా రక్త పరీక్షలు నిర్వహించి, మధుమేహం ఉన్నవారికి మందులు పంపిణీ చేశారు . రక్త నమూనా సేకరించకుండానే హిమోగ్లోబిన్ పరిణామములు తెలియజేసే ఒక కొత్త పరికారము ద్వారా వివరాలు తెలియజేయడంతోపాటు, బస్తీలో అనారోగ్యంతో బాధపడుతున్న 128 మందికి ఉచితంగా వైద్య సేవలు అందించి వారందరికీ మందులు కూడా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బస్తీ ప్రజలను ఉద్దేశించి డాక్టర్ ఎల్.శేషా శైలజ మాట్లాడారు. ఆరోగ్య సమస్యల పట్ల అశ్రద్ధ కనబరచకుండా, తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. వైద్యుల సలహాలు సూచనల మేరకు జీవితాలను ఆరోగ్యంగా ఉంచుకోవాలన్నారు. అలాగే ప్రజలు అనారోగ్యాల బారిన పడకుండా ఇంటి పరిసరాలతో పాటు బస్తీ ప్రాంతాన్ని కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. . ఈ శిబిరంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ బాధ్యులు దావులూరి మురళీధర్ , మాధవ సేవ సమితి అధ్యక్షులు ఎల్లంకి హనుమంతరావు , కార్యదర్శి జి మహేశ్వర్ రెడ్డి , సంయుక్త కార్యదర్శి కామారపు ప్రసాద్ , సభ్యులు ఎన్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త పథకాల అమలుకు పారదర్శకంగా కృషి

పెద్దపల్లి/మంథని/జ్యోతినగర్, జనవరి 20

జనవరి 26న గణతంత్ర దినోత్సవం నుంచి ఆరంభం కానున్న నాలుగు కొత్త పథకాలను అర్హులైన వారికి అందించేందుకు పారదర్శకంగా కృషి చేయాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, నూతన రేషన్ కార్డుల జారీ తదితర అంశాలపై పెద్దపల్లిలోని అమర్‌చంద్ కళ్యాణ మండపంలో పెద్దప ల్లి నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని, మంథనిలోని శ్రీలక్ష్మి భారతి ఫంక్షన్ హాల్‌లో మంథని నియోజకవర్గ స్థాయి సమన్వయ సమావేశాన్ని, రామగుండం నియోజకవర్గ స్థాయి సమన్వయ సమావేశం ఎన్టీపీసీలోని మిలీనియం ఆడిటోరియంలో కలెక్టర్ కోయ శ్రీహర్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ రైతు భరోసా పథకానికి సంబంధించి ప్రతి మండలం లోని తహసీల్దార్, మండల వ్యవసాయ అధికారి పర్యవేక్షణలో వ్యవసాయ విస్తరణ అధికారులు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, సర్వేయర్లు, మైనింగ్ అధికారులు సంయుక్తంగా పనిచేసి పట్టాదార్ పాస్ పుస్తకాల డేటా, గూగుల్ మ్యాప్, రెవెన్యూ మ్యాప్ వారీగా పరిశీలిస్తూ భూ భారతి(ధరణి) నుంచి వ్యవసాయ యోగ్యం కాని భూములను గుర్తించి రైతు భరోసా జాబితా నుంచి సదరు లబ్ధిదారులను తొలగించాలన్నారు. రాళ్లు రప్పలు ఉన్న భూములు, సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణ చేసిన భూములు, పరిశ్రమల భూములు (రైస్‌మిల్ పెట్రోల్ బంక్, ఆహారశుద్ధి పరిశ్రమ.), నాలా కన్వర్షన్ జరిగిన భూములు, లేఔట్ ఉన్న భూములు, ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తు భూములు, రోడ్ల భూములు, భవనాలు నిర్మించుకున్న భూముల, మైనింగ్ జరుగుతున్న భూముల వివరాలు రైతు భరోసా నుంచి తొలగిం చాలని అన్నారు. భూమి లేని వ్యవసాయ కూలీల కుటుంబాలకు ఏడాదికి 12 వేల రూపాయలకు రెండు విడతలుగా అందించేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ప్రారంభించిందని, 2023-24 సంవత్సరానికి 20 రోజులు పనిచేసిన భూమి లేని రైతు కుటుంబాలకు ఈ పథకం వర్తిస్తుందని అన్నారు. ఈ పథకం కుటుంబం యూనిట్‌గా అందిస్తామని, వ్యక్తిగ తంగా అందించే పథకం కాదని అన్నారు. సామాజిక ఆర్థిక సర్వే కింద జిల్లాలో తేలిన ఆహార భద్రత కార్డులు లేని కుటుంబాలకు మండలాలలో ఎంపీడీ వోలు, పట్టణాలలో మున్సిపల్ కమిషనర్ నూతన రేషన్ కార్డుల జారీ పర్యవేక్షించాలని అన్నారు. (

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed at Sri Muktheswara Publications, D.No. 10-1-70/A, Lingojiguda, Opp. H.P Gas Agency, Karmanghat, Saroornagar ,RangaReddy( Dist.), Hyderabad - 500035, Telangana .Published at Plot No.43,Flat No.210,Raja Rjeswari APTS,HUDA Complex,Saroornagar,Ranga Reddy(Dist),Hyderabad.500035, Telangana
Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy